# నిజం చెపుతాం
Nijam Cheputham
తెలుగు దినపత్రిక

సూర్యాపేట | శనివారం | 24-05-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:78 | పేజీలు: 4 | వెల: రూ.1/-


## మనం రోజూ చూసేవే...

పిల్లల ఎదుగుదల దశలో వారికి సంపూర్ణమైన, సమతుల్యమైన పోషకాహారం అందించడం వారి శారీరక, మానసిక వికాసానికి అత్యంత కీలకం. మన దేశంలో లభించే అనేక రకాల ఆహార పదార్థాలు (సూపర్ ఫుడ్స్) సహజసిద్ధమైన పోషకాలతో నిండి ఉంటాయి. వీటిని పిల్లల రోజువారీ ఆహారంలో చేర్చడం ద్వారా వారి సంపూర్ణ ఆరోగ్యానికి బాటలు వేయవచ్చని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు.

## ప్రకాశం జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

ఏపీలోని ప్రకాశం జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. వేగంగా వచ్చిన ఒక లారీ, కారును బలంగా ఢీకొన్న ఘటనలో ఆరుగురు వ్యక్తులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ఈ దుర్ఘటనలో మరో ఇద్దరు గాయపడగా, వారిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. జిల్లాలోని కొమరోలు మండలం తాటిచెర్లమోటు సమీపంలో ఈ విషాదకర సంఘటన జరిగింది.




## కాంగ్రెస్, బీఆర్ఎస్ కుమ్మక్కు...

- కవిత మరో వైఎస్ షర్మిల

- కవిత లేఖతో తెలంగాణ రాజకీయాల్లో తీవ్ర దుమారం
- ఓటీటీ ఫ్యామిలీ డ్రామా అంటూ బండి సంజయ్ వ్యంగ్యం
- కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్




## సింగూరు ప్రాజెక్టును పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తాం..

- తెలంగాణను ప్రపంచంలోనే గొప్ప రాష్ట్రంగా తీర్చిదిద్దుతాం

- అసెంబ్లీకి వచ్చి అనుభవాలను పంచుకోవాలని కేసీఆర్ కు రేవంత్ విన్నపం
- తాను ప్రజల కోసం పని చేస్తున్నానని వ్యాఖ్య
- కేసీఆర్ గారూ, నేను అహంకారానికి వెళ్లడం లేదు...
- మీరు అండగా ఉంటే అద్భుతాలు చేస్తాం
- ప్రతిపక్షంలో ఉంటే ప్రజల పక్షాన పోరాడాలి
- సీఎం రేవంత్ రెడ్డి
- రైతు భరోసా పథకం కింద పెట్టుబడి సాయాన్ని రూ.12 వేలకు పెంచి అందిస్తున్నాం

**సంగారెడ్డి మే 23(నిజం చెపుతాం)** ప్రతిపక్ష నేత కేసీఆర్ అసెంబ్లీ సమావేశాలకు హాజరుకావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరోమారు విజ్ఞప్తి చేశారు. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ, తన 40 ఏళ్ల రాజకీయ అనుభవాన్ని తమ ప్రభుత్వానికి అందించి, సలహాలు ఇవ్వాలని కేసీఆర్ ను కోరారు. "పదవి ఉంటేనే సభకు వస్తామంటే ఎలా? మేము పదేళ్లు ప్రతిపక్షంలో ఉన్నాం. ప్రతిపక్షంలో ఉంటే ప్రజల పక్షాన పోరాడాలి" అని ఆయన హితవు పలికారు.


## విశాఖలో మళ్లీ కరోనా అలజడి..

- మద్దిలపాలేనికి చెందిన యువతికి కోవిడ్ పాజిటివ్
- ఆరోగ్యం నిలకడగా ఉండటంతో ఆసుపత్రి నుంచి విడుదల
- బాధితురాలికి ఎలాంటి ప్రయాణ చరిత్ర లేదని వెల్లడి




## వైజాగ్ స్టీల్ ప్లాంట్‌లో అగ్నిప్రమాదం..

- స్టీల్ మెల్టింగ్ స్టేషన్-2లో చెలరేగిన మంటలు
- ఆయిల్ లీకేజ్ వల్లే ప్రమాదం జరిగిందని ప్రాథమిక నిర్ధారణ




- భారీగా ఆస్తి నష్టం జరిగినట్లు అంచనా

## లాభాలతో ముగిసిన దేశీయ స్టాక్ మార్కెట్లు

- నిన్నటి నష్టాల నుంచి పూర్తిగా కోలుకున్న సూచీలు
- సెన్సెక్స్ 769 పాయింట్లు, నిఫ్టీ 243 పాయింట్లు వృద్ధి






## హైదరాబాద్‌లో స్లీపర్ సెల్స్‌ను గుర్తిస్తున్నాం

- డీజీపీ జితేందర్

- సమీర్ ఉగ్రకుట్ర కేసులో కొనసాగుతున్న దర్యాప్తు
- కొత్తగా ఉగ్రముఠా ఏర్పాటు ప్రయత్నం విఫలం
- తెలంగాణలో ఇప్పటిదాకా 300 మంది మావోయిస్టుల లొంగుబాటు
- మావోయిస్టులు లొంగిపోవాలని డీజీపీ విజ్ఞప్తి

హైదరాబాద్,మే23,(నిజం చెపుతాం) తెలంగాణలో సమీర్ ఉగ్ర కుట్ర కేసు దర్యాప్తు ముమ్మరంగా సాగుతోందని డీజీపీ జితేందర్ వెల్లడించారు. రాష్ట్రంలో ఉగ్రవాద కార్యకలాపాలను అరికట్టేందుకు తీసుకుంటున్న చర్యల గురించి ఆయన కీలక విషయాలు వెల్లడించారు. హైదరాబాద్ నగరంలో స్లీపర్ సెల్స్‌ను గుర్తించి, వారికి కౌన్సెలింగ్ ఇస్తున్నామని ఆయన పేర్కొన్నారు.సమీర్ ప్రధాన సూత్రధారిగా ఉన్న ఉగ్ర కుట్ర కేసులో లోతైన విచారణ జరుగుతోందని డీజీపీ స్పష్టం చేశారు. రాష్ట్రంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ఎలాంటి ప్రయత్నాన్ని అయినా ఉపేక్షించబోమని హెచ్చరించారు. "ఉగ్రవాద కార్యకలాపాల కోసం ఒక బృందాన్ని ఏర్పాటు చేసేందుకు ప్రయత్నాలు జరిగాయి. అయితే, ఆ బృందం ఇంకా ఏర్పాటు దశలో ఉండగానే పసిగట్టి, దానిని విచ్ఛిన్నం చేశాం" అని డీజీపీ వివరించారు. ఇలాంటి కుట్రలను మొగ్గలోనే తుంచివేసేందుకు నిఘా వ్యవస్థ నిరంతరం పనిచేస్తోందని ఆయన తెలిపారు.ఇదే సందర్భంలో, ఛత్తీస్‌గఢ్‌లో జరిగిన ఆపరేషన్ గురించి ప్రస్తావిస్తూ, ఆ కార్యక్రమాన్ని పూర్తిగా కేంద్ర బలగాలు నిర్వహించాయని డీజీపీ జితేందర్ తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో మావోయిస్టుల ప్రభావం గణనీయంగా తగ్గిందని అన్నారు.

## హైదరాబాద్‌కు డబుల్ ధమాకా...




- హైదరాబాద్‌లో రూ. 200 కోట్లతో గ్లోబల్ సెంటర్ ఆఫ్ మిల్లెట్స్
- కేంద్ర వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో ఈ కేంద్రం ఏర్పాటు
- రైల్వే రక్షణ 'కవచ్' ప్రాజెక్ట్‌కు సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ కూడా నగరంలోనే!

## జూబ్లీహిల్స్‌లో రూ.200 కోట్ల భూమి కబ్జా...




స్థలాన్ని రక్షించిన హైడ్రా

- నాలాతో పాటు రోడ్డునూ ఆక్రమించి అక్రమ నిర్మాణాలు
- అద్దె ఇంటి చుట్టూ కబ్జా చేసి నెలకు రూ.10 లక్షలు వసూళ్లు

## పార్టీలోని లోపాలు సరిదిద్దుకుంటేనే భవిష్యత్తు ఉంటుంది

- కేసీఆర్‌కు లేఖ రాసింది నిజమే.. ఆయన చుట్టూ దెయ్యాలున్నాయ్
- కేసీఆర్ దేవుడని, కానీ ఆయన చుట్టూ దెయ్యాలున్నాయని వ్యాఖ్య
- తాను రాసిన లేఖ లీక్ కావడంపై కుట్ర జరిగిందని ఆరోపణ
- పార్టీలోని కొందరు కోవర్టులే లేఖను బయటపెట్టారని అనుమానం



హైదరాబాద్,మే23,(నిజం చెపుతాం) తెలంగాణ రాజకీయాల్లో మరోసారి ప్రకంపనలు చోటు చేసుకున్నాయి. బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు తాను రాసిన లేఖ లీక్ కావడంపై ఎమ్మెల్సీ కవిత తీవ్రంగా స్పందించారు. కేసీఆర్‌ను దేవుడితో పోల్చిన ఆమె, ఆయన చుట్టూ కొందరు దెయ్యాలు ఉన్నాయంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు.తాను కేసీఆర్‌కు లేఖ రాసిన మాట వాస్తవమేనని కవిత అంగీకరించారు. సుమారు రెండు వారాల క్రితమే ఈ లేఖ రాసినట్లు ఆమె తెలిపారు. అయితే, ఆ లేఖలో తన వ్యక్తిగత ఎజెండా ఏమీ లేదని, కేవలం పార్టీ కార్యకర్తల అభిప్రాయాలను మాత్రమే కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లే ప్రయత్నం చేశానని స్పష్టం చేశారు. "ఆ లేఖ నాదే, అందులో నా వ్యక్తిగత ఎజెండా ఏమీ లేదు. కార్యకర్తల అభిప్రాయాలు మాత్రమే చెప్పాను" అని కవిత పేర్కొన్నారు.అంతర్గతంగా తాను రాసిన లేఖ బయటకు రావడంపై ఆమె తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దీని వెనుక కచ్చితంగా కుట్ర ఉందని ఆరోపించారు. "కేసీఆర్ దేవుడు.. కానీ, కేసీఆర్ చుట్టూ దెయ్యాలు ఉన్నాయి. అంతర్గతంగా నేను రాసిన లేఖ బయటకు వచ్చిందంటే అర్థం ఏమిటి? నా లేఖ బయటకు వచ్చిందంటే పార్టీలో సామాన్యుల పరిస్థితి ఏంటి?" అంటూ కవిత ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీలోని కొందరు కోవర్టులే ఈ లేఖను లీక్ చేసి ఉంటారని ఆమె అనుమానం వ్యక్తం చేశారు.కేసీఆరే తమ నాయకుడని, ఆయన నాయకత్వంలోనే తామంతా పనిచేస్తామని కవిత పునరుద్ఘాటించారు.

## ఉలుకెందుకు? విచారణకు రండి...

కాళేశ్వరం అక్రమాలపై సుప్రీం మాజీ జడ్జి ఆధ్వర్యంలో కమిషన్

తప్పు చేయకుంటే భయమెందుకని ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రశ్న




హైదరాబాద్,మే23,(నిజం చెపుతాం) కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవకతవకలను నిగ్గు తేల్చేందుకే సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి నేతృత్వంలో జ్యుడీషియల్ కమిషన్‌ను ఏర్పాటు చేశామని తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఎలాంటి తప్పు చేయనప్పుడు నోటీసులు అందుకున్నంత మాత్రాన ఉలికిపాటు ఎందుకని ఆయన బీఆర్ఎస్ నేతలను ప్రశ్నించారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు కమిషన్ నోటీసులు ఇచ్చింది. ఈ నోటీసులపై బీఆర్ఎస్ నేతలు విమర్శలు చేస్తున్న నేపథ్యంలో మంత్రి స్పందించారు. హైదరాబాద్ సచివాలయంలో మంత్రి సీతక్కతో కలిసి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, జ్యుడీషియల్ కమిషన్ నోటీసులు అందిన వెంటనే దానిని తప్పుబడుతూ మాట్లాడటం విచారకరమని అన్నారు. గతంలో ఇందిరాగాంధీ వంటి ప్రముఖులు సైతం విచారణ కమిషన్ల ముందు హాజరైన విషయాన్ని ఆయన గుర్తుచేశారు.

# ధాన్యపు కొనుగోళ్లు వేగవంతం చేయాలి

డిండి మే 23, నిజంచెపుతాం :ప్రభుత్వం ధాన్యపు కొనుగోలు కేంద్రాల్లో రైతుల ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని సిపిఐ డిండి మండల కార్యదర్శి శ్రీరామదాసు కనకాచారి కోరారు. సిపిఐ డిండి గ్రామ శాఖ సమావేశం సిపిఐ కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశానికి హాజరైన కనకాచారి మాట్లాడుతూ... వర్షాల కారణంగా రైతుల ధాన్యం తడిసి రైతులు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో లారీల సంఖ్యను పెంచి త్వరతగతిన కొనుగోళ్లు చేయాలని, తడిసిన ధన్యాన్ని సైతం ప్రభుత్వం కొనుగోలు చేయాలని అన్నారు.సిపిఐ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని, స్థానిక సంస్థల నేపథ్యంలో బరిలో నిలిచేలా క్యాడర్ సమయాత్తం కావాలని సూచించారు.ఈ సమావేశంలో శాఖ కార్యదర్శి దుబ్బ లక్ష్మారెడ్డి,మండల కార్యవర్గ సభ్యులు



హనుమండ్ల కేశవులు,నూనె వెంకటేశ్వర్లు,సినియర్ నాయకులు అబ్దుల్ సలీమ్,లింగమయ్య,శాఖ సహాయ కార్యదర్శులు గోవర్ధన్,తవిటి సైదులు,సాగర్,సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# బొడ్రాయి కి ప్రత్యేక పూజలు నిర్వహించిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

తుర్కపల్లి, మే 23(నిజం చెపుతాం) : మండలం లోని దత్తయిపల్లి గ్రామం లో 3 వ బొడ్రాయి పండగ నిర్వహించగా ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు అయన కు డబ్బులు చెప్పులతో ఘన స్వాగతం పలికారు. అనంతరం గౌడ కులస్థుల నుండి గటం కుండా ను శివసతుల ఆటపాటలతో బొడ్రాయి వరకు తీసుకువచ్చారు. అనంతరం పోచమ్మ తల్లికి బోనాలు సమర్పించారు. ఈ కార్యక్రమం లో గ్రామ పెద్దలు, యువకులు, ప్రజలు అందరు పాల్గొన్నారు.



# తిరంగా సంఘీభావ యాత్రలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలి

ఆలేరు మే 23 (నిజం చెపుతాం) దేశ భద్రత కోసం తమ ప్రాణాలను పణంగా పెట్టి, "ఆపరేషన్ సింధూర్" తో శత్రువుల గుండెల్లో రైళ్లు పరిగెత్తించిన మన వీర భారత జవాన్ల విజయానికి సంఘీభావంగా,వారి త్యాగాలకు గౌరవం తెలియజేయడానికి తిరంగా ర్యాలీనీ యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక వివేకానంద విగ్రహం నుండి దుర్గమ్మ గుడి వరకు మే 25వ తేదీన ఆదివారం సాయంత్రం నాలుగు



గంటల 30 నిమిషాలకు భారత త్రివిధ దళాలకు గౌరవ వందనం చేద్దామని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి తునికి దశరథ పిలుపునిచ్చారు. ఈ యాత్రలో కుల మతాలకు,రాజకీయ పార్టీలకు అతీతంగా,వయస్సు తో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరూ భారత జవాన్లకు బాసటగా నిలవాలని,ఈ యొక్క తిరంగా సంఘీభావ యాత్రను విజయవంతం చేయాలని మనస్పూర్తిగా ఆహ్వానిస్తున్నామని దశరథ అన్నారు.

# హుజూర్ నగర్‌లో టీజేఎఫ్ రజతోత్సవ పోస్టర్ ఆవిష్కరణ



హుజూర్ నగర్ మే 23 నిజం చెపుతాం న్యూస్ 31న చలో హైదరాబాద్తెలంగాణ రాష్ట్ర సాధనలో జర్నలిస్టుల పాత్ర గొప్పదని, తెలంగాణను సాకారం చేసిన ఘనత జర్నలిస్టులకు దక్కిందని టీయూడబ్ల్యుజే సూర్యాపేట జిల్లా అధ్యక్షులు వజ్జే వీరయ్య అన్నారు. శుక్రవారం హుజూర్ నగర్ పట్టణంలో ఈ నెల 31 న హైదరాబాద్ లో జరిగే టీజేఎఫ్ రజతోత్సవ పోస్టర్ ను ఆవిష్కరించి మాట్లాడారు. జర్నలిస్టులు తమ వృత్తి ని సైతం లెక్కచేయకుండా పోరాడి తెలంగాణ సాకారం చేశారన్నారు. రాష్ట్ర అధ్యక్షులు, మీడియా అకాడమీ మాజీ చైర్మన్ అల్లం నారాయణ ఆధ్వర్యంలో జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం జరిగే పోరాటాలలో ముందుతామన్నారుఈ కార్యక్రమంలో జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు పి శ్యామ్ సుందర్ రెడ్డి.. నేషనల్ కౌన్సిల్ సభ్యులు సురేష్ గౌడ్...హుజూర్ నగర్ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు త్రిపురం రమేష్ రెడ్డి, దుగ్గి ఉషశ్రీ, దొంతగాని రాజా రమేషధూళిపాళ శ్రీనివాస రావు, ఎస్ఎమ్ రఫీ, జెట్టి తేజస్, వట్టికూటి మహేష్ ఒగ్గు విశాఖ బొడ్డు గోవిందరావు కీత సుధాకర్ తేళ్ల రవి తదితరులు పాల్గొన్నారు

# మాజీ ఎంపీటీసీ గిద్దె కరుణాకర్ ని పరామర్శించిన ఆర్టీఐ కమిషనర్ బోరెడ్డి అయోధ్యరెడ్డి.

తుర్కపల్లి, మే 23(నిజం చెపుతాం) :మండలంలోని దత్తాయపల్లి గ్రామంలో శుక్రవారం నాడు మాజీ ఎంపీటీసీ గిద్దె కర్ణాకర్ ను రాష్ట్ర ఆర్టీఐ కమిషనర్ బోరెడ్డి అయోధ్యరెడ్డి పరామర్శించారు. ఇటీవల ప్రమాదం జరిగి,కాలుకు శస్త్రచికిత్స చేయించుకొని దత్తాయపల్లిలోని తన స్వగృహంలో కోలుకుంటున్న మాజీ ఎంపీటీసీని ఆర్టీఐ కమిషనర్ పరామర్శించి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు.త్వరలోనే గాయం నుంచి పూర్తిగా కోలుకుని ప్రజాక్షేత్రంలో ప్రజల్లోకి వెళుతారని, బోరెడ్డి అయోధ్యరెడ్డి ఆత్మస్థైర్యాన్ని నింపారు.ఆయన వెంట గ్రామస్తులు దేవరుప్పుల మల్లేష్, ధ్యానబోయిన మల్లేష్, ఎరుకల వెంకటేష్ గౌడ్,ధ్యానబోయిన బొందయ్య,జెర్రిపోతుల చంద్రయ్య, ధ్యానబోయిన నవీన్,కార్తిక్,గొప్ప కొండల్ రెడ్డి,ప్రవీణ్,గుజ్జుక



రామచంద్రయ్య,పోషయ్య బండారి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# గొర్రె వీరబాబు పార్థికదేహానికి నివాళు లర్పించిన రాజీవ్ ఆటో యూనియన్

హుజూర్ నగర్ మే 23 నిజం చెపుతాం న్యూస్ హుజూర్ నగర్ పట్టణ తిలక్ నగర్ 14 వ కి చెందిన గొర్రె వీరబాబు అనారోగ్యంతో బాధపడుతూ మృతి చందటం జరిగింది వీరబాబు మృహదేశానికి పెద్ద కాలువ నుండి ఇంటిదాకా ఆటో ర్యాలీతో ఊరేగించడం జరిగింది అదేవిధంగా మృతదేహాన్ని కి దగ్గుపాటి బాబురావు రాజీవ్ యూనియన్ అధ్యక్షుడు హుస్సేన్ వాళ్ళ కమిటీ సభ్యులు పూలమాల లేసి నివాళులర్పించడం పరామర్శించి నివాళులు అర్పించడం జరిగింది. గొర్రె వీరబాబు కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారుఈ కార్యక్రమంలో రాజీవ్ ఆటో యూనియన్ అధ్యక్షుడు హుస్సేన్. ఉపాధ్యక్షులు రెడపంగు రాము. కస్తాల రవి. కల్లూరి భీమయ్య, తిరుమల నాయుడు, నిజాం, హబీబు, హుసేన్, బొమ్మ కంటి వెంకన్న, అహ్మదు, పొదల తిరుపయ్య. కష్టాల దిల్. కిరణ్



తదితరులు పాల్గొన్నారు

# కోమటిరెడ్డి వెంకటరెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన దైద రవీందర్





నకిరేకల్ మే 23 ( నిజం చెపుతాం) శుక్రవారం హైదరాబాదులో శ్రీ రోడ్డు భవనాలు సినిమా ఆటోగ్రాఫీ శాఖ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి జన్మదిన సందర్భంగా గౌరవపూర్వకంగా మంత్రి ని కలిసి వారికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి దైద రవీందర్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గార్లపాటి రవీందర్ రెడ్డి మరియు ఇతర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు: నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలో కోమటిరెడ్డి వెంకటరెడ్డి జన్మదిన సందర్భంగా వృద్ధాశ్రమంలో వృద్ధుల సమక్షంలో కేక్ కట్ చేయించి అన్నదానం మరియు పండ్లు పంపిణీ చేసిన దైద రవీందర్ కార్యక్రమంలో కందాల నారాయణ రెడ్డి రామ్మోహన్ రవీందర్ రెడ్డి ఉపేందర్ రెడ్డి ఒంటెపాక నక్షత్ నర్సింగ్ మహేష్ చనగాని రాజశేఖర్ గౌడ్ దైద సురేష్ తదితరులు పాల్గొన్నారు

# గొర్రెవీరబాబుపార్థిక దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు

హుజూర్ నగర్ మే 23 నిజం చెపుతాం న్యూస్ హుజూర్నగర్ పట్టణంలోని 14 వ వార్డుకి చెందిన బీఆర్ఎస్ పార్టీ యువ నాయకులు గొర్రె వీరబాబు గారు గురువారం నాడు అనారోగ్యంతో మరణించినందున వారి నివాసానికి వెళ్లి వారి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది..తదనంతరంవారి కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ అమర్ ,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వరరావు , 14వ వార్డు ఇంచార్జ్ అల్వాల నరేష్, 15వ వార్డు ఇంచార్జ్ కోల్లపూడి చంటి,నెమ్మొజు లక్ష్మాచారి, బండి నాగేశ్వరరావు వసంత్, గోపి సాగర్ ,రాధ , బాబు మరియు బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు





# కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా సద్వినియోగం చేసుకోవాలి

## - కాంగ్రెస్ పార్టీ నారాయణపురం మండలం సీనియర్ నాయకులు మునగల రమణారెడ్డి

సంస్థాన్ నారాయణపురం,జనగాం,మే23,(నిజం చెపుతాం):మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా మునుగోడు క్యాంప్ ఆఫీసు నందు జూన్ 1వ తారీకు మెగా జాబ్ మేళాను ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తల్లి కోమటిరెడ్డి సుశీలమ్మ,ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు అని కాంగ్రెస్ మండల సీనియర్ నాయకులు మునగాల రమణారెడ్డి,పత్రిక సమావేశంలో తెలియజేశారు.ఇందులో భాగంగా 10 పదవ,12వ తరగతి అండర్ గ్రాడ్యుయేట్,డిప్లమా హెూల్డర్,బి ఫార్మ,ఎం ఫార్మా,హెూటల్ మేనేజ్మెంట్,డ్రైవర్స్,బీటెక్,ఎంటెక్,బిఎ,బిఎస్సి,బీకాం,పోస్ట్ గ్రాడ్యుయేషన్ చదివినటువంటి యువత యువకుల కోసం ఈ యొక్క మెగా జాబ్ మేళాలు నిర్వహిస్తున్నారని,యువతీ యువకులకు సువర్ణ అవకాశం అని ఆయన,పత్రికా ముఖంగా తెలియజేశారు.




# కాంగ్రెస్ చేతిలో తెలంగాణ విధ్వంసం



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, మే 23 (నిజం చెపుతాం):–హైడ్రా డిపార్ట్మెంట్లో బుల్డోజర్ డ్రైవర్ పోస్టుల భర్తీకి జారీ చేసిన నోటిఫికేషన్.. రేవంత్రెడ్డి ప్రభుత్వ సరికొత్త విధ్వంస పాలనకు నాందని బీఆర్ఎస్ నిజామాబాద్ మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్రెడ్డి అన్నారు. 200ల బుల్డోజర్ డ్రైవర్ల పోస్టుల భర్తీకి 10 వేల దరఖాస్తులు వచ్చాయని శుక్రవారం తెలిపారు. అభివృద్ధి కోసం కాకుండా వినాశం కోసం ఉద్యోగ నియామకాలు చేపట్టడం వింతగా ఉన్నదని పేర్కొన్నారు.

# సహస్రనామ ఫల పుష్పార్చన కార్యక్రమం..

హుజూర్ నగర్ మే 23 నిజం చెపుతాం న్యూస్ శ్రీ శాల్మలి కంద ఆది వరాహ లక్ష్మీనరసింహ వేణుగోపాల స్వామి దేవస్థానం లో ఈరోజు బహుళ ఏకాదశి సందర్భంగా ఉదయం 10 గంటలకు 32వ సహస్రనామ ఫల పుష్పార్చన కార్యక్రమం జరిగినది ఈ కార్యక్రమం చేయించినవారు1) తిరువెంగళ ఆనందాచార్యులు ధర్మపత్ని అరవింద దంపతులు శ్రీకాళహస్తి వాస్తవ్యులు,ఎిఅన్నప్రసాధ వితరణ చేయించినా వారుఈతెష్ ధర్మపత్ని శ్రావ్య దంపతులు బెంగళూరు వాస్తవ్యులు, ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ యరగాని గురవయ్య, ధర్మకర్తలు:– తిపిరిశెట్టి హరీష్, కోల కృష్ణ ప్రసాద్, గంధం అంజయ్య, వేముల నరసింహారావు, పెనుబెల్లి హనుమంతరావు, మెరిగా కవిత, మరియు ఆలయ కార్యనిర్వహణాధికారి ఎంపీ లక్ష్మణరావు, ఆలయ అర్చకులు ముడుంబై హరీష్ కుమారా చార్యులు, కొత్త ప్రవీణ్ కుమార్ గుప్తా. యరగాని గోపాలం. యరగాని వెంకటేశ్వర్లు. బాలబోయిన వెంకటేశ్వర్లు. మంచాల శ్రీధర్.



సత్యనారాయణ. పొదిల సైదులు. మరియు ముడుంబై లక్ష్మి. అనసూర్యమ్మ. పుష్ప. సత్యవతి. నందిని. కావ్య. కవిత. మరియు ఆలయ సిబ్బంది అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు

# నిన్నటి భారీ నష్టాల నుంచి అంతే వేగంగా కోలుకున్న మార్కెట్లు

దేశీయ స్టాక్ మార్కెట్లు ఈరోజు భారీ లాభాలను నమోదు చేశాయి. నిన్న ఎదురైన తీవ్ర నష్టాల నుంచి సూచీలు ఈరోజు అంతే వేగంగా కోలుకున్నాయి. అమెరికా బాండ్ల రాబడులు తగ్గడం మార్కెట్ సెంటిమెంట్‌కు ఊతమిచ్చింది.

# పహాల్గం బాధితులను కేంద్ర ప్రభుత్వం ఆదుకోవాలి

హుజూర్నగర్ మే 23/(నిజం చెపుతాం శుక్రవారం హుజూరనగర్ వర్తక సంఘం భవనంలో టిఎన్టియుసి విస్తృత స్థాయి సమావేశం జరిగింది ఈ సమావేశంలో టిఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోశి పతి మాట్లాడుతూ కాశ్మీరి పహాల్గం ఉగ్రదాడిలో మరణించిన ప్రతి ఒక్కరికి కోటి రూపాయలు మరియు కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేసినారు భారతదేశంలో జరుగుతున్న పరిణిమాలు గురించి చర్చించడం జరిగింది కాశ్మీర్ ఉగ్ర దాడిలో 26 మంది మరణించినారు 20 మంది గాయపడినారు మరణించిన ప్రతి ఒక్కరికి కోటి రూపాయలు కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం గాయపడిన వారికి25 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేసినారు ఘటన జరిగిన తక్షణమే కేంద్ర ప్రభుత్వం పాకిస్థాన్లోని ఉగ్రవాదుల స్థావరాలపై మన భారత సైన్యం దాడి చేయడం గర్వించదగ్గ విషయమని కొనియాడారు భారత్ పాకిస్తాన్ యుద్ధం సమయంలో అమెరికా అధ్యక్షుడు ట్రంపు ప్రకటన భారతదేశ ప్రజలు మనస్థాపానికి గురిచేసిందని భారతదేశం పై ట్రంపు పేత్తనంఏమిటని వెంటనే నిలదీశారు రానున్న రోజుల్లో ఇలాంటి పరిణమాలు ఎటు దారితీస్తాయో అని ప్రధానమంత్రి మోడీ గుర్తించాలని ట్రంపు ముగ్గులో పడవద్దు అని కోరినారు దేశం కోసం ప్రాణాలు తృణప్రాయం పెట్టిన సైనికుల నుండి ఆదాయ పన్ను వసూలు చేయడం సరికాదని తక్షణమే సైనికులపై వేస్తున్న ఆదాయపన్ను కేంద్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని కోరినారు



అలాగేఛత్తీస్గఢ్ మావోయిస్టు అగ్రనేత కామ్రేడ్ కేశవ దళపతి తో పాటు మొత్తం 27 మందిని ఎన్కౌంటర్ చేయడం సరైనది కాదుని చర్చల తో పరిష్కారం అవుతాయని ఇలాంటి మరణ హెూం చేయటం సరైనది కాదని ఇలా చేస్తే ఉగ్రవాదులకు మనకు తేడా ఏముందని అన్నారు కేంద్ర కార్మిక సంఘాలతో రాష్ట్ర పార్టీలు సైతం మద్దతు ఇవ్వాలని లేబర్ కోడలనుతక్షణమే రద్దు చేయాలని కనీస వేతనం 26.000 ఇవ్వాలని డిమాండ్స్ చేసినారు జూలై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో టిఎన్టియుసి నాయకులు గుండెబోయిన వెంకన్న యాదవ్ టిడిపి మండల అధ్యక్షులు పట్టణ అధ్యక్షులు కొమ్మ గాని వెంకటేశ్వర్లు రామయ్య దుర్గారావు సైదులు స్వరూప సుకన్య వీరమ్మ తదితరులు పాల్గొన్నారు హుజూర్నగర్ రూరల్

# గోల్కొండ శ్రీ జగదాంబ మహంకాళి ఎల్లమ్మ తల్లి అమ్మవారి

**- ఆలయ చైర్మన్ కే. చంటిబాబు ప్రమాణస్వీకారం...**



గండిపేట్, మే 23 (నిజం చెపుతాం): చారిత్రాత్మకమైన గోల్కొండ కోట శ్రీ జగదాంబ మహంకాళి (ఎల్లమ్మతల్లి) అమ్మవారి ఆలయ కమిటీ చైర్మన్ కే. చంటిబాబు ప్రమాణస్వీకారం చేశారు. బోనాల జాతర అంటే గోల్కొండ, చారిత్రాత్మకమైన ఆ గోల్కొండ కోటలో శ్రీ జగదాంబ మహంకాళి (ఎల్లమ్మ తల్లి) అమ్మవారి ఆలయ నూతన కమిటీ ని, దేవదాయ శాఖ ఈవో వసంత, సీఐ సురేఖ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రమాణ స్వీకారోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఆలయ చైర్మన్ గా కే. చంటిబాబు. కమిటీ మెంబర్ లు సింగజోగి గిరి, నాగులపల్లి శ్రీకాంత్, దాసరి అనిత, సంతోష్ గౌడ్, ప్రదీప్, పూజారి సర్వేష్ లు మెంబర్లుగా ప్రమాణ స్వీకారోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ కే. చంటిబాబు మాట్లాడుతూ చారిత్రాత్మకమైన గోల్కొండ కోట బోనాల జాతర



అత్యంత వైభవంగా నిర్వహిస్తామని ఆయన చెప్పారు. అంతేకాకుండా ప్రభుత్వ సహాయ, సహకారాలతో బోనాల జాతర ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకుంటామని, ఈ ప్రాంతంలో ప్రజలందరూ సహకరిస్తారని వారు పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ, హైదరాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్, పీసీసీ అధ్యక్షుడు మహేష్ గౌడ్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్వాన్ కాంగ్రెస్ ఇన్చార్జి ఉస్మాన్, పరమానందం, పసుపులేటి శ్రీనివాస్, ఆకుల చంద్రశేఖర్, శ్రీరాములు, సంతోష్ గౌడ్, దుర్గా ప్రసాద్, హేమలత, కూరాకుల కృష్ణ, శివశంకర్, సాయిబాబా, శ్రీకాంత్ చారి, దర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల వృత్యంతర శిక్షణ కార్యక్రమంలో అవగాహన సదస్సు

**- ట్రైనింగ్ ఎస్ ఐ సురేష్ రెడ్డి**

గరిడేపల్లి మే 24 (నిజం చెపుతాం) సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలలో జరుగుతున్న ఉపాధ్యాయుల వృత్యంతర శిక్షణ కార్యక్రమంలో మాదకద్రవ్యాల పై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. శుక్రవారం రోజు జరిగిన ఈ కార్యక్రమంలో గరిడేపల్లి ట్రైనింగ్ ఎస్ ఐ సురేష్ రెడ్డి మరియు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. వారు ఉపాధ్యాయులకు మాదకద్రవ్యాలు (డ్రగ్స్) మరియు వాటి వినాశకర ప్రభావాల గురించి వివరిస్తూ, విద్యార్థులు వాటి బారిన పడకుండా ఉపాధ్యాయులు తీసుకోవలసిన జాగ్రత్తలు, గుర్తించాల్సిన అసాధారణ ప్రవర్తనలు మరియు సమయానికి తీసుకోవాల్సిన చర్యల గురించి సమగ్రమైన అవగాహన కల్పించారు. ఈ అవగాహన కార్యక్రమం ఉపాధ్యాయుల్లో మాదకద్రవ్యాల దుష్పరిణామాలపై స్పష్టత కలిగించి, భవిష్యత్తులో యువతను తప్పుదారుల్లోకి వెళ్లకుండా కాపాడేందుకు ఉ



పయుక్తంగా కృషి చేయాలని వివరించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లి జోనల్ పరిధిలోనీ అన్ని అభివృద్ధి పనులు పూర్తి చేయాలి - జోనల్ కమిషనర్

శేరిలింగంపల్లి, మే 23 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయంలో జరిగిన కార్పొరేటర్ల సమీక్షా సమావేశంలో జోనల్ కమిషనర్ హేమంత్ బోర దే, కార్పొరేటర్లు మంజుల రెడ్డి, వి సింధు ఆదర్శ రెడ్డి, మేట్టు కుమార్ యాదవ్, వి గంగాధర్ రెడ్డి, బి రాజ్ కుమార్, దేదీప్య, జగదీశ్వర్ గౌడ్, పుష్ప నగేష్ యాదవ్, అలాగే అన్ని సర్కిళ్ళ ఉప కమిషనర్లు మరియు సూపర్ టెండింగ్ ఇంజనీర్, గేమ్స్ ఇన్స్పెక్టర్ మొదలైన అధికారులతో కలిసి శేరిలింగంపల్లి నియోజకవర్గంలో నెలకొన్న పలు సమస్యలు మరియు చేపట్టవలసిన పలు అభివృద్ధి పనుల పై సమీక్షా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ హేమంత్ బోర దే మాట్లాడుతూ అన్ని విభాగల అధికారులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. సమిష్టి కృషి తో శేరిలింగంపల్లి నియోజకవర్గం ను అన్ని రంగాలలో అభివృద్ధి కి ప్రతి ఒక్కరు కృషి చేయాలని శేరిలింగంపల్లి నియోజకవర్గంలో నెలకొన్న పలు సమస్యలు మరియు చేపట్టవలసిన పలు అభివృద్ధి పనుల పై చర్చించడం జరిగిందనీ తెలిపారు. పెండింగ్ లో ఉన్న పనులు త్వరితగతిన పూర్తయ్యేలా అధికారులకు ఆదేశాలు ఇచారు, అసంపూర్తిగా మిగిలిపోయిన పనులు త్వరితగతిన పూర్తయ్యేలా




చూడలని కోరారు.నాలాల విస్తరణ పనులను వేగవంతం చేయాలని , పనులలో జాప్యం లేకుండా త్వరితగతిన పూర్తి చేయాలని, వర్షాకాలం లోపు పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని, నాలల విస్తరణ పనులు వేగవంతం చేయాలని సూచించారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల మౌలిక వసతులు ఏర్పాటు కు కృషి చేయాలని కోరారు.

# ఆపరేషన్ కగార్ ను తక్షణమే నిలిపివేయాలి







**- మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలి**
**- గవర్నర్ ను కోరిన గద్దర్ సతీమణి విమల, కుమార్తె వెన్నెల**

కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ఆపరేషన్ కగారును తక్షణమే నిలిపివేసి మావోయిస్టులతో శాంతి చర్చలు జరిపేలా కేంద్రానికి విన్నవించాలని ప్రజాకవి గద్దర్ సతీమణి విమల గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ గారికి విజ్ఞప్తి చేశారు.రాజ్ భవన్ లో కుమార్తె వెన్నెల, దళిత నాయకుడు జెబీ రాజులతో కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో విలేకరులతో మాట్లాడారు. కేంద్ర బలగాలు చేపట్టిన ఆపరేషన్ కగార్ లో ఆదివాసీలు ఎంతోమంది మృత్యువాత పడుతున్నారని అన్నారు. దేశం పై దాడి చేసిన శత్రు దేశానికి చెందిన వారితో చర్చలకు సిద్ధపడ్డ ప్రభుత్వం,ఈ దేశంలోనే పుట్టి ఇక్కడి ప్రజల సమస్యల కోసం పోరాడుతున్న వారితో చర్చలు జరపడం లో సమస్య ఏమిటంటే ప్రశ్నించారు. ఎన్కౌంటర్ చేయాల్సింది ఆదివాసి బిడ్డలను కాదని సమస్యలను ఎన్కౌంటర్ చేయాలని సూచించారు. తమ వినతిపత్రం అందుకున్న గవర్నర్ సానుకూలంగా స్పందించారని అన్నారువెన్నెల(గద్దర్ కుమార్తె)విమల(గద్దర్ సతీమణ) తెలిపారు ఈ సమావేశం లో %జీదీ% రాజు, విమల గద్దర్, వెన్నెల గద్దర్, %జూ% యాదగిరి, గంగారెడ్డి పాల్గొన్నారు

# నేరేడుచర్ల క్లస్టర్ పరిధిలో రైతులందరూ

**- ఫార్మర్ రిజిస్ట్రేషన్ నమోదు చేసుకోవాలి.**
**- మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో.**

నేరేడుచర్ల మే, 23(నిజం చెపుతాం న్యూస్):నేరేడుచర్ల క్లస్టర్ పరిధిలోని రైతు సోదరులకు విజ్ఞప్తి...కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టినటువంటి ఫార్మర్ రిజిస్ట్రీ(ఫార్మర్ రిజిస్ట్రీ) నమోదు కొరకు రైతులందరూ కూడా మీ యొక్క ఆధార్ కార్డు, పట్టాదారు పాసుబుక్ ఆధార్ కార్డుకి లింక్ అయిన ఫోన్ నెంబర్ తీసుకొని రేపు ఉదయం 11 గంటలకు మన వ్యవసాయ శాఖ కార్యాలయం దగ్గరికి వచ్చి నమోదు చేసుకోగలరువ్యవసాయ విస్తరణ అధికారి(ఏ.ఇ.వో) సిహెచ్ . స్నేహలతనేరేడుచర్ల క్లస్టర్,7815948839 పట్టాదారు పాస్ బుక్, ఆధార్ కార్డు ఫోన్ నెంబర్ రైతులందరూ సకాలంలో ఇవ్వగలరు.

# మల్టీస్పోర్ట్స్ కాంప్లెక్స్ డిజైన్ ను పరిశీలించిన ఎల్బీనగర్ జోనల్ కమిషనర్





**- ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్,**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్మే 23 (నిజం చెపుతాం) మీర్పేట్ హెచ్ బీ కాలనీ డివిజన్ లోని బండబావి ప్రాంతం సందర్శించి మల్టీస్పోర్ట్స్ కాంప్లెక్స్ చివరిదశ డిజైన్ ను ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ ల తో కలిసి పరిశీలించిన ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత కేశవ్ పాటిల్,అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ బండబావి ప్రాంతంలో మల్టీ స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణానికి కావలసినటువంటి డిజైన్ ప్రణాళిక రావడంతో సంతోషం వ్యక్తం చేస్తూ డిజైన్ ను పరిశీలించి, త్వరలోనే ఈ యొక్క పనులు మొదలయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని జోనల్ కమిషనర్ ను కోరడం జరిగింది. అనంతరం డివిజన్ కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ మాట్లాడుతూ బండబావి ప్రాంతంలో మల్టీ స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణానికి సంబంధించి కృషి చేస్తున్న సహకరిస్తున్న జిహెచ్ఎంసి కమిషనర్ కు , ఎమ్మెల్యే కు, జోనల్ కమిషనర్ కు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. త్వరలోనే ప్రణాళిక ప్రకారం పనులు ప్రారంభమయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని వారిని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాప్రా డిప్యూటీ కమిషనర్ జగన్ నాయక్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాగేందర్, యూ బీ డీ డైరెక్టర్ అన్నపూర్ణ, ఏఈ లింగారావు, వర్క్ ఇన్స్పెక్టర్ చారి, శ్రీనివాస్, డిజైన్ కన్సల్టెన్సీ ప్రతినిధులు మరియు మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాసరెడ్డి, వంజరి ప్రవీణ్ కరిపే, బీఆర్ఎస్ నాయకులు గుమ్మడి జంపాల్ రెడ్డి, ఉల్లెం బాలరాజు, సాయి కుమార్, నిసార్ అహ్మద్ గోరి, వేణు గౌడ్, వాసు చారి, మధు ముదిరాజ్, దండెం నరేందర్, నరసింహ గౌడ్, సంజయ్ నాయక్, శ్యామ్ సుందర్ పాత్రో తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల వృత్యంతర శిక్షణా తరగతులు ప్రారంభం

**- కార్యక్రమాన్ని సందర్శించిన జిల్లా విద్యాధికారి కే అశోక్**

గరిడేపల్లి మే 24 (నిజం చెపుతాం) కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయం (కేజీబీవీ) గరిడేపల్లి నందు జరుగుతున్న ఐదు రోజుల "ఉపాధ్యాయుల వృత్యంతర శిక్షణ" కార్యక్రమంనకు జిల్లా విద్యాశాఖ అధికారి (డి ఇ ఓ) కె అశోక్ సందర్శించడం జరిగింది. శుక్రవారం రోజు శిక్షణ కార్యక్రమం జరుగుతున్న విధానాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేయడం జరిగింది. అదేవిధంగా ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో మాత్రమే నాణ్యమైన మెరుగైన విద్య అందుతుంది. కావున గ్రామాలలోని ప్రతి బడి ఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేరే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని అదేవిధంగా జూన్ 6 నుండి జరిగే బడిబాట కార్యక్రమాన్ని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి పానుగోతు చత్రు నాయక్ మాట్లాడుతూ మండల పరిధిలో అన్ని గ్రామాలలో ఇప్పటికే ముందస్తు బడిబాట కార్యక్రమాన్ని



విజయవంతంగా నిర్వహించామని మరలా జూన్ 6 నుండి బడిబాట కార్యక్రమంలో గుర్తించిన అడ్మిషన్లన అందరూ ఉపాధ్యాయులు చేర్చుకోవటానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమములో మండల ఎంఆర్పిలు ఆర్ రాంబాబు, బి సైదులు, ఆర్ రవీందర్, బి నాగేశ్వరరావు, బి కోటేశ్వరరావు, బి నాగేశ్వరరావు, రాంబాబు సి ఆర్ పి లు రామకృష్ణ ,అశోక్, రాములు మరియు మండల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.

## నేతకాని పోచమ్మ వాడ ఆధ్వర్యంలో నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



జన్నారం, మే 23, (నిజం చెపుతాం న్యూస్): జన్నారం మండలం కామన్ పెల్లి గ్రామానికి చెందిన కామెర దుర్గయ్య గత ఆరు నెలల క్రితం తీవ్ర అనారోగ్యంతో మృతి చెందారు. ఆ సంఘటన మరువకముందే దురదృష్టవషత్తు ఇటీవల వారి కూతురు మౌనిక ఈనెల 19 సోమవారం రోజున అనారోగ్యంతో మృతి చెందింది. కుటుంబ ఆర్థిక పరిస్థితి బాగా లేకపోవడంతో నేతకాని పోచమ్మ వాడ ఆధ్వర్యంలో పెద్దకర్మ కార్యక్రమానికి 5,000 రూపాయలు ఆ కుటుంబానికి ఆర్థిక సహాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో జునుగురు చంద్రశేఖర్, జునుగురు మహేష్,జాడి రాజేష్,దుర్గం లక్ష్మీ,గంధం చిన్నన్న,కామెర గంగన్న,కామెర బక్కన్న,గంధం నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## యంగ్ స్టార్స్ యూత్ ఆధ్వర్యంలో 5,000 రూపాయల ఆర్థిక సహాయం అందజేత



జన్నారం, మే 23, (నిజం చెపుతాం న్యూస్): జన్నారం మండలం కామన్ పెల్లి గ్రామానికి చెందిన కామెర దుర్గయ్య గత ఆరు నెలల క్రితం తీవ్ర అనారోగ్యంతో మృతి చెందారు. ఆ సంఘటన మరువకముందే దురదృష్టవషత్తు ఇటీవల వారి కూతురు మౌనిక ఈనెల 19 సోమవారం రోజున అనారోగ్యంతో మృతి చెందింది. కుటుంబ ఆర్థిక పరిస్థితి బాగా లేకపోవడంతో యంగ్ స్టార్స్ యూత్ ఆధ్వర్యంలో పెద్దకర్మ కార్యక్రమానికి 5,000 రూపాయలు ఆ కుటుంబానికి ఆర్థిక సహాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో యూత్ ఉపాధ్యక్షులు దుర్గం రాజేందర్, జునుగురు మహేష్,కామెర గంగన్న,జాడి లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

## నర్సరీని పరిశీలించిన ఎంపీడీవో




నిజం చెపుతాం న్యూస్: ఇచ్చోడ మే 23న ఇచ్చోడ మండలంలోని నర్సరీని ఎంపీడీవో లక్ష్మణ్ శుక్రవారం పరిశీలించారు. వర్షాకాలం సీజన్ కు సరిపడ్డ మొక్కలను అందించడమే లక్ష్యంగా పనిచేయాలని సిబ్బందికి సూచించారు. పంచాయతీ కార్యదర్శి, ఫీల్డ్ అసిస్టెంట్, తదితరులు ఉన్నారు.

## గుంతను తవ్వారు.. పూడ్చడం మరిచారు



ఇచ్చోడ మే 23:(నిజం చెపుతాం న్యూస్) ఇచ్చోడ మండలంలోని సిరిచెల్మ వెళ్లే దారిలో వంతెన సమీపంలో మరమ్మతుల కోసం గుంతను తవ్వారు.నెల రోజులుగా పూర్చడం మరచిపోవడంతో.అటు వైపు వెళ్లే ప్రయాణికులు ఆందోళన చెందుతున్నారు. దీంతో సిరిచెల్మా, నర్సాపూర్, గేర్జం, చించోలి, నవేగం గ్రామాలకు వెళ్లే ప్రజలు మరియు వాహనదారులు చాలా ఇబ్బంది పడుతున్నారు

## పట్టపగలే వెలుగుతున్న విద్యుత్ దీపాలు



నిజం చెపుతాం ఇచ్చోడ 23 మే:ఇచ్చోడ మండల లోని నవేగం గ్రామంలో పట్టపగలే వీది దీపాలు వెలుగుతున్నాయి. విద్యుత్ స్తంభాలకు స్విచ్లు ఉన్నప్పటికీ పనిచేయడం లేదని స్థానికులు తెలిపారు. మరికొన్ని చోట్ల స్విచ్లు లేక 24 గంటల పాటు దీపాలు వెలుగుతూనే ఉన్నాయని దీంతో విద్యుత్ వృధా అవుతుందని పేర్కొంటున్నారు. అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నాను.

# రాజీవ్ కల్యాణ మండపం అభివృద్ధికి భారీగా నిధులు

**- శ్మశాన వాటికలకు మహర్దశ,**
**- గాంధీనగర్ శ్మశానవాటిక అభివృద్ధికి రూ.87 లక్షల నిధులు,**
**- శాంతినగర్ శ్మశానవాటిక అభివృద్ధి పనులకు రూ.90 లక్షల నిధులు,**
**- నిధుల మంజూరు పత్రాలను అందచేసిన కార్పొరేటర్ రజిత పరమేశ్వర్‌రెడ్డి,**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మే 23 (నిజం చెపుతాం) ఉప్పల్ గాంధీనగర్ లోని రాజీవ్ కల్యాణ మండపం బ్యాలెన్స్ పనులను చేపట్టేందుకు రూ.85 లక్షల నిధులను మంజూరు చేయించినట్టుగా కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.దీంతో పాటు ఉప్పల్ డివిజన్‌లోని శ్మశానాల అభివృద్ధికి కృషి చేస్తున్నట్టుగా చెప్పారు. సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేక చొరవతో, ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో డివిజన్ అభివృద్ధికి కావాల్సిన నిధులను తెప్పిస్తూ పనులను చేపడుతున్నట్టుగా చెప్పారు. ఉప్పల్ డివిజన్ లోని గాంధీనగర్ శ్మశానవాటిక అభివృద్ధి, మరమ్మతు పనులకు రూ.87 లక్షలు, శాంతినగర్ శ్మశానవాటిక అభివృద్ధి, మరమ్మతు పనులకు రూ.90 లక్షల నిధుల మంజూరు అయ్యాయి. శుక్రవారం శాంతి నగర్ ,ఇందిర నగర్,గాంధీ నగర్ కాలనీ వాసులకు మంజూరు పత్రాలను రజితపరమేశ్వర్ రెడ్డి అంద చేశారు.ఈ నిధులతో వెయిటింగ్ హాల్, ప్రహరీగోడ నిర్మాణాలు, ఇతర మైనర్ మరమ్మతులను చేపట్టనున్నట్టుగా ఈ సందర్భంగా రజిత పరమేశ్వర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో బాకారం లక్ష్మణ్, ఏసురి యాదగిరి,లింగంపల్లి రామకృష్ణ,తిక్కా ప్రకాష్,బోనగిరి దాస్,మండల తిరుపతి, అలుగుల అనిల్,జనగాం రామకృష్ణ,గుండె అశోక్, గుండె సాయిలు, ఒక్కసు బాలనర్సింహా,మద్దురి కుమార్, తోకటి నర్సింహా, గంజాయి మహేష్, బాకారం మల్లుకార్జున్, ఒక్కసు నరేందర్, గుండె పూనెందర్, మండల నాగరాజు, కుందనపెల్లి రాజు, ఏసురి



సురేష్, డప్పు లక్ష్మణ్, డప్పు నందు,కొక్కొండ యాదగిరి,ఎడ్ల అగ్రిపరాజు,అల్వాలా భాస్కర్, జనగాం రామకృష్ణ, కొక్కొండ నర్సింగరావు,తుప్రాన్ చెంద్ర మౌళి, ఎడ్ల చెందర్, వినోద్, ఎలాముల్లా బాబు,అనిత,నాని చిన్ని రేణుక , అశ్విని తదితరులు పాల్గొన్నారు.

# ఓంకార్ నగర్ వాసులను వరద ముంపు నుండి రక్షించాలి

శేరిలింగంపల్లి, మే 23 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ చందానగర్ సర్కిల్ కార్యాలయ ముట్టడించిన యం సి పి ఐ (యు) చందానగర్ సర్కిల్ కార్యాలయం ముందు ఓంకార్ నగర్ వాసుల సమస్యలను పరిష్కరించాలని ధర్నా యం సి పీ ఐ (యు ) మియాపూర్ డివిజన్ కార్యవర్గ సభ్యులు జి లలితా అధ్యక్షతన జరిగింది. ఈ ధర్నా కార్యక్రమానికి యం సి పీ ఐ( యు) గ్రేటర్ హైదరాబాద్ సహయ కార్యదర్శి తుడుం అనిల్ కుమార్ మాట్లాడుతూ మియాపూర్ డివిజన్ పరిధిలోని ఓంకార్ నగర్ లో వెనుకబడిన వర్గాలు నిరుపేదలు గత 25 సంవత్సరాల నుండి ఇండ్లు నిర్మించుకొని ఆ సౌకర్యాలతో ఎలాంటి మౌలిక సదుపాయ లేకుండా గుంటలు తొవ్వుకొని నీరు త్రాగి అనారోగ్య బారిన పడుతున్నారు అయినా కనీసం మౌలిక సదుపాయాలు కల్పించలేని ప్రభుత్వాలు హైటెక్ సిటీకి ఆమడ దూరంలో ఉన్న ఈ పేద ప్రజలకు పట్టించు కొనే నాధుడు లేకుండా పోయారు. స్థానిక కార్పొరేటర్ పేద ప్రజల ఓట్లు అవసరమే తప్ప వాళ్ళ అభివృద్ధికి ఎలాంటి చర్య తీసుకోకుండా బడుగు బలహీన వర్గాల సమస్యలను పరిష్కరించడంలో విఫలమయ్యారు నాయనమ్మ కుంట చెరువు అభివృద్ధి పేరుతో వాకింగ్ ట్రాక్ నిర్మిస్తామని చెబుతూ చెరువు కట్టను తమ ఇష్టానుసారంగా మలుపుతూ పక్కనే ఉన్న ఆక్రమణదారులకు వంత పాడుతూ వారికి అనుకూలంగా చెరువు కట్టను మలుపులు తిప్పడంతో పేద ప్రకజలకు శాపంగా మారింది భారీ గా మట్టి ఎత్తు పోయడం వలన పక్కనే ఉన్న ఓంకార్ నగర్ వర్షం వచ్చినా మునిగిపోయి ఇండ్లలో వస్తున్నాయి. ముందు జాగ్రత్త చర్యలు తీసుకోకుండా ఓంకార్ నగర్ డ్రైనేజ్ సమస్యను పరిష్కరించకుండా చెరువు కట్ట ఎత్తు పెంచడం వలన ఇవన్నీ సమస్యలు తలెత్తుతున్నాయి ఈ సమస్య పలుసార్లు కార్పొరేటర్ మరియు అధికారుల దగ్గరికి తీసుకెళ్లిన పట్టించుకోలేదు కాబట్టి ఈ రోజు యంసిపీఐ (యూ) మియాపూర్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో జోనల్ కమిషనర్ ఎదురుగా మరియు చందానగర్ సర్కిల్ 21 కార్యాలయం ఎదురుగా బస్తీ వాసులతో కలిసి ధర్నా నిర్వహించడం జరిగింది సమస్య పరిష్కరించకపోతే భవిష్యత్తులో ప్రజా ఆందోళన ద్వారానే అధికారులు మరియు రాజకీయ నాయకుల మెడలు వంచి పనులు చేపిస్తామని అన్నారు. చందానగర్ సర్కిల్ 21 డిప్యూటీ కమిషనర్ ని కలిసి సమస్య వివరించగా వారు




సానుకూలంగా స్పందించి సమస్యను పరిష్కరించే విధంగా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ ధర్నా కార్యక్రమంలోయం సి పి ఐ( యు)మియాపూర్ డివిజన్ కార్యదర్శి ఇస్లావత్ దశరథ్ నాయక్, మియాపూర్ డివిజన్ సహాయ కార్యదర్శి పల్లె మురళి, పార్టీ గ్రేటర్ నాయకులు అంగడి పుష్ప, దీ విమల, డివిజన్ నాయకులు శివాని, జంగయ్య, ఇషాక్, బస్తీ వాసులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులలో ఆగ్రహంతో ఎమ్మెల్యే కశిరెడ్డి

మాడ్గుల మే 23(నిజం చెపుతాం): మండల కేంద్రమైన మాడ్గులలో గురువారం జరిగిన ఇందిరమ్మ ఇండ్ల మార్కింగ్ కార్యక్రమానికి వచ్చిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి శంకుస్థాపన చేస్తుండగా మండల కేంద్రానికి చెందిన ఓ వ్యక్తి ఒకే కుటుంబంలో ఇద్దరికీ ఇండ్లు మంజూరు కాగా ఓ యువకుడు ఆవేశంతో ఎమ్మెల్యే సార్ స్థానిక లీడర్ల మాటలను నమ్మితే మీరు మళ్లీ గెలవరు అనగా ఎమ్మెల్యే కసిరెడ్డి ఒక్కసారిగా ఆవేశంతో ఆ యువకుని వద్దకు వెళ్లి ఆగ్రహంతో ఊగిపోతూ అక్కడ ఉన్న కొందరు యువకులు వీడియోలు తీస్తుండగా వారిపై ఆగ్రహానికి గురయ్యారు.అనంతరం మండల కేంద్రంలోని రైతు వేదికలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు కిషన్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అనర్హులకు ఇండ్లు మంజూరు చేస్తే గృహ నిర్మాణ శాఖ డిప్యూటీ డిఇ సురేష్,ఇన్ చార్జి మండల అభివృద్ధి అధికారి వేజన్న మంజూరైన లబ్ధిదారుల ఇండ్లను పరిశీలించి తక్షణమే జాబితా నుండి అలాంటి వారిని తొలగించి అర్హులను గుర్తించి జాబితాలో చేర్చాలని ఆగ్రహంతో సూచించారు.మండలానికి 481 ఇండ్లు మంజూరు కాగా మండల కేంద్రానికి 40 ఇండ్లు మంజూరైన లబ్ధిదారులకు ప్రొసీడింగ్లను అందజేశారు. సమావేశం అనంతరం. ఎమ్మెల్యే ముందే నాగిళ్ళ గ్రామానికి చెందిన కాంగ్రెస్ లోని రెండు వర్గాలు ఇందిరమ్మ ఇండ్ల విషయంలో ఘర్షణకు దిగగా పోలీసులు సముదాయించి అక్కడి నుండి పంపించారు.ఇదిలా ఉండగా మండలంలోని పలు గ్రామాలలో అభివృద్ధి పనులు ఇవ్వడానికి ఎమ్మెల్యే వర్గానికే ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వడంతో పాత కాంగ్రెస్ కార్యకర్తలు,నాయకులు లోలోపల కుంగిపోతు అసహనానికి గురవుతున్నారు.ఇది ఇలా ఉంటే మండలానికి చెందిన ఓ ముఖ్య నేత త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్



పార్టీ అభ్యర్థులు గెలవడం కష్టమే అని బహిర్గతంగా అనడం గమనార్హం.

# విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలి

**- ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు**
**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో మే 23 (నిజం చెప్పుతాం)పాఠశాల స్థాయిలోనే విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు ఏర్పరచుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సూచించారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పదో తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రతిభా పురస్కారాల ప్రదానోత్సవ కార్యక్రమాన్ని కలెక్టర్, శాసన సభ్యులు జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పదో తరగతి విద్యార్థులు కృషితో మంచి ఫలితాలు సాధించారని, వారి విజయంలో భాగస్వాములైన తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు గర్వంగా ఉందని, భవిష్యత్తులో మరింత స్థాయిలో రాణించి, జిల్లాకు గౌరవం తీసుకురావాలని కలెక్టర్ పేర్కొన్నారు.కలెక్టర్, ఎమ్మెల్యేలు విద్యార్థులతో ముఖాముఖిగా మాట్లాడి వారి జీవిత లక్ష్యాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు ఏలేటి మహేశ్వర్ రెడ్డి, పవార్ రామారావు పటేల్ మాట్లాడుతూ, పదవ తరగతిలో గొప్ప ఫలితాలు సాధించడం అభినందనీయమని, క్రమశిక్షణతో విద్యను కొనసాగించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల నుంచి వచ్చిన విద్యార్థులు దేశవ్యాప్తంగా ప్రతిభ చూపుతున్నారు అన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్, ప్రజాప్రతినిధులు జ్ఞాపికలు, ప్రశంసా పత్రాలు అందజేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, జిల్లా విద్యాధికారి పి. రామారావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సయ్యద్ అర్జుమంద్




అలీ, భైంసా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనంద్ రావు పటేల్, అధికారులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నిర్మల్ బాక్సర్లు రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీలకు ఎంపిక.

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో మే 23(నిజం చెప్పుతం) మంచిర్యాలలో మే 24 నుంచి 26 వరకు జరుగనున్న రాష్ట్రస్థాయి సబ్ జూనియర్, బాల, బాలికల బాక్సింగ్ పోటీలకు నిర్మల్ జిల్లా నుండి పలు విభాగాలలో క్రీడాకారులు ఎంపికయ్యారు. బాలికల విభాగంలో అండర్-17 కేటగిరీలో నికిత (44-46), అక్షిత (46-48), కీర్తన (48-50), అభినయ (52-54), శ్రావణి (58-60) ఎంపిక చేశారు. బాలుర విభాగంలో అండర్-14 కేటగిరీలో దీక్షిత్ (40-42), కృషి రెడ్డి (42-44), శౌర్యన్ రెడ్డి (48-50) అలాగే అండర్-17లో అభిలాష్ (44-46) బరువులలో పాల్గొననున్నారని నిర్మల్ జిల్లా బాక్సింగ్ సెక్రటరీ, కోచ్ స్వామి తెలిపారు. జిల్లాను గర్వపెట్టేలా ఈ క్రీడాకారులు ప్రతిభ



కనబర్చాలని ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే జిల్లా క్రీడాధికారి శ్రీకాంత్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ అబ్దుల్ రజాక్, బాక్సింగ్ సంఘ అధ్యక్షుడు శ్రీధర్, కార్యవర్గ సభ్యులు వారిని అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# కలెక్టరేట్‌కు ప్రత్యేక బస్సు సర్వీసు




ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో మే 23 (నిజం చెప్పుతాం) జిల్లా కలెక్టరేట్‌కు ప్రజలకు, అధికారులకు సౌకర్యంగా ఉండే విధంగా ఆర్టీసీ ప్రత్యేక బస్సు సర్వీసు ప్రారంభించింది. ప్రతి రోజు ఉదయం 10 గంటలకు, సాయంత్రం 5 గంటలకు ఆర్టీసీ బస్టాండ్ నుండి కలెక్టరేట్ వరకు ఈ సర్వీసు నడపనున్నట్టు అధికారులు తెలిపారు. కలెక్టర్ కార్యాలయ సిబ్బంది, మహాలక్ష్మి గుడి పరిసర ప్రాంత పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు, ఇతర ప్రజలకు ఈ సర్వీసు ఉపయుక్తంగా మారనుంది. ఈ బస్సు సౌకర్యాన్ని వినియోగించుకోవాలని అధికారులు సూచించారు.

# ఎంపీఓ వీవీఎస్ శాస్త్రి కి పితృవియోగం

**- ప్రగాఢ సానుభూతి తెలియజేసిన పైడిపల్లి కిషోర్ కుమార్**
**- మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాలి దుర్గారావు**
**- మండల కాంగ్రెస్ పార్టీ**

బోనకల్,మే 23. నిజం చెపుతాం:బోనకల్ మండల పరిషత్ ఎంపీఓగా విధులు నిర్వహిస్తున్న వీవీఎస్ శాస్త్రి కి పిత్రువియోగం కలిగింది.ఆయన తండ్రి పట్టాభి రామశాస్త్రి గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం మృతి చెందారు.విషయం తెలవడంతో వీవీఎస్ శాస్త్రి కి బోనకల్ మండల కాంగ్రెస్ పార్టీ పక్షాన, పిసిసి నెంబర్ పైడిపల్లి కిషోర్ కుమార్ గాలి దుర్గారావువారికి,వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తు,వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు,


# ఉపాధి హామీ పనులను పరిశీలన చేసినటువంటి హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ టీం..



ల్లాడ మే 23 (నిజం చెప్తాం) ఈరోజు ఖమ్మం జిల్లా ఏన్కూరు మండలం గార్లడ్డు గ్రామంలో ఉపాధి హామీ పనులను పరిశీలన చేసినటువంటి హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ తెలంగాణ స్టేట్ ప్రెసిడెంట్ డాక్టర్ తెల్లూరి చిన్న ఏసు అదే విధంగా ఉపాధి హామీ పనుల పట్ల కూలీలకు కొన్ని ముఖ్యమైన సూచనలు చెప్పడం జరిగినది అదేవిధంగా ఉపాధి హామీ పనులు పట్ల ఫీల్డ్ అసిస్టెంట్లు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి సరైన టయానికి డబ్బులు పడేవిధంగా ఆఫీసర్స్తో మాట్లాడాలి ప్రతిరోజు వారి చేసిన పనులను మీరు ప్రభుత్వం దృష్టికి తీసుకెళితేనే వారికి సరైన టయానికి డబ్బులు పడతాయి అదేవిధంగా ఎండాకాలం చేత కూలీల పట్ల తగిసిన జాగ్రత్తలు తీసుకుంటూ మరియు వర్కు నాలుగు ఐదు కిలోమీటర్ల దూరంలో చేయించుతున్నారు కాబట్టి వెహికల్స్ కూడా ప్రభుత్వం వారు పెట్టే విధంగా తెలియజేయాలి వారికి ఎలాంటి హానికరం జరగకుండా చూసుకునే జాగ్రత్తలు కూడా ఫీల్డ్ అసిస్టెంట్ లో తీసుకోవాలి ప్రతి ఒక్క విషయము మీ ఫయాధికారులకు తెలియజేసే విధంగా పనిచేయాలని తెలియజేస్తున్నాము హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ తెలంగాణ స్టేట్

# ఆచరణ సాధ్యం కానీ హామీలతో మోసగించిన కాంగ్రెస్ ప్రభుత్వం

**- టి.ఆర్.ఎస్.(డి) వ్యవస్థాపక అధ్యక్షులు నరాల సత్యనారాయణ**



భద్రాచలం మే 23 ( నిజంచెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు తులం బంగారం ఇవ్వడంలో విఫలమైనది. మహిళలకు 2500 ఇవ్వడంలో విఫలమైనది.ఇందిరమ్మ ఇండ్ల విషయంలో విజయవంతం కాలేదు. రేషన్ కార్డుల విషయంలో ఫెయిల్యూర్ అయింది. ప్రతి మండలంలో ఇంటర్నేషనల్ స్కూల్ నిర్మించడంలో ఫెయిల్యూర్ అయినది. రైతు రుణమాఫీ చేయడంలో ఫెయిల్యూర్ అయినది. నిరుద్యోగులకు యువ వికాస పథకం కల్పించడంలో విఫలమైనది. కాంగ్రెస్ ఇచ్చిన 6 గ్యారంటీలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందముగా ఉన్నవి. దీంతో పాటు కాంగ్రెస్ 421 ఉచిత హామీలను ఇచ్చి బడ్జెట్ లేక సతమతమవుతూ తెలంగాణ ప్రజల నమ్మకాన్ని కోల్పోయినది మహిళలను కోటేశ్వరులు చేస్తామన్న తెలంగాణ ప్రభుత్వం తులం బంగారం ఇవ్వలేదు. మహిళలకు 2500 ఇవ్వలేదు ఇంకెక్కడ కోటీశ్వరులని చేస్తుంది. ఇందిరమ్మ ఇండతో పాటు మద్యం ధరలు పెంచి ద్రవ్యోల్పనాన్ని పెంచింది. రైతులకు గిట్టుబాటు ధర కల్పించడంలో విఫలమైంది. రైతులకు బోనస్ కల్పించడంలో విఫలమైనది.కౌలు రైతులకు కౌలు భద్రత చట్టాలు కల్పించడంలో విఫలమైనది.విద్యార్థులకు ఐదు లక్షల విలువైన విద్యా భరోసా కార్డు ఇవ్వడంలో విఫలమైనది. మద్యం ధరలు పెంచి పేదవాడు గొంతు కోసింది.

# బాల్య వివాహాల నిర్మూలనకు పటిష్ట చర్యలు...

**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో మే 23 (నిజం చెప్పుతాం) జిల్లాలో బాల్యవివాహాలకు పూర్తి స్థాయిలో నియంత్రించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో బాల్యవివాహాల నిర్మూలన, లింగ నిర్ధారణ పరీక్షల నిషేధం, మాదక ద్రవ్యాల నిర్మూలన, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుల పరిష్కారం, ఇసుక అక్రమ రవాణా, మున్సిపల్ అంశాలు, రహదారి భద్రత, రైతులకు సకాలంలో ఎరువులు, విత్తనాలు పంపిణి తదితర అంశాలపై సంబంధిత అధికారులతో ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో బాల్యవివాహాల నియంత్రణకు చర్యలు చేపట్టాలని సూచించారు. గత రెండు సంవత్సరాలలో జిల్లాలో 29 బాల్య వివాహాలను అడ్డుకున్నట్లు చెప్పారు. బాల్య వివాహాలు జరుతున్నట్లు తెలిసిన వెంటనే సంబంధిత అధికారులు తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ నిర్వహించాలని, బాల్య వివాహాలను ప్రోత్సహించినవారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తరచూ గ్రామాలను సందర్శిస్తూ మళ్ళీ వివాహం జరపకుండా చూడాలన్నారు. సంబంధిత బాలబాలికలకు మెరుగైన విద్యను అందించాలన్నారు. జిల్లాలో స్కానింగ్ కేంద్రాలు, రోగ నిర్ధారణ పరీక్షల కేంద్రాలను తనిఖీలు చేస్తూ, కేంద్రాలలో పనిచేస్తున్న వారి అర్హత పత్రాలను వైద్య శాఖ అధికారులు సరిచూడాలన్నారు. స్కానింగ్ కేంద్రాల్లో లింగ నిర్ధారణ పరీక్షలు జరిపేవారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఆర్ఎంపి లు ప్రథమ చికిత్స తప్ప, ఏ ఇతర చికిత్సలను చేయకుండా నియంత్రించాలని ఆదేశించారు. నిర్మల్ జిల్లాను మత్తు పదార్థాల రహిత జిల్లాగా మార్చేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. గంజాయి, నాటు సారా ఇతర నిషేధిత పదార్థాల అక్రమ రవాణాను గుర్తించి, కేసులు నమోదు చేయాలన్నారు. విద్యా సంస్థల 400 మీటర్ల పరిధిలో గుట్కా, సిగరెట్ అమ్మకాలను నిషేధించాలని అన్నారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండేలా విద్యా సంస్థల్లో అవగాహన కల్పించాలని అన్నారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని, అధిక ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించాలన్నారు. తరచూ ప్రమాదాలు సంభవించే ప్రదేశాల్లో సూచికల బోర్డులు, వేగ నియంత్రణ చర్యలు ఏర్పాటు చేయాలన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేసి ప్రమాదాలు నియంత్రించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ఎస్సీ, ఎస్టీ వేధింపుల నిరోధక చట్టం కేసుల విచారణ వేగవంతంగా ఉండాలన్నారు. బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చర్యలు చేపట్టేలా అధికారులను ఆదేశించారు.నకిలీ వ్యవసాయ విత్తనాల అమ్మకానికి అడ్డుకట్ట వేయాలని వ్యవసాయ శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఎప్పటికప్పుడు ఎరువులు, విత్తనాల దుకాణాలు తనిఖీలు చేయాలనీ అన్నారు. విత్తనాల నాణ్యతపై అనుమానాలు ఉంటే నాణ్యతా పరీక్షలకు పంపాలని, నిషేధించిన విత్తనాలు,




పురుగుల మందుల వాడకంపై నిషేధం పకడ్బందీగా అమలు చేయాలన్నారు. నకిలీ విత్తనాలు, పురుగుల మందులు విక్రయించిన దుకాణదారులు, డీలర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇసుక అక్రమ రవాణాను పూర్తి స్థాయిలో నియంత్రించాలని, రెవెన్యూ, పోలీసు శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి అక్రమ రవాణాను అరికట్టాలన్నారు. అక్రమంగా ఇసుక త్రవ్వకాలు చేపట్టినా, నిల్వ ఉంచిన, రవాణా చేసిన కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు ఇసుక కొరత రాకుండా చూడాలన్నారు. గృహ, ఇతర నిర్మాణాల అవసరాలకు రుసుములు చెల్లించి, రసీదులు పొందిన వారికి మాత్రమే ఇసుకను సరఫరా చేయాలన్నారు.అనంతరం ఎస్పీ జానకి షర్మిల మాట్లాడుతూ, బాల్య వివాహాలను నిరోధించడానికి సంక్షేమ, పోలీసు శాఖలు సమన్వయంతో పనిచేస్తాయని అన్నారు. బాల్యవివాహాలు జరుగుతున్నట్లు సమాచారం ఉంటే వెంటనే పోలీసు వారికి తెలియజేయాలని అన్నారు. రోడ్డు ప్రమాదాలను నియంత్రించేందుకు చర్యలు తీసుకుంటామని, త్వరలోనే ట్రాఫిక్, మహిళా పోలీసు స్టేషన్లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. మాదక ద్రవ్యాల నియంత్రణకు పటిష్ఠ చర్యలు చేపట్టామని, ఎప్పటికప్పుడు తనిఖీలు చేస్తూ మత్తుపదార్థాల వాడకాన్ని పూర్తిగా నిరోధిస్తామని తెలిపారు. గంజా, నిషేదిత మత్తుపదార్థాలు వినియోగించిన, రవాణా చేసిన టోల్ ఫ్రీ నెంబర్ 100 లేదా 8712659599 నంబర్లకు సమాచారం అందించాలని సూచించారు అనంతరం గంజా, నిషేదిత మత్తుపదార్థాల నిషేధంపై అధికారులతో కలిసి పోస్టర్లను కలెక్టర్, ఎస్పీ లు ఆవిష్కరించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, అదనపు ఎస్పీలు అవినాష్ కుమార్, రాజేష్ మీనా, ఉపేంద్ర రెడ్డి, సంక్షేమ, వైద్యారోగ్య, పోలీసు, అబ్కారీ, ఆర్ అండ్ బి, మున్సిపల్, రెవెన్యూ, వ్యవసాయ, విద్యా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం జేఏసీ పోరుబాటకు ఏకం కావాలి

**- పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు యలమద్ది వెంకటేశ్వర్లు**

బోనకల్ : మే 23.నిజం చెపుతాం:ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించే పోరాటాలలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిఆర్టియు జిల్లా అధ్యక్షుడు యలమద్ది వెంకటేశ్వర్లు కోరారు. మండలంలోని రావినూతల పాఠశాలలో శుక్రవారం జరిగిన ఆ సంఘ సమావేశంలో ఆయన మాట్లాడుతూ బడిబాట కార్యక్రమంలో విద్యార్థుల నమోదు పెంచడానికి ఉపాధ్యాయులంతా కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఉపాధ్యాయ శిక్షణ కార్యక్రమానికి మంచి స్పందన లభిస్తుందన్నారు. ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు పాఠశాల తో పాటు సమాజంతో మమేకమైనప్పుడే అనుకున్న ఫలితాలు సాధించవచ్చునని తెలిపారు. తొందరలోనే ఉపాధ్యాయుల ప్రమోషన్లు,బదిలీలు ఉంటాయన్నారు. మెరుగైన పిఆర్సి పెండింగ్ డిఎల సాధన కోసం తమవంతుగా కృషి చేస్తామన్నారు. శిక్షణను సద్వినియోగం చేసుకొని ఉపాధ్యాయులు పాఠశాలను ఆదర్శంగా తీర్చిదిద్దాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పీ ఆర్టియు జిల్లా మండల నాయకులు రత్నకుమార్, రెబ్బ శ్రీనివాసరావు, మోతుకూరి మధు, కొమ్ము శ్రీనివాసరావు, సిహెచ్ రవికుమార్, కనకంచి రామ్మోహన్, మద్దినేని వెంకటేశ్వరరావు, తిరునగిరి స్వామి,



గుడిమల్ల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

# పాలేరు సాగర్ కాలువ పనుల ఆకస్మిక తనిఖీ...

**- యుద్ధప్రాతిపదికన పాలేరు సాగర్ అండర్ టన్నెల్ (యూటీ) పనులు**
**- ఎట్టి పరిస్థితుల్లోనూ జూలై 10లోగా నీటిని విడుదల చేయాల్సిందే**
**- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

పాలేరు, మే 23 ( నిజం చెపుతాం న్యూస్ )ఖమ్మం జిల్లాలో సుమారు నాలుగు లక్షల ఎకరాలకు సాగునీటిని అందించే పాలేరులోని నాగార్జున సాగర్ ఎడమ ప్రధాన కాలువ అండర్ టన్నెల్ (యూటీ) నిర్మాణ పనులను శుక్రవారం కూసుమంచి మండలం జుజ్జులరావుపేటలో జరుగుతున్న పనులను ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. నిర్మాణ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని, ఎట్టిపరిస్థితుల్లోనూ వచ్చే జూలై 10వ తేదీనాటికి పూర్తిచేసి వానాకాలం సీజన్‌కు రైతాంగానికి నీటిని విడుదల చేయాలని అధికారులను ఆదేశించడం జరిగింది. గత ఏడాది కురిసిన భారీ వర్షాలకు జుజ్జులరావు పేట సమీపంలో పాలేరు రిజర్వాయర్ దగ్గర ప్రధాన కాలువపై అండర్ టన్నెల్ (యూటీ) కొట్టుకపోయింది. రైతులకు ఇబ్బంది కలగకూడదన్న ఆలోచనతో అప్పట్లో తాత్కాలిక ఏర్పాట్లు చేసి సాగునీటిని అందించాం. శాశ్వత పరిష్కార ప్రాతిపదికన రూ.14.20 కోట్లతో ఈ యూటీ కాలువ మరమ్మతులను ప్రారంభించి, పనులను త్వరితగతిన చేసుకుంటూ వచ్చే వానాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని అత్యంత ప్రాధాన్యతా క్రమంలో అవసరమైతే రోజుకు రెండు షిఫ్టులలో పనిచేసి గడువులోగా నిర్మాణపనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించడం జరిగింది. ఖమ్మం జిల్లాలో వ్యవసాయ రంగానికి జీవనాధారమైన ఈ కాలువ మరమ్మతులను పూర్తిచేసి సాగునీరు అందిచేలా వేగవంతంగా పనులు చేస్తున్నాం. ఖమ్మం జిల్లాలో సుమారు 4 లక్షల



ఎకరాలకు సాగునీరు అందుతుండగా ఒక్క పాలేరు నియోజకవర్గంలో 1.33 లక్షల ఎకరాలకు సాగునీరు అందించే పాలేరు సాగర్ కాలువ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తిచేసి ఖమ్మం జిల్లా రైతంగానికి అండగా ప్రభుత్వం నిలుస్తుంది.

# జేఈఈ మెయిన్స్ బి ఆర్చ్ విభాగంలో లిటిల్ ఫ్లవర్స్ విద్యార్థిని ప్రభంజనం....

భద్రాచలం మే 23 (నిజం చెపుతా%శీ% న్యూస్ )భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:ఇంటర్ ఫలితాలలో సంచలన మార్కులతో పాటు ఎంసెట్ ఫలితాలలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఉత్తమ ర్యాంకులు సాధించిన లిటిల్ ఫ్లవర్స్ విద్యార్థుల హవా జేఈఈ మెయిన్స్ లో కూడా కొనసాగిన విషయం తెలిసిందే. శుక్రవారం విడుదల చేసిన జేఈఈ మెయిన్స్ బి ఆర్చ్ ఫలితాలలో సైతం లిటిల్ ఫ్లవర్స్ విద్యార్థిని అయిన ముత్యాల భాగ్య ఆల్ ఇండియా ఓపెన్ క్యాటగిరిలో 513 వ ర్యాంకు మరియు బి ప్లానింగ్ లో 435 వ ర్యాంక్ సాధించి మరో సంచలనానికి కేంద్ర బిందువు అయ్యారు.ఈ సందర్భంగా లిటిల్ ఫ్లవర్స్ విద్య సంస్థల డైరెక్టర్ మాగంటి రమేష్ బాబు భాగ్య ను అభినందించి మాట్లాడుతూ సీనియర్ ఇంటర్ ఫలితాలలో 993 మార్కులతో సంచనాలను సృష్టించిన మా విద్యార్థులు ఎంసెట్ ఫలితాలు సైతం ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనే అత్యుత్తమ ర్యాంకులను సాధించారని అన్నారు జేఈఈ మెయిన్స్ ఫలితాలు సైతం అత్యుత్తమ పర్సంటేజ్ లిటిల్ ఫ్లవర్స్ కే సొంతమని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు. జేఈఈ మెయిన్స్ బి ఆర్చ్ విభాగం సైతం 513 ర్యాంకు సాధించి పరీక్ష ఏదైనా ఉత్తమ ఫలితం మాత్రం లిటిల్ ఫ్లవర్స్ కే సొంతమని నిరూపించారని కొనియాడారు. ఈ ఫలితాలు తమపై బాధ్యత మరింతగా పెంచాయని భవిష్యత్తులో ఇంతకుమించి ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ప్రణాళికలను సిద్ధం చేస్తున్నామని అన్నారు. అనుభవం కలిగిన ఉపాధ్యాయుని ఉపాధ్యాయుల శిక్షణతో పాటు తల్లిదండ్రుల సహకారంతోనే ఈ విజయాలు



సాధ్యమవుతున్నాయని అన్నారు అనంతరం ముత్యాల భాగ్య కు జ్ఞాపిక ను అందించి తన తండ్రి రాంబాబుని సత్కరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు బషీర్ ఉపాధ్యాయులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# జేఈఈ మెయిన్స్ బి ఆర్చ్ విభాగంలో లిటిల్ ఫ్లవర్స్ విద్యార్థిని ప్రభంజనం....

భద్రాచలం మే 23 (నిజం చెపుతా%శీ% న్యూస్ )భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:ఇంటర్ ఫలితాలలో సంచలన మార్కులతో పాటు ఎంసెట్ ఫలితాలలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఉత్తమ ర్యాంకులు సాధించిన లిటిల్ ఫ్లవర్స్ విద్యార్థుల హవా జేఈఈ మెయిన్స్ లో కూడా కొనసాగిన విషయం తెలిసిందే. శుక్రవారం విడుదల చేసిన జేఈఈ మెయిన్స్ బి ఆర్చ్ ఫలితాలలో సైతం లిటిల్ ఫ్లవర్స్ విద్యార్థిని అయిన ముత్యాల భాగ్య ఆల్ ఇండియా ఓపెన్ క్యాటగిరిలో 513 వ ర్యాంకు మరియు బి ప్లానింగ్ లో 435 వ ర్యాంక్ సాధించి మరో సంచలనానికి కేంద్ర బిందువు అయ్యారు.ఈ సందర్భంగా లిటిల్ ఫ్లవర్స్ విద్య సంస్థల డైరెక్టర్ మాగంటి రమేష్ బాబు భాగ్య ను అభినందించి మాట్లాడుతూ సీనియర్ ఇంటర్ ఫలితాలలో 993 మార్కులతో సంచనాలను సృష్టించిన మా విద్యార్థులు ఎంసెట్ ఫలితాలు సైతం ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనే అత్యుత్తమ ర్యాంకులను సాధించారని అన్నారు జేఈఈ మెయిన్స్ ఫలితాలు సైతం అత్యుత్తమ పర్సంటేజ్ లిటిల్ ఫ్లవర్స్ కే సొంతమని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు. జేఈఈ మెయిన్స్ బి ఆర్చ్ విభాగం సైతం 513 ర్యాంకు సాధించి పరీక్ష ఏదైనా ఉత్తమ ఫలితం మాత్రం లిటిల్ ఫ్లవర్స్ కే సొంతమని నిరూపించారని కొనియాడారు. ఈ ఫలితాలు తమపై బాధ్యత మరింతగా పెంచాయని భవిష్యత్తులో ఇంతకుమించి ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ప్రణాళికలను సిద్ధం చేస్తున్నామని అన్నారు. అనుభవం కలిగిన ఉపాధ్యాయుని ఉపాధ్యాయుల శిక్షణతో పాటు తల్లిదండ్రుల సహకారంతోనే ఈ విజయాలు సాధ్యమవుతున్నాయని అన్నారు అనంతరం ముత్యాల భాగ్య కు జ్ఞాపిక ను అందించి తన తండ్రి రాంబాబుని సత్కరించారు. ఈ



కార్యక్రమంలో అధ్యాపకులు బషీర్ ఉపాధ్యాయులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల వృత్యంతర శిక్షణ తరగతుల కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు



భద్రాచలం మే 23 (నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:దుమ్ముగూడెం మండలం నరసాపురం గ్రామంలో 5 రోజుల నుంచి ఉపాధ్యాయుల వృత్యంతర శిక్షణ తరగతుల కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు,మాట్లాడుతూ పూర్వంలో మనం ఎన్నయితే ఇబ్బందులు పడి చదువుకున్నామో అందరికీ తెలిసిన విషయమే.ఇప్పుడున్న రాష్ట్ర ప్రజా ప్రభుత్వం అన్నీ వసతులు మరియు మధ్యాహ్నం భోజనం ఏర్పాటు చేసింది.పిల్లలకు మంచి విద్యను అందించడం కొరకు మీరు కూడా శిక్షణ తరగతులలో పాల్గొన్నందుకు చాలా ఆనందంగా ఉంది.పిల్లలకు విద్యను ఈజీ మెథడ్స్ లో విద్యను అందించి వారికి మంచి భవిష్యత్తును కల్పించడం కొరకు మీరు పడే కృషికి అభినందనలు తెలిపారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లంవెంకట్రావు,నిఈకార్యక్రమానికి విచ్చేసినందుకుఉపాధ్యాయులందరు శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలోమండల నాయకులు, కార్యకర్తలు,మాజీ ప్రజా ప్రతినిధులు,యూత్ కాంగ్రెస్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# డివి శంకర్రావు ను,భూమిక ను అభినందించిన భద్రాచలం ప్రధమ శ్రేణి న్యాయమూర్తి శివ నాయక్

**- భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ కోచ్ జివి రామిరెడ్డి**

భద్రాచలం మే 23 (నిజం చెపుతాం న్యూస్ )భద్రాద్రికొత్తగూడెంజిల్లా:భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ పవర్ లిఫ్టింగ్ విజేతలనుభద్రాచలంప్రధమ శ్రేణి న్యాయమూర్తి శివ నాయక్ అభినందించడం జరిగింది. భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ క్రీడాకారుడు డివి శంకర్రావు 73 సంవత్సరాల వయసులో గుండెకు బైపాస్ సర్జరీ అయినప్పటికీ ఆయన కోచ్ అయిన జివి రామి రెడ్డి సహకారంతో, పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ సభ్యులసహకారంతో మార్చి నెలలో ఖమ్మంలో జరిగిన రెండు జిల్లాల స్థాయి బెంచ్ ప్రెస్ పోటీలలో బంగారు పతకంసాధించడం జరిగింది. ఏప్రిల్ నెలలో మేడ్చల్ లో జరిగిన రాష్ట్రస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలలో మళ్లీ బంగారు పతకాన్ని కైవసం చేసుకున్నారు. భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ కుచెందిన మరో పవర్ లిఫ్టింగ్ క్రీడాకారిణి మామిడి భూమిక గతంలో జిల్లా స్థాయిలో మరియు రాష్ట్రస్థాయిలో మూడు బంగారు పతకాలు సాధించి ముంబైలో జరిగిన నేషనల్ పవర్ లిఫ్టింగ్ పోటీలలో నాలుగో స్థానాన్ని కైవసం చేసుకుంది.ఈ సందర్భంగాన్యాయమూర్తి మాట్లాడుతూతను కూడా ఒకప్పుడు కరాటే లో బ్లాక్ బెల్ట్ సాధించాను అని చెప్పి,తన తమ్ముడు కూడా జూడో లో స్టేట్ గోల్డ్ మెడల్ సాధించిన విషయం గుర్తు చేశారు.అప్పట్లో మాకు ఎలాంటి సహాయ సహకారాలు అందక క్రీడలను విడిచిపెట్టాము అని గతం తెలియ చేశారు.కానీ డివి శంకర్రావు,కి భద్రాద్రి పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ సభ్యులు వెన్నంటి ఉండి తనను ఈ స్థాయికి తీసుకుని వచ్చినందుకు సభ్యులను ప్రత్యేకంగాకొనియాడారు.ఈకార్యక్రమంలో భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ కోచ్ జీవి రామిరెడ్డి,సీనియర్



న్యాయవాది పామరాజు తిరుమల్ రావు,తదితరులు పాల్గొన్నారు.

# చేతి పంపును ప్రారంభించిన ఎస్సై వెంకన్న.



బోనకల్ : మే 23 .నిజం చెపుతాం: మండల పరిధిలోని చొప్పకట్ల పాలెం గ్రామంలో గ్రేస్ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చేతి పంపును శుక్రవారం బోనకల్ ఎస్సై పొదిలి వెంకన్న రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. గ్రామాలలో నీటి సౌకర్యం లేని చోట స్వచ్ఛందంగా చేతిపంపులను ఏర్పాటు చేస్తున్న గ్రేస్ సంస్థ నిర్వాహకులను అభినందించారు. చేతిపంపున ప్రారంభించిన ఎస్ఐ వెంకన్నను గ్రామస్తులు శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో గ్రేస్ సంస్థ నిర్వాహకులు ఎర్నెస్ట్ పాల్, చోప్పకట్లపాలెం గ్రామస్తులు మండపూడి గోర్కే,ఏసుపోగు నాగేశ్వరావు, బొగ్గావరపు రామచంద్రయ్య, కిలార్ సురేష్, ఎర్రంశెట్టి సుబ్బారావు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# జయహో రాందాస్ నాయక్ అంటున్న నిరుద్యోగ యువత వైరా నియోజకవర్గ అన్ని మండలాల్లో జాబ్ మేళా పై విస్తృత ప్రచారం

**- ఒక మహనీయుని సంకల్పం 5000 ప్రైవేటు ఉద్యోగాలకు రూపకల్పన**

మే 23 (నిజం చెపుతాం న్యూస్): వైరా ప్రతినిధినిరుద్యోగ యువతీ యువకులకు చక్కని ఉద్యోగ అవకాశాలు నియోజకవర్గాన్ని అభివృద్ధి పదంలో నడిపించుటకు ప్రతిష్టాత్మకంగా తీసుకున్న వైరా ఎమ్మెల్యే అన్ని సౌకర్యాలతో జాబ్ మేళా నిర్వహణ కు ఏర్పాట్లు అన్ని మండల అధికారులతో సమీక్ష నిర్వహించారు వైరా నియోజకవర్గ పరిధిలోని వైరా,కొనిజర్ల,కారేపల్లి, ఏన్కూరు,జూలూరుపాడు అన్ని మండల నిరుద్యోగ యువతీ యువకులు వైరా నియోజకవర్గ కేంద్రంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాల మరియు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రాంగణములో జాబ్ మేళాకు తరలివచ్చే నిరుద్యోగులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలతో ఏర్పాట్లు చేయనైనది సింగరేణి సంస్థ సహకారంతో 80 ప్రైవేటు కంపెనీలలో నియోజకవర్గ పరిధిలో మొత్తం 5000 ఉద్యోగాలు సృష్టించడమే లక్ష్యంగా ఈ జాబ్ మేళా ను ఏర్పాటు చేయడమైనది పదవ తరగతి నుండి ఆపై చదువులు చదివిన విద్యార్థిని విద్యార్థులకు జాబ్ మేళా ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని చెప్పడం జరిగింది జాబు మేళా రాందాస్ నాయక్ శాసన సభ్యులుగా ఉన్నంతవరకు శాశ్వతంగా నిలిచిపోయే విధంగా వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ ప్రతిష్టాత్మకంగా తీసుకోవడమైనది తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క చొరవతో మరియు సింగరేణి కాలరీస్ సహకారంతో 24 వ తారీఖున జరగబోయే మెగా జాబ్ మేళా కార్యక్రమం కోసం ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ఆదేశానుసారం కాంగ్రెస్ నాయకులు నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో ఉన్న నిరుద్యోగ యువతీ యువకులను కలిసి వారికి ఉపాధి,ఉద్యోగ అవకాశాల కల్పనకు ఎమ్మెల్యే చేస్తున్న కృషిని వివరిస్తూ వారికి మెగా జాబ్ మేళా కార్యక్రమం గురించి ఆన్లైన్లో మరియు ఆఫ్లైన్ లో పేర్లు నమోదు చేసుకోవడం గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో మండల



కాంగ్రెస్ నాయకులు గ్రామపంచాయతీ కార్యదర్శిలు,మరియు ఉపాధి హామీ సిబ్బంది,ఫీల్డ్ అసిస్టెంట్లు ఏఎన్ఎంలు,అంగన్వాడీ టీచర్లు,ఆశా వర్కర్లు,కాంగ్రెస్ నాయకులు పాల్గొని విస్తృతంగా ప్రచారం చేశారు.

# అనారోగ్యంతో మృతి చెందిన వారికి నివాళులర్పించిన కొండ

బోనకల్ , మే 23, నిజం చెపుతా%శీ%: బోనకల్ మండల పరిషత్ ఎంపీఈఓగా ఉద్యోగ బాధ్యతలో ఉన్న పట్టాభి శాస్త్రి తండ్రిగారైన పట్టాభి రామశాస్త్రి అనారోగ్యంతో మృతి చెందడంతో ఆయన పార్థియోదేహానికి బోనకల్ మండల మాజీ జడ్పిటిసి బానోతు కొండ నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మండల కేంద్రంలోని గంగుల వెంకటేశ్వర్లు అనారోగ్యంతో మృతి చెందగా ఆయన పార్థివదేహానికి కూడా నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా బానోతు కొండ మాట్లాడుతూ.... కుటుంబంలో ఒక వ్యక్తి చనిపోతే ఆ కుటుంబానికి తీరని లోటుతో పాటు కుటుంబ సభ్యులు ఎన్నో ఇబ్బందులకు గురవుతారని అన్నారు. కుటుంబ సభ్యులందరూ మనోధైర్యాన్ని కోల్పోకుండా ధైర్యంగా ఉండాలని కోరారు. స్వర్గస్తులైన వారి ఆత్మకు శాంతి చేకూరాలని కొండ



ప్రార్థించారు.

# స్కూల్ బస్సుల ఫిట్నెస్ పై అవగాహన...

**- భద్రాచలం మోటార్ వెహికల్ ఇన్ స్పెక్టర్ సంగం వెంకటపుల్లయ్య...**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి 23 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వెంకట పుల్లయ్య స్కూల్స్, కాలేజీలు ప్రారంభమవుతున్న నేపథ్యంలో స్కూల్ బస్సు ఫిట్నెస్ ఇతర భద్రత విషయాలు భద్రాచలం యూనిట్ కార్యాలయంలో డ్రైవర్లకు అవగాహన కల్పించారు. స్కూల్ బస్సులు కాలేజీ బస్సులు నడిపేటప్పుడు చాలా జాగ్రత్తగా తీసుకోవాలని సూచించారు. నియమ నిబంధన పాటించాలని స్కూల్ బస్సు ఫిట్నెస్ గా ఉండే విధంగా చూసుకోవాలని పేర్కొన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ సమయానికి రెన్యువల్ చేయించుకోవాలని మద్యపానం సెల్ ఫోన్ డ్రైవింగ్ లో దూరంగా ఉండాలని ట్రాఫిక్ రూల్స్ పై సరైన అవగాహన కలిగి ఉండాలని ఆయన తమ అవగాహన కార్యక్రమంలో డ్రైవర్లకు తెలిపారు తమ విజ్ఞప్తి పరిశీలించి డ్రైవర్లకు స్కూల్ బస్సు నడపటం మరియు



విద్యార్థుల రక్షణకు సంబంధించి స్కూల్ బస్సులు తగు జాగ్రత్తలతో నడపాలని డ్రైవర్లకు అవగాహన కల్పించారు. అదేవిధంగా స్కూల్ బస్సు డ్రైవర్లకు క్లీనర్లకు చట్టబద్ధంగా రావాల్సిన వేతనాలు మరియు ఇతర సౌకర్యాలకు సంబంధించి కూడా అధికారులు స్పందించి న్యాయం చేయాలి కోరారు.

# సుక్క కిరణ్ కుమార్ కి దళిత రత్న అవార్డు

**- అభినందించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మే 23 (నిజం చెపుతా%శీ%)దళిత హక్కులు, ఆత్మగౌరవం కోసం కొనసాగిస్తున్న పోరాటానికి గుర్తింపుగా ఎన్నో యేండ్ల నుండి దళితుల అభ్యున్నతి కోసం పరితపిస్తూ మహనీయుల విగ్రహాలకు పాలాభిషేకాలు అన్నదానాలు నిర్వహిస్తూ ప్రజా సేవలో పరితపించే ఉప్పల్ డివిజన్ కి చెందిన సుక్క కిరణ్ కుమార్ కి దళిత రత్న అవార్డు



నీ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ చేతుల మీదుగా అందజేయడం జరిగింది.ఈ సందర్భగా ఆయన అభినందనలు తెలిపారు. ప్రజా సేవలో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో హెచ్ బి కాలనీ డివిజన్ కార్పొరేటర్ ప్రభుదాస్ , మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి , బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు గంధం నాగేశ్వర్ రావు , ప్రవీణ్ సురెడ్డి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్తు సరఫరాలో అంతరాయం...

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్మే 23 (నిజం చెపుతాం) శనివారం ఉదయం 10:00 నుండి ఉదయం 10:30 వరకు కళ్యాణ్‌పురి ఫీడర్ విద్యుత్తు అంతరాయం చెట్ల కొమ్మల కత్తిరింపు, సబ్‌స్టేషన్ నిర్వహణ కారణంగా ఈ క్రింది ప్రాంతాలలో విద్యుత్తు సరఫరా నిలిపివేయబడిందిజహీద్ నగర్, బ్యాంక్ కాలనీ, ఇందిరా నగర్, అంబేద్కర్ నగర్, సీతారాం కాలనీ, తూర్పు ఉత్తర కళ్యాణ్‌పురి, బాలాజీ ఎన్‌క్లేవ్, రాఘవేంద్ర కాలనీ, టీచర్స్ కాలనీ, అజ్మత్ నగర్, విస్తారా ఎన్‌క్లేవ్ మొదలైనవి,33/11 కేవీ ఎన్జిఆర్ఐఎస్ఎస్ నుండి 2.11 %ఖ౦% చిల్కానగర్ ఫీడర్,ఉదయం 10:30 నుండి ఉదయం 11:00 వరకు 33/11 %ఎం% ఉప్పల్ ఎస్ ఎస్ నుండి కింది ప్రాంతాలకు గణేష్ నగర్, సెవెన్ హిల్స్, సాయిరాం నగర్ కాలనీ, శ్రీనివాస హైట్స్, అపూర్వ హైట్స్ విద్యుత్తు సరఫరాను అంతరాయం కలగడం ఉందని నిఖిల్ అసిస్టెంట్ తెలిపారు,

# విరోచిత పోరాటం చేసు అమరులైన జవాన్లకు ఉపాధ్యాయ సంఘం (తపస్)నివాళులు అర్పించారు



సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రతినిధి మే 23(నిజం చెపుతాం)నారాయణ ఖేడ్ మండలం లోని బాలికల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయుల శిక్షణా కేంద్రం లో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం(తపస్) నారాయణ ఖేడ్ మండల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఆపరేషన్ సింధూర్ విజయోత్సవ సంబరాలు చేస్తూ దేశ సైనికుల శక్తి సామర్థ్యాలను,ధైర్య సాహసాలను కీర్తిస్తూ.... వీరోచిత పోరాటం చేస్తూ అమరులైన జవాన్లకు మండలం లోని ఉపాధ్యాయులు నివాళులు అర్పించడమైనది .

# చిలికేశ్వర గుట్టపై అభయాంజనేయ స్వామి ఆలయంలోబ్రహ్మోత్సవాలు జయంతి ఉత్సవాల వేడుకలు

**- సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు. గుడి స్వర్ణ మధుసూదన్ రెడ్డి,**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మే 23 (నిజం చెపుతాం)చిలకనగర్ డివిజన్ చిలకేశ్వర గుట్ట పైన అభయాంజనేయ స్వామి బ్రహ్మోత్సవాలు జయంతోత్స వేడుకలు అంగరంగ వైభవంగా, కన్నుల పండుగగా, జై హనుమాన్ శ్రీరామ నామంతో భక్తులు నామస్వరన చేస్తూ భక్తి వాతావరణంలో విశేష పూజలు జరిగాయి.ఈ కార్యక్రమానికి సహకరించిన మిత్రులు, శ్రేయోభిలాషులు, భక్తులు, వివిధ పార్టీల రాజకీయ నాయకులు, ఇలాంటి అద్భుతమైన కార్యక్రమానికి పునాది వేసినటువంటి, గుడి కట్టే విధంగా ప్రోత్సహించిన, వడ్లూరిరాజయ్య చారి కి, విశ్వబ్రాహ్మణుల సోదరులకు,గుడికి సహకరించినటువంటి మహిళలకు నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసిన గుడి స్వర్ణ మధుసూదన్ రెడ్డి

# ఆపరేషన్ సింధూర్ విజయోత్సవ సంబురాలు



సంగా రెడ్డి నారాయణ ఖేడ్ ఇంచార్జీ మే 23 (నిజం చెపుతాం) నారాయణ ఖేడ్ మండలం లోని బాలికల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయుల శిక్షణా కేంద్రం లో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం(తపస్) నారాయణ ఖేడ్ మండల శాఖ ఆధ్వర్యంలో ఆపరేషన్ సింధూర్లి విజయోత్సవ సంబరాలు చేస్తూ దేశ సైనికుల శక్తి సామర్థ్యాలను,ధైర్య సాహసాలను కీర్తిస్తూ.... వీరోచిత పోరాటం చేస్తూ అమరులైన జవాన్లకు మండలం లోని ఉపాధ్యాయులు నివాళులు అర్పించడమైనది .

# ఎంపీ డీకే అరుణకు కీలక బాధ్యతలు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మే 23 (నిజం చెపుతాం) మహబూబ్నగర్ ఎంపీ డీకే అరుణకు కేంద్రం కీలక బాధ్యతలు అప్పగించింది. ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ( ఎఫ్ సి ఐ ) తెలంగాణ రాష్ట్ర కన్సులేటివ్ కమిటీ చైర్పర్సన్గా ఆమెను నియమించింది. ఈ మేరకు పార్లమెంట్ వ్యవహారాల శాఖ అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో కేంద్ర ప్రభుత్వానికి ఎంపీ అరుణ కృతజ్ఞతలు తెలియజేశారు. రైతుల కోసం నిరంతరం కృషి చేస్తానని వెల్లడించారు.

## మున్నూరు కాపు సంఘం మాజీ అధ్యక్షుడికి పోచారం నివాళి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, మే 23 (నిజం చెపుతాం):-రిటైర్డ్ ఆర్టీవో, విజయ్ కిసాన్ మున్నూరు కాపు సంఘం మాజీ అధ్యక్షుడు శివచరణ్ మృతి పట్ల రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి సంతాపం తెలిపారు. శుక్రవారం గాజుల్పేట్లోని శివచరణ్ ఇంటి వద్ద ఆయన మృతదేహానికి పూలమాల వేసి పోచారం నివాళులర్పించారు. శివచరణ్ కుటుంబ సభ్యులను ఓదార్చిన పోచారం మంచి మిత్రుణ్ణి కోల్పోయానని చిన్ననాటి జ్ఞాపకాలు గుర్తుచేసుకున్నారు.

## అదుపుతప్పి బోల్తా కొట్టిన మున్సిపల్ చెత్త వాహనం



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, మే 23 (నిజం చెపుతాం):-నిజామాబాద్ ఇంద్రాపూర్ కాలనీలో మున్సిపల్ చెత్త వాహనం అదుపుతప్పి బోల్తా కొట్టింది. మూడు రోజులుగా కురుస్తున్న వర్షం కారణంగా రోడ్లపై గుంతలు ఏర్పడ్డాయి. రోజు మాదిరిగా చెత్త సేకరణకు వెళుతున్న వాహనం రోడ్లపై ఉన్న గుంతల కారణంగా బోల్తా కొట్టింది. ఈ ఘటనలో డ్రైవరు చిన్నపాటి

## ధాన్యం కోనుగోలు చేయాలని రైతుల ధర్నా

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, మే 23 (నిజం చెపుతాం):- నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లి జాతీయ రహదారి కూడలిలో రైతులు శుక్రవారం ధర్నా చేశారు. తడిసిన ధాన్యంను వెంటనే కోనుగోలు చేయించాలని, లారీలు, హమాలీలను అందుబాటులో ఉంచాలని రైతులు డిమాండ్ చేశారు. అధికారులు వచ్చి ధాన్యం కోనుగోలు చేస్తామని హామీ ఇవ్వడంతో రైతులు ధర్నా విరమించారు.



## '400 మొక్కలు నాటడం లక్ష్యం'



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, మే 23 (నిజం చెపుతాం):- ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా కాలూరు చెరువు కట్ట వెంట 400 మొక్కలు నాటడం లక్ష్యంగా పెట్టుకున్నామని నిజామాబాద్ నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్ అన్నారు. శుక్రవారం ఆయన ఉమెన్ ఫర్ ట్రీస్ కార్యక్రమంలో భాగంగా కాలూర్ చెరువును సందర్శించారు. మొక్కలను పోషించే బాధ్యత స్థానిక మహిళా సంఘాలకు అప్పగిస్తామన్నారు. ఏంఈపీఏంఏ సిబ్బంది, మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# కరుణ, ఐక్యత, అహింస, సమానత్వం అందరికీ పురోగతి,






**- రాహుల్ గాంధీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వైట్ టీ షర్ట్ ఉద్యమానికి నాంది పలుకుతూ.**
**- తెలంగాణ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో**
**- ఉప్పల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ కుమార్**
**- ముఖ్యఅతిథిగా పాల్గొన్న మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, జిల్లా అధ్యక్షులు హరివర్ధన్ రెడ్డి, జంగా యాదవ్.**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి /ఉప్పల్మే 23 (నిజం చెబుతాం)మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కీసర బాలవికాస కేంద్రంలో మూడు రోజుల శిక్షణ శిబిరాన్ని 2 వ రోజు న పాల్గొన్న ఉప్పల్ నియోజకవర్గం యుత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ఈ కార్యక్రమం లో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు శివ చరణ్ రెడ్డి, తెలంగాణ ఇంచార్జి ఖలీల్ భాయ్, మేడ్చల్ అధ్యక్షులు బొమ్మెక్ అజయ్, మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కిషోర్, సచిన్, మల్లాపూర్ ఉపాధ్యక్షులు వినేష్, శ్రీకాంత్, ఉప్పల్ నాయకులు పాలుగోన్నారు.

# పలు అబివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపన ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి





సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రతినిధి మే 23(నిజం చెపుతాం)సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గంలోనీ పలు అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపన ప్రారంభోత్సవ కార్యక్రమంలోశుక్రవారం పాల్గొని అనంతరం అలుగోలు బైపాస్ రోడ్డులో నిర్వహించిన సభ లోపాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి వారితో సభలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, జిల్లా ఇంచార్జీ మంత్రి కొండా సురేఖ, జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ శేట్కర్, నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి,టిజిఐఐసి చైర్మెన్ నిర్మల జగ్గారెడ్డి, అనంతరం నారాయణఖేడ్ ఎమ్మెల్యే ముఖ్యమంత్రి గారితో నియోజకవర్గ సమస్యలు అభివృద్ధి కార్యక్రమాల గురించి సీఎం గారితో వివరించిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ సంజీవరెడ్డి ఈ కార్యక్రమంలో వారితోపాటు సహచర ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ,జిల్లా ముక్య నాయకులు కార్యకర్తలు నారాయణఖేడ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు



# ఈనెల 25న బోరంచ గ్రామములో అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ



సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రతినిధి మే 23 (నిజం చెపుతాం)అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం ఏర్పాట్లను పరిశీలించిన మాల మానాడు నారాయణఖేడ్ డివిజన్ అధ్యక్షులు విశ్వనాథంనారాయణఖేడ్ నియోజకవర్గంలోని మనూరు మండలం బోరంచ గ్రామంలో దళిత గ్రామస్తులు స్థాపించుకున్న అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఈ నెల 25న ప్రారంభించేందుకు బోరంచ గ్రామానికి చెందిన దళిత యువకులు చిరంజీవి అనిల్ శంకర్ వారితోపాటు దళిత బృందం కలిసి నిర్ణయం తీసుకున్నట్లు దళిత నాయకులు పేర్కొన్నారు ఈ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి నారాయణఖేడ్ నియోజకవర్గం మాల మానాడు తాలుక అధ్యక్షులు విశ్వనాథం తో పాటు భీమ్సేన బీఎస్పీ తాలూకా ఇన్చార్జి పండరి శంకర్ నారాయణ వెల్లి అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరణ కార్యక్రమం గురించి బోరంచ గ్రామానికి చెందిన దళిత నాయకులతో కలిసి చర్చించారు ఈ సంగారెడ్డి జిల్లాలోని అన్ని వర్గాల అంబేద్కర్ అభిమానులు ఎస్సీ రిజర్వేషన్ అనుభవిస్తున్న అన్ని వర్గాల యువకులు విద్యావంతులు మేధావులు మహిళలు నాయకులు అందరూ పాల్గొని అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి విజయవంతం చేయాలని మాల మహానాడు తాలుక అధ్యక్షులు విద్యావంతులు మేధావి విశ్వనాథం పిలుపునిచ్చారు అదేవిధంగా నారాయణఖేడ్ నియోజకవర్గంలోని ఎనిమిది మండలాలకు సంబంధించిన ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ కురుమ సంఘం యాదవ సంఘం మైనార్టీ నాయకులు రిజర్వేషన్ అనుభవిస్తున్న అన్ని వర్గాల చెందిన విద్యార్థులు మేధావులు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని విగ్రహావిష్కరణ కార్యక్రమానికి విజయవంతం చేయవలసిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ప్రకారమే నేడు భారతదేశం పరిపాలన కొనసాగుతుందని విషయాన్ని విద్యవంతులు మేధావులు గమనించి ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో పాల్గొనవలసిందిగా మరోసారి పిలుపునిస్తున్నట్లు నారాయణఖేడ్ నియోజకవర్గం మాల మహానాడు తాలూకా అధ్యక్షులు విశ్వనాథం పేర్కొన్నారు అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ప్రకారం బలహీన వర్గాలకు రిజర్వేషన్లు ప్రకారం ఉద్యోగ రంగంలో విద్య రంగంలో రాజకీయ రంగంలో అవకాశం వచ్చినప్పుడల్లా ముందుకు సాగుతూ ఉద్యోగస్తులుగా రాజకీయ నాయకులుగా ఎదగడానికి అవకాశం వస్తుందని విషయాన్ని ప్రతి ఒక్కరు పెట్టుకోవాల్సిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు ఈనెల 25న బోరంచ గ్రామంలో ఆ గ్రామానికి చెందిన దళిత నాయకుల ఆధ్వర్యంలో విగ్రహిష్కరణ కానున్న కార్యక్రమానికి గ్రామ పెద్దలు అన్ని వర్గాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా మాల మహానాడు తరపున మరోసారి కోరుకుంటున్నాను తాలూకు అధ్యక్షులు విశ్వనాథం తెలిపారు

# ఏకలవ్య మోడల్ స్కూల్ లో ఇంటర్మీడియట్ ప్రవేశాల దరఖాస్తు గడువు ముగింపు

కొత్తగూడ మండల రిపోర్టర్ మే 23(నిజం న్యూస్) మహబూబాబాద్ డివిజన్ లోని ( ఏకలవ్య గురుకుల మోడల్ రెసిడెన్సీయల్ స్కూల్ )కొత్తగూడ నందు ఇంటర్మీడియట్ ప్రవేశాల దరఖాస్తు గడువు నేటితో ముగియనున్నదని కొత్తగూడ ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ ప్రిన్సిపల్ అజయ్ సింగ్ పత్రిక ప్రకటనలో తెలిపారు. ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్లో బైపీసీ ఎంపీసీ సీఈసీ ల ప్రవేశాల కొరకు అర్హత గల విద్యార్థులు మే 24 న నేటితో దరఖాస్తు ముగుస్తున్నందున విద్యార్థులు గమనించి దరఖాస్తు చేసుకోవాలని కోరారు.



# బిజెపి తొర్రూరు రూరల్ (గ్రామీణ) మండలం నూతన కార్యవర్గం నియామకం




తొర్రూరు మే 23 (నిజం చెప్పుతాం) ఈరోజు తొర్రూరు రూరల్ మండలం నూతన కార్యవర్గాన్ని బిజెపి అసెంబ్లీ కన్వీనర్, తొర్రూరు రూరల్ మండలం కమిటీ సంరచన ఇంచార్జి పూసాల శ్రీమాన్ ప్రకటించడం జరిగింది. కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రచ్చ కుమార్ జిల్లా కౌన్సిల్ సభ్యులు పల్లె కుమార్, జిల్లా నాయకులు దేవరకొండ విష్ణు వర్ధన్ చారి గుండా సురేష్, మర్క సందీప్ బండి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.తొర్రూరు రూరల్ మండల పార్టీ అధ్యక్షునిగా గట్టు రాంబాబు (అమ్మాపురం)ఉపాధ్యక్షులు గా 1) దాసరి ఉమేష్(గుర్తూరు ) 2)సిరిపాటి విశాల్ (అమ్మాపురం) 3)దాసరోజు సంతోష్ (పోలేపల్లి) 4)వేల్పుగొండ రవితేజ (చీకటయపాలెం)ప్రధాన కార్యదర్శులుగా: 1) కొండా యాకన్న (వెంకటాపురం) 2) గుగులోత్ భాస్కర్ నాయక్ (కొమ్మనపల్లి)కార్యదర్శులు గా: 1) తాడిశెట్టి నవీన్ (పటేల్ గూడెం) 2)గొనె మహేష్ (కంఠయపాలెం) 3) రంగు కుమార్ (ఖానాపురం) 4) భూక్యా నరేందర్ (అమర్ సింగ్ తండా)కోశాధికారి గా: మేడి సామంత్(సోమారంతోపాటు మండల కార్యవర్గ సభ్యులుగా 34 మందిని కార్యవర్గ సభ్యులుగా నియమించడం జరిగింది.

# పెద్దమ్మ తల్లి గుడికి భారీగా విరాళం అందజేత



తొర్రూరు మే 23 (నిజం చెప్పుతాం) మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ మండలంలోని గుర్తురు గ్రామంలో గల స్థానిక ముదిరాజుల కులదైవమైన పెద్దమ్మ తల్లి గుడి నిర్మాణం కోసం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉమ్మగాని పద్మ- ఏల్లగౌడ్. దంపతులు 1లక్ష వేయ్యి 116ల రూపాయలను గుడికి విరాళంగా అందజేశారు.ఈ సందర్భంగా వారు తిరువూ 16పండుగలో పాల్గొని పెద్దమ్మ తల్లి విగ్రహానికి పాలాభిషేకం,పుష్పాభిషేకం చేసి,పూలమాలవేసి టెంకాయ కొట్టడం జరిగింది. తదనంతరం గ్రామంలోని ముదిరాజ్ కులస్తులంత కలిసి ఆదంపతులకు శాలువా కప్పి సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ముదిరాజ్ కులస్తులు సంయుక్తంగా పెద్దమ్మ తల్లి గుడి నిర్మాణానికి ముందుకు వచ్చి ఆర్థిక సాయం చేసిన ఉమ్మగాని పద్మ- ఎల్లగౌడ్ దంపతులకు మనస్ఫూర్తిగా అభినందనలు తెలియజేస్తున్నామని పేర్కొంటూ ఆ పుణ్య దంపతులకు మా కులదైవమైన పెద్దమ్మ తల్లి ఆశీస్సులు నిండుగా ఉండాలని కోరుతున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సహోద్యోగి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన ములుగు జిల్లా 108 ఉద్యోగులు



ఏటూరునాగారం(ములుగు) మే23 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో: సహోద్యోగి కుటుంబానికి ఆర్థిక సహాయంచేసిఆపద్బాంధవులుగా నిలిచిన ములుగు జిల్లా 108 ములుగు జిల్లా వెల్ఫేర్ అసోసియేషన్ఉద్యోగులు.ములుగు జిల్లా కేంద్రానికి చెందిన సీనియర్ అంబులెన్స్ డ్రైవర్ మార్కెండయ్యే కుమారుడు ఈ నెల14 వ తేదీనఅనారోగ్యంతో హైదరాబాద్ లోని ప్రయివేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస శ్వాస విడిచారు.లక్షల రూపాయలు అప్పు చేసి మరీ వైద్యం చేపించగా ఫలితం లేకుండాపోయింది. పేద కుటుంబం అప్పటికే అప్పులపాలైన తోటి ఉద్యోగి కుటుంబానికి ఏదైన సహాయం చెయ్యాలనే ఆలోచనతో ములుగు జిల్లా 108 ఉద్యోగ సంఘం సభ్యులు కొంత డబ్బుని పోగేసి దిశ దిన ఖర్మ రోజున ఉమ్మడి వరంగల్ జిల్లా 108,1021962 ప్రోగ్రాం మేనేజర్ మరిజ లక్ష్మణ్,రాష్ట్ర ఉద్యోగ సంఘ అధ్యక్షుడు బాలాజీ నాయక్ చేతుల మీదుగా 35000 రూపాయల ఆర్థిక సహాయం చేసి ఆ పేద కుటుంబానికి భరోసాగా నిలిచారు,ఆసరాగా ఆదుకున్నారు. ఆపదలో ఆదుకున్న తోటి ఉద్యోగులకు బాధిత కుటుంబ సభ్యులు కతజ్ఞతలుతెలిపారు.అనంతరం ఈ కార్యక్రమానికి ప్రాతినిధ్యం వహించిన సాయి రెడ్డి,రాజేష్ మాట్లాడుతూ జిల్లాలోని ఏ ఉద్యోగి కుటుంబంలో ఆపద వచ్చిన అందరి సమన్వయంతో ముందుకువచ్చి ఆదుకుందామనిఅన్నారుఆర్థిక సహాయం అందించిన వారిలో ములుగు జిల్లాలోని 108,102 ఉద్యోగులు పాల్గొన్నారు.

# జాతీయ ఎస్టీ కమిషన్ ఆదేశాల ప్రకారం న్యాయం చేయండి

**- బోడ రమేష్ నాయక్,లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు, మహబూబాబాద్.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మే 23, (నిజం చెప్తాం న్యూస్).మహబూబాబాద్ జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో అదనపు రెవిన్యూ కలెక్టర్ వీర బ్రహ్మ చారి నీ కలిసి జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ ఆదేశాల ఆదేశాల ప్రకారం గిరిజన ఎస్ టి లంబాడి భూక్య శ్రీను వారి కుటుంబాలకు న్యాయం చేయాలని కోరారు ఈ సందర్భంగా ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షుడు బోడ రమేష్ నాయక్ మాట్లాడుతూ, మహబూబాబాద్ మండలం శనిగపురం గ్రామ వీరారం తండా పదవ వార్డు మున్సిపాలిటీకి చెందిన భూక్య శ్రీను వారి కుటుంబ సభ్యులకు సంబంధించిన వారసత్వ భూములు సర్వేనెంబర్ 275 278 279 లలో వారికి ఉండబడిన దాదాపు 20 ఎకరాల భూమిని డాక్టర్ రెడ్డి ప్రమోద్ రెడ్డి వారి కుటుంబ సభ్యులు వారి బినామీలు కొంతమంది కబ్జా చేసుకొని ప్రమోద్ హెూమ్స్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ వంటి అక్రమ నిర్మాణాలు చేపడుచున్నాడు ఇట్టి విషయంలో జాతీయ ఎస్టీ కమిషన్ న్యూఢిల్లీ వారిని ఆశ్రయించగా జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జటోత్ హుసేన్ నాయక్ ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ యంత్రాంగం వారికి నోటీసు జారీ చేయగా మహబూబాబాద్ జిల్లా పోలీసు యంత్రాంగం డాక్టర్ జన్నపురెడ్డి ప్రమోద్ రెడ్డి మరియు వారి కుటుంబ సభ్యులు వారి కుటుంబ సభ్యుల వద్ద కొనుగోలు చేసిన డాక్యుమెంట్లను పూర్తిస్థాయిలో విచారణ చేపట్టగా ప్రమోద్ రెడ్డి ఫోర్జరీ లింకు డాక్యుమెంట్లతో భూములను కొనుగోలు చేసి తెల్ల పేపర్ పై గీతలు గీసుకొని అమాయక గిరిజన ప్రజలను అమ్ముకున్నాడని రోజు అయినందున అతనిపై మహబూబాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్లో రెండు క్రిమినల్ కేసులు నమోదు చేయబడింది అట్టి కేసుల వివరాలు తేదీ 21 3 2025 నా ఎఫ్ ఐ ఆర్ నెంబర్ 68/2025 మరియు తేదీ 21 5 2025 ఎఫ్ ఐ ఆర్ నెంబర్ 113 బై 2025 అదేవిధంగా జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు నాయక్ కలెక్టర్ కి కూడా నోటీసులు ఇచ్చి డాక్టర్ జనపరెడ్డి ప్రమోద్ రెడ్డికి హైకోర్టు ఆదేశాల ప్రకారం చేసిన ఎంజైమెంట్ సర్వే ప్రకారం అతను చూపించిన భూములకు సంబంధించిన భూమి కొనుగోలు డాక్యుమెంట్లను 1973,74 సంవత్సరం నుండి పూర్తి స్థాయిలో కొనుగోలు చేసిన డాక్యుమెంట్లను పరిశీలించాలి అదేవిధంగా ఈ భూ సమస్య పరిష్కారం అయ్యేంతవరకు సర్వే నెంబర్ 275 ,278, 279 లలో డాక్టర్ ప్రమోద్ రెడ్డి వారి అనుచరులు చేపడుతున్న అక్రమ నిర్మాణాలు అయినా ప్రమోద్ హెూమ్స్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ వంటి అక్రమ నిర్మాణాలను నిలుపుదల చేయాలని అదేవిధంగా వివాదంలో ఉన్న ఈ భూ సమస్య పరిష్కారం అయ్యేంతవరకు ఎటువంటి అమ్మకం కొనుగోలు వంటి ప్రక్రియలు చేపట్టకుండా చూడాలని ఈ ప్రక్రియ అంత నోటీసు ముట్టిన 30 రోజులలో పూర్తిస్థాయిలో వివరణ ఇచ్చి భూక్య శ్రీను కుటుంబ సభ్యులకు న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్ కి ఆర్డర్ రూపంలో ఆదేశాలు జారీ చేశారు. కనుక జిల్లా కలెక్టర్ రెవెన్యూ విభాగం మరియు మున్సిపాలిటీ విభాగం వారు ఇకనైనా స్పందించి లంచాలకు కక్కుర్తి పడకుండా దారులు వేసే బిస్కెట్లకు ఆశపడకుండా నిజాయితీగా ప్రమోద్ రెడ్డి కొనుగోలుచేసినడాక్యుమెంట్లను పూర్తిస్థాయిలో పరిశీలన చేసిన తర్వాతనే మిగులు భూమి ఏమైనా ఉంటే భూక్య శీను మరియు వారి కుటుంబ సభ్యులకు న్యాయం జరిగే విధంగా చూడాలని కోరారు ప్రమోద్ రెడ్డి భూ బాధితులకు హెచ్చరికప్రమోద్ రెడ్డి వారి కుటుంబ సభ్యుల వద్ద కొనుగోలు చేసుకున్న భూపాదితులకు తెలియజేసే విషయం ఏమనగా ఇకనైనా గ్రహించండి నిద్రావస్థలో ఉన్న ప్రమోద్ రెడ్డి భూ బాధితులు మేల్కొనండి ప్రమోద్ రెడ్డి కబ్జా చేసుకుని సర్వే నంబర్లు సరిగ్గా కూర్చొని ఎటువంటి నాలా కన్వర్షన్ ఎటువంటి




లేఅవుట్ లేని భూములలో తెల్ల పేపర్ల పైన గీతలు గీచి ప్లాట్లు చేసుకుని అమ్ముకున్నాడు అదేవిధంగా సర్వేనెంబర్ 279లో ఎటువంటి గృహ నిర్మాణ అనుమతులు లేకుండా దాదాపుగా 60 ఇండ్లు ప్రమోద్ హెూమ్స్ అనే బూటకపు హెూమ్స్ పేరుతో అక్రమ నిర్మాణాలు నిర్మిస్తున్నాడు అదేవిధంగా కబ్జా చేసుకున్న భూములలో ఢిల్లీ పబ్లిక్ స్కూల్ నిర్మాణం చేసుకొని అమాయక అవగాహన లేని మహబూబాబాద్ ప్రజలను మోసగిస్తున్నాడు భవిష్యత్తులో న్యాయపరంగా చట్టానికి లోబడి ప్రమోద్ రెడ్డి కబ్జా చేసుకున్న ప్రమోద్ హెూమ్స్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ నిర్మిస్తున్న భూములను స్వాధీన పరుచుకుంటామని తెలియజేస్తున్నాం ఇకనైనా మేల్కొని తమకు ప్రమోద్ రెడ్డి విక్రయించిన భూములు గాని ప్రమోద్ హెూమ్స్ లో ఉన్నటువంటి విల్లాస్ గాని ఏ సర్వే నెంబర్లు ఉంది వాటికి సంబంధించిన లింకు డాక్యుమెంట్లు ఏమున్నాయి అనే డాక్యుమెంట్లను ప్రమోద్ రెడ్డి దగ్గర తీసుకొని సంబంధిత లీగల్ అడ్వైజర్లతో పరిశీలన చేయించి ముందుకెళ్లాలని హెచ్చరిస్తున్నాం లేనియెడల రాబోయే రోజులలో అన్యాయానికి గురికాక తప్పదు అనితెలియజేస్తున్నాం ఈ కార్యక్రమంలో భూ బాధితులు భూక్య శ్రీను నాయక్ మాజీ 10వ వార్డు సభ్యులు భూక్య రవీందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఒంటిగంట వరకు కూడా ఆఫీసుకు రాని ఉద్యోగులు

**- మహబూబాబాద్ కలెక్టరేట్ లోని వివిధ శాఖలకు చెందిన ఉద్యోగులు మధ్యాహ్నం ఒంటిగంట వరకు సంబంధిత ఆఫీసుల్లోకి రాని వైనం.**
**- వరంగల్ ఖమ్మం నుండి వచ్చే ఉద్యోగులు ట్రైన్లు ఆలస్యంగా వస్తే వీరు కూడా ఆఫీసులకు ఆలస్యంగా వస్తారు.**
**- మధ్యాహ్నం 12బిఒంటిగంట ప్రాంతంలో మహబూబాబాద్ కు ఈ ట్రైన్లు వస్తే అప్పుడు ఉద్యోగులు కలెక్టరేట్లోని తమ తమ కార్యాలయాలకు వెళ్లి అటెండెన్స్ రిజిస్టర్ లో సంతకాలు చేస్తారు.**
**- ఒంటిగంట నుండి రెండున్నర వరకు లంచ్ టైం ఇక మూడు గంటలకు వీళ్ళు తమ తమ కుర్చీల్లో కూర్చొని కునుకు తీయడం తప్ప ప్రజా సమస్యల ఫైల్లను ఏం పరిష్కరిస్తారు.**
**- మళ్లీ నాలుగు గంటలకు రైల్వే స్టేషన్ కు జంపు, ఎందుకంటే ఆ టైంలో కృష్ణ ఎక్స్ప్రెస్. గోల్కొండ ఎక్స్ప్రెస్. ఉంటాయి కాబట్టి.**
**- ఈ విధంగా నెలలో కనీసం పది రోజులు అయినా ట్రైన్లు లేటు రావడం ఈ ఉద్యోగులు ఒంటిగంట ప్రాంతంలో తమ కార్యాలయాలకు చేరుకోవడం పరిపాటి అయింది.**
**- లక్షలాది రూపాయలు ప్రతినెల జీతాలు తీసుకునే ఈ ఉద్యోగులు ప్రజలకు ఎంతవరకు న్యాయం చేస్తున్నారు?.**
**- ప్రభుత్వం, జిల్లా ఉన్నతాధికారులు, పత్రికలు ఎంత రాసిన ఈ ఉద్యోగుల అప్ అండ్ డౌన్ మారద్దా?.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మే 23,( నిజం చెప్తాం న్యూస్)మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్ సముదాయంలోని వివిధ కార్యాలయాలలోని ఉద్యోగస్తులు ప్రతిరోజు అప్ అండ్ డౌన్ చేయడం వలన ట్రైన్స్ లేటుగా వస్తే ఈ ఉద్యోగస్తులు తమ కార్యాలయాలకు చేరేవరకు ఒంటిగంట అవుతుంది. ఈలోపు లంచ్ బ్రేక్, వీలైతే కుర్చీలో కూర్చొని ఒక కునుకు తీయడం, సాయంత్రం నాలుగు కాగానే ఉరుకు పరుగుల మీద రైల్వే స్టేషన్ కు చేరుతారు. ఈ ఉద్యోగులు అప్ అండ్ డౌన్ చేయడం వల్ల ట్రైన్స్ లేట్ గా రావడం వల్ల ఒంటిగంటకు కార్యాలయాల్లో చేరి రిజిస్టర్లో సంతకం చేసి ప్రతినెల లక్షలాది రూపాయల జీతం తీసుకుంటూ ప్రజలకు మీరు చేస్తున్న సేవ ఏమిటి? మీరు తీసుకునే జీతానికి న్యాయం చేస్తున్నారా?. మీ గుండెల పై చేయి వేసుకొని ఆలోచించుకోండి. ఒక అడవిలో ఒక సింహం తోటి జంతువులను ఎందుకు భయపెట్టాలని వాటి జోలికి వెళ్లకుండా



తన పని తను చేసుకుంటూ వెళుతుంటే ఆ సింహం యొక్క అలుసును కనిపెట్టి ఒక చిట్టి ఎలుక సింహం ముందు కుప్పిగంతులు వేసేది అలా ఉంది మహబూబాబాద్ కలెక్టరేట్ పరిస్థితి. జిల్లా పాలనాధికారి మంచివారైతే కిందిస్థాయి ఉద్యోగులు తమ ఇష్టం వచ్చినట్లు ప్రవర్తిస్తారు. ఇకనైనా అప్ అండ్ డౌన్ చేసే ఉద్యోగుల గురించి జిల్లా పాలనాధి కారి కొద్దిపాటి శ్రద్ధ పెడితే పరిస్థితులు చక్కబడటమే కాక, ప్రజా సమస్యలు ఎక్కువ మొత్తంలో పరిష్కరించబడతాయి. మరి జిల్లా పాలనాధికారి ఏం చేస్తారో వేచి చూద్దాం.

# పాఠశాల స్థాయి నుండి విద్య అబ్యాసంతోపాటు డ్రగ్స్ మహమ్మారిపై విద్యార్థిని విద్యార్థులకు అవగాహన పెంపొందించాలి

**- ఏటూరు నాగారం సిఐ అనుముల శ్రీనివాస్,ఎస్సై తాజుద్దీన్**

ఏటూరు నాగారం నిజం న్యూస్ మే 23: పాఠశాల స్థాయి నుండి విద్య అబ్యాసంతోపాటు డ్రగ్స్ మహమ్మారిపై విద్యార్థిని విద్యార్థులకు అవగాహన పెంపొందించాలినీ. ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్ ఐపీఎస్ ఆదేశాల మేరకు ఏటూరు నాగారం సిఐ అనుముల శ్రీనివాస్,ఎస్సై తాజుద్దీన్ . ఆధ్వర్యంలో డ్రగ్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.మండల కేంద్రంలో నీ ఏటూరు నాగారం స్థానిక జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో శుక్రవారం ఎంఈఓ కొయ్యడ మల్లయ్య అధ్యక్షతన ఉపాధ్యాయులకు డిజిటల్ ప్రొజెక్టర్ ద్వారా యువత డ్రగ్స్ మహమ్మారికి బానిసలై మత్తులో తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవడం జరుగుతుందని. డ్రగ్స్ కు యువత విద్యార్థులు ఏ విధంగా బానిసలై మత్తుతో తమ జీవితం చిత్తు చేసుకుంటూన్న దానిపై డిజిటల్ ప్రొజెక్టర్ ద్వారా పోలీస్ శాఖ వారు ఉపాధ్యాయులకు స్పష్టంగా వివరించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డ్రగ్స్ మహమ్మారిని తరిమి కొట్టడంలో ప్రతి ఒక్కరు భాగస్వాములవుతూ యువతను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. పాఠశాల పునర్ ప్రారంభం నుండి విద్యార్థి దశ నుండి విద్యాభ్యాసంతో పాటు కొంత సమయం దొరికినప్పుడల్లా తరగతి గదిలో ఉపాధ్యాయులు విద్యార్థులకు డ్రగ్స్ పై అవగాహన కల్పించడం ద్వారా నేటి బాలలే రేపటి పౌరులుగా విద్యార్థుల భవిష్యత్తును తీర్చుదిద్దే వారు గురువులు తల్లిదండ్రుల తర్వాత ప్రత్యేకమైన గౌరవం స్థానం గురువుకే దక్కుతుంది. తరగతి గదిలో ఉపాధ్యాయులు చెప్పే విద్యాభ్యాసం విద్యార్థుల మెదడులో నాటుకొని పోతాయి కాబట్టి డ్రగ్స్ పై అవగాహన కల్పించడం ద్వారా డ్రగ్స్ మహమ్మారిని తరిమికొట్టిన వారవుతామని విద్యార్థులు యువత భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని తరగతి




గదిలో అవగాహన కల్పించే విధంగా ప్రతి ఒక్కరూ ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు.
ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారీ. ప్రైమరీ ఉపాధ్యాయులు. తదితరులు పాల్గొన్నారు.

# మైనారిటీ గురుకుల ప్రవేశ అడ్మిషన్ల పోస్టర్ ఆవిష్కరణ

జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) మే 23: భూపాలపల్లి జిల్లా మైనార్టీ గురుకులలో స్కూల్ మరియు కాలేజీ ప్రవేశానికి అడ్మిషన్లకు సంబంధించిన పోస్టర్ను జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి మాచర్ల వెంకటేశ్వర్లు శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని తన చాంబర్లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి మాట్లాడుతూ మైనార్టీ గురుకులాల్లో ఐదవ తరగతి మరియు ఇంటర్లో ప్రవేశానికి మైనార్టీ విద్యార్థుల దరఖాస్తుల ప్రక్రియను ప్రారంభించినట్లు తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ భూపాలపల్లి జిల్లా స్కూల్ అండ్ కాలేజ్ ప్రిన్సిపాల్ ఆంద్రాస రవి పాల్గొన్నారు.



# తొర్రూరు మున్సిపాలిటీకి కొత్త జెసిబి రెండు స్వచ్ఛ ఆటోస్ వాటర్ ట్యాంకర్.



మున్సిపల్ కమిషనర్ శాంతికుమార్తొర్రూరు మే 23(నిజం చెప్పుతాం)మున్సిపాలిటీకి కొత్త జెసిబి రెండు స్వచ్ఛ ఆటోస్ వాటర్ ట్యాంకర్ కొనుగోలు చేసినట్లు మున్సిపల్ కమిషనర్ శాంతికుమార్ అన్నారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఫిఫ్టీన్ ఫైనాన్స్ నిధులతో నూతన జెసిబిని రెండు స్వచ్ఛ ఆటోస్ ఒక వాటర్ ట్యాంకర్ స్పెషల్ ఆఫీసర్ మరియు అడిషనల్ కలెక్టర్ లెనిన్ వత్సల్ టోపో ఆమోదం పొందిన తర్వాతనే జెసిబి స్వచ్ ఆటోస్ వాటర్ ట్యాంకర్ కొనుగోలు చేసినట్లు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జంగిల్ కటింగ్ పైప్లైన్ల లీకేజీలు మరియు డంపింగ్ యార్డ్ నిర్వహణకు కచ్చా డ్రైన్ మరియు నూతన పైపులైన్ నిర్వహణకు ఉపయోగపడుతుందని జెసిబి ని కొనుగోలు చేసినట్లు తెలిపారు. వీటిని సిడిఎం ఏ అప్రూవల్ పొందిన హాకా నుండి కొనుగోలు చేయడం జరిగిందని అన్నారు. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి చేతుల మీదుగా వీటిని ప్రారంభించనున్నట్లు తెలిపారు ప్రతి ఒక్కరూ మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలని అన్నారు. రానున్న రోజుల్లో మున్సిపాలిటీని మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ రంజిత్. మేనేజర్ కట్ట స్వామి. హెల్త్ అసిస్టెంట్ రాజు. సీనియర్ అసిస్టెంట్ రాజయ్య. పట్టాభి కనకరాజు. సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దోమలు ప్రబలకుండా ప్రతి శుక్రవారం డ్రైడే






**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మే 23 (నిజం చెపుతాం)శుక్రవారం ఉదయం వనపర్తి పట్టణంలోని నాగవరం 5,10వ వార్డులో మున్సిపల్, వైద్య ఆరోగ్య శాఖ ద్వారా నిర్వహించిన డ్రై డే - ఫ్రైడే కార్యక్రమాలను పరిశీలించారు.వర్షపు నీరు కొబ్బరి చిప్పలు, పాత టైర్లు, పడేసిన సీసా మూతలలో నిలిచిన నీటిలో డెంగ్యూ దోమలు గుడ్లు పెట్టీ పెరుగుతాయని అందువల్ల ఇళ్ల పై కప్పు, పరిసరాల్లో ఎక్కడా నిలువ నీరు ఉండకుండా పాటు శుక్రవారం ప్రజలు వారి ఇళ్లలో నీరు పారబోసే విధంగా అవగాహన కల్పించాలని సూచించారు.ఇళ్లల్లో ఎవరికైనా జ్వరం, జలుబు, గొంతునొప్పి వంటి అనారోగ్య లక్షణాలు కనిపిస్తే వైద్య ఆరోగ్య పరీక్షలు చేయించాలని ఆశా కార్యకర్తలకు సూచించారు.మరో వారం రోజుల్లో వర్షాకాలం ప్రారంభం అవుతుందని, దోమల వల్ల వచ్చే వ్యాధుల పై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు.డెంగీ, మలేరియా, చికెన్ గునియా వంటి ప్రాణాంతక వ్యాధులు దోమల వల్ల వస్తుందని అందువల్ల దోమల నివారణకై ప్రత్యేక చర్యలు చేపట్టాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు.కలెక్టర్ స్వయంగా ఇల్లిల్లు తిరుగుతూ పారిశుధ్యాన్ని పరిశీలించారు.దోమల నివారకు తీసుకోవాల్సిన చర్యల పై ఆశా కార్యకర్తలు అవగాహన కల్పించారా అని ఆరా తీశారు.మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి శ్రీనివాస్, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సాయినాథ్ రెడ్డి డాక్టర్ పరిమళ ఆశ వర్కర్లు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# ఉపాధ్యాయులు రాజ్యాంగ చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండాలి







**- వనపర్తి జిల్లా ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి, జి.కలర్చన**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మే 23 (నిజం చెపుతాం)రాబోయే ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం మే 31 ను పురస్కరించుకొని వనపర్తి జిల్లా ఉర్దూ మీడియం పాఠశాల నందు వేసవి కాల బోధన అభ్యసన నైపుణ్య శిక్షణ పొందుతున్న ఉపాధ్యాయుల కార్యక్రమం లో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన అవగాహన సదస్సు జరిగింది, ఈ సదస్సులో ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి జి.కలర్చన ముఖ్య అతిథిగా హాజరయ్యి మాట్లాడారు, ఉపాధ్యాయులు జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆవిర్భావం, ఈ సంస్థ నందు పొందే ప్రయోజనాలు తెలియపరుస్తూ బాల్య వివాహాల ను అరికట్టాలని బాల్య వివాహాల నిరోధక చట్టం గూర్చి, లైంగిక వేధింపుల పోక్సోచట్టం2012 , మానవ అక్రమ రవాణా చట్టం, మరియు, మహిళ లు పని ప్రదేశాల్లో లైంగిక వేధింపులకు గాను పోష్ యాక్ట్ 2013, డ్రగ్స్,మత్తు పదార్థాలు, వీటన్నిటి పట్ల అవగాహన కల్గి సమాజం లో విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దే పాత్ర లో ఉపాధ్యాయులు కీలకం అని తెలిపారు. మే31 తేదీన జరుపబోయే పొగాకు వ్యతిరేక దినోత్సవం అవగాహన ప్రతిజ్ఞ ను విధి గా పాటించడం జరిగింది, అదే విధంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కల్పిస్తున్న ఎటువంటి ఫీజు చెల్లించకుండా ఉచిత న్యాయ సహాయం పొందాలని టోల్ ఫ్రీ నెంబర్ 15100 కు సంప్రదించాలని కోరారు,కార్యక్రమం లో భాగంగా డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ జి.ఉత్తరయ్య నిర్వాహకులు ప్రధానోపాధ్యాయుడు ప్రతాప్ రెడ్డి, సైన్స్ ఉపాధ్యాయులు జి. సుదర్శన్ రావు,పారా లీగల్ వాలంటీర్లు బంకల రవీందర్,సురేష్ , దయాకర్,వెంకటేష్ మరియు ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మిల్లుకు వచ్చిన వడ్లు త్వరగా దించుకొని లారీలు తిరిగి పంపించాలి

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మే 23 (నిజం చెపుతాం)శుక్రవారం మధ్యాహ్నం ఐ.డి. ఓ.సి సమావేశ మందిరంలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్, రైస్ మిల్లర్స్ యజమానులతో వరి కొనుగోలు పై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ వివరిస్తూ కొనుగోలు కేంద్రాల నుండి తూకం చేసి లారీల్లో పాటించిన వడ్లను మిల్లర్లు తాలు ఉంది, దొడ్డు రకం దించుకోము అని కారణాలతో ఆలస్యం చేయడం వల్ల లారీలు ఎక్కడికక్కడ ఆగిపోతున్నాయనీ తద్వారా రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇప్పటికే వర్షాలు పడి వడ్లు మొలకెత్తిన సందర్భాలు చూస్తున్నామని అందువల్ల లారీలు మిల్లుల వద్ద ఆపుకోవడానికి వీలు లేదని హెచ్చరించారు. దొడ్డు రకం వడ్లు దించుకోము అనడానికి వీలు లేదని 60:40 శాతం సన్న రకం దొడ్డు రకం వడ్లు దించుకోవాల్సిందే అని కరాఖండిగా చెప్పారు.గత సంవత్సరం రబీ సీజన్ లో 90 వేల మెట్రిక్ టన్నుల వడ్లు కొనుగోలు చేస్తే ఈసారి మూడింతలు అధికంగా వడ్లు ఉత్పత్తి అయినట్లు తెలిపారు.ఇప్పటి వరకు ఈ సీజన్ లో 2.10 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని ఇంకా మరో 60 వేల మెట్రిక్ టన్నుల వడ్లు కొనుగోలు చేయాల్సి ఉందన్నారు. అందువల్ల రైస్ మిల్లర్లు సహకరించాలని, రైతులు ఇబ్బంది పడే విధంగా వేయవద్దన్నారు.అదేవిధంగా ఇంకా కొంత మంది మిల్లర్లు బ్యాంక్ గ్యారంటీలు ఇవ్వలేదని, వెంటనే బ్యాంక్ గ్యారంటీలు ఇవ్వాలని ఆదేశించారు. బ్యాంక్ గ్యారంటీ ఇవ్వని మిల్లర్లకు నోటీసులు జారి చేయాలని డి.యం ను ఆదేశించారు.అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు,సివిల్ సప్లై అధికారి విశ్వనాథ్, డి.యం. సివిల్ సప్లై జగన్మోహన్, రైస్ మిల్లర్ అసోసియేషన్ సభ్యులు, మిల్లు యజమానులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక అధికారులు కొనుగోళ్ల కేంద్రాల తనిఖీలు నిర్వహించాలి





**- రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలి**

**- ధాన్యం కొనుగోళ్ల జిల్లా లక్ష్యం పూర్తి చేయుటకు అధికారులు కృషి చేయాలి.**

**జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మే 23, (నిజం చెప్తా%శీ% న్యూస్)ప్రత్యేక అధికారులు కొనుగోళ్ల కేంద్రాల తనిఖీలు నిర్వహించి, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని, ధాన్యం కొనుగోళ్ల జిల్లా లక్ష్యం పూర్తి చేయుటకు అధికారులు కృషి చేయాలన్నారు, జిల్లా కలెక్టర్ శుక్రవారం సిరోలు, కురవి, మహబూబాబాద్ మండలం కొత్తూరు, అయ్యగారి పల్లి, నేరెడ, కురవి, మాదాపురం, గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు, ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సంబంధిత కేంద్రాలలో ఇప్పటివరకు వచ్చిన దాన్యం, ఇంకా రావాల్సిన దాన్యం, మిల్లులకు తరలించిన వివరాల నమోదు రిజిస్టర్ ను పరిశీలించారు, కొనుగోళ్లు చేసిన ధాన్యాన్ని వెంట వెంటనే మిల్లులకు తరలించాలని రవాణా చేయు సందర్భంలో ఎలాంటి ఇబ్బందులు ఏర్పడిన సంబంధిత సెంటర్ నిర్వాహకులపై శాఖపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు, ప్రస్తుత వాతావరణ పరిస్థితుల దృశ్య వర్షాలు పడే అవకాశం ఉందని అందుకు తగిన ఏర్పాట్లను సెంటర్ నిర్వాహకులు రైతులకు కల్పించాలని, రైతును కూడా అప్రమత్తంగా ఉండాలని ఆయన కోరారు, గన్ని సంచులు, టార్పాలిన్సు, తదితర సౌకర్యాలను అందుబాటులోఉంచుకోవాలని తెలిపారు, జిల్లా వ్యాప్తంగా రైతులకుఎల్ ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలని, అన్లోడ్ చేసిన లారీలను అవసరం ఉన్న చోటకు వెంట వెంటనే పంపాలని తద్వారా ఎక్కడ రైతులు ఇబ్బంది పడకుండా ఉంటారని సూచించారు, హమాలీలను సిద్ధంగా ఉంచుకోవాలనీ, లారీ కాంట్రాక్టర్స్, రైస్ మిల్లర్లు, సెంటర్ నిర్వాహకులు సంబంధిత క్లస్టర్ సిబ్బంది, అందరూ సమన్వయంతో ఉండాలన్నారు,ప్రత్యేక అధికారులు వారికి కేటాయించిన ప్రదేశాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాల తనిఖీ సందర్శనలు చేసి%ఎ% ఎలాంటి జాప్యం లేకుండా వారం రోజుల లోపు జిల్లాలోని ధాన్యం కొనుగోల లక్ష్యం చేరుకోవాలని ఆయన తెలిపారు,కొనుగోలు చేసిన ధాన్యముకు సంబంధించి రైతు వివరాలను ఆన్లైన్లో నమోదు చేసి వారికి డబ్బులు వెంటనే పడే విధంగా వ్యవసాయ శాఖ సంబంధిత సిబ్బంది చర్యలు తీసుకోవాలని సూచించారు,ఈ పర్యటనలో కలెక్టర్ వెంట జిల్లా సహకార శాఖ అధికారి వెంకటేశ్వర్లు, తహసిల్దార్లు, విజయ, రాజేశ్వరరావు, పున్నం చందర్, తదితరులు ఉన్నారు.

# వైద్యులు ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటులో ఉండాలి






**- జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మే 23 (నిజం చెపుతాం)శుక్రవారం ప్రభుత్వాసుపత్రిని సందర్శించిన జిల్లా కలెక్టర్ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ ఆసుపత్రి సూపర్డెంట్లు, డిపార్ట్మెంట్ ఆఫ్ హెడ్స్ లతో సమీక్ష నిర్వహించారు.ప్రభుత్వాసుపత్రిలో డిపార్ట్మెంట్ ఆఫ్ హెడ్ లు అందుబాటులో లేకపోతే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించలేమనే విషయాన్ని గుర్తించాలని అన్నారు.ఇకనుండి బయోమెట్రిక్ తో పాటు మ్యానువల్ హాజరు రిజిస్టర్ ప్రతినెల తన వద్దకు పంపించాలని ఆదేశించారు. అనంతరం కలెక్టర్ ప్రభుత్వ ఆసుపత్రి, మాత శిశు సంరక్షణ ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. వైద్య శాఖలో కొత్తగా నియామకం జరిగిన తర్వాత ఎంతమంది వైద్య సిబ్బంది హాజరయ్యారు అనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. వైద్యులు ప్రత్యేక చొరవ తీసుకొని ఆసుపత్రికి వచ్చే పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని కోరారు రేడియాలజిస్టులు అందుబాటులో వచ్చినందున గర్భిణీలకు టిఫా స్కానింగ్ కచ్చితంగా నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆసుపత్రులలో మౌళిక సదుపాయాలపై చర్చిస్తూ రోగులకు అవసరందిన వీల్ చైర్ లు, కూర్చోడానికి బెంచిలు మరిన్ని కొనుగోలు చేసే విధంగా ప్రతిపాదనలు ఇవ్వాలని సూచించారు.ప్రతినెల 400 ప్రసవాలు ప్రభుత్వ ఆసుపత్రిలో జరిగే విధంగా చూడాలని సూచించారు.ప్రభుత్వ ఆసుపత్రిలో కంటి వైద్యం పై చర్చిస్తూ ఆపరేషన్ థియేటర్ అందుబాటులోకి వచ్చినందున జిల్లాలో కంటి పొరలతో ఇబ్బందులు పడుతున్న వారికి శస్త్ర చికిత్సల ద్వారా వైద్యం చేయాలని ఆదేశించారు. ఈ విషయమై ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా ప్రచారం కల్పించాలని తెలిపారు.జిల్లాలో చెవి, ముక్కు, గొంతు నొప్పి వ్యాధులతో బాధ పడే వారికి మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వ ఆసుపత్రిలో ఈ ఎన్ టి ఆపరేషన్ థియేటర్ ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని టి ఎస్ ఎం ఐ డి సి ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.అదేవిధంగా మాత శిశు వైద్య కేంద్రం వద్ద నిర్మిస్తున్న క్రిటికల్ కేర్ యూనిట్ ను సాధ్యమైనంతవరకు త్వరగా పూర్తిచేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని ఆదేశించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలోని వివిధ వార్డులను సందర్శించి రోగులతో వైద్య సేవల పై వివరాలు తెలుసుకున్నారు.మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ కిరణ్మయి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి ప్రభుత్వాసుపత్రి సూపర్డెంట్ రంగారావు డిపార్ట్మెంటల్ హెడ్స్ తదితరులు పాల్గొన్నారు.

# స్క్రీనింగ్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి





**- అదనపు కలెక్టర్ రెవెన్యూ జి.వెంకటేశ్వర్లు**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మే 23 (నిజం చెపుతాం)గ్రామ పరిపాలన అధికారులను నియమించి భూ భారతి చట్టాన్ని బలోపేతం చేసేందుకు ఇంతకు ముందు ప్రభుత్వం వివిధ శాఖలలో పునర్నియామకం చేసిన వి.ఆర్. ఒ లు, డిగ్రీ ఉత్తీర్ణత పొందిన వి.ఆర్.ఎ ల నుండి ఆసక్తి ఉన్న వారికి స్క్రీనింగ్ పరీక్ష నిర్వహించి గ్రామ పరిపాలన అధికారులుగా నియమించనున్నారు. ఈ నేపథ్యంలో వనపర్తి జిల్లా నుండి 97 మంది వి.ఆర్. ఒ లు, వి.ఆర్. ఎ లు దరఖాస్తు చేసుకోగా వారికి మే 25న ఆదివారం వ్రాత పరీక్ష నిర్వహించనున్నారు. జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల లో ఉదయం 10.30 నుండి మధ్యాహ్నం 1.30 వరకు నిర్వహించే పరీక్షకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు పరీక్షా కేంద్రంలో అన్ని మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని నిరంతర విద్యుత్ సదుపాయం ఉండాలని ఆదేశించారు. పరీక్షలు రాసే అభ్యర్థులు ఎలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులు వెంట తీసుకురావడానికి వీలులేదని సూచించారు. అభ్యర్థులు ఉదయం 9:30 నుంచి 10 గంటల వరకు పరీక్షా కేంద్రంలో అనుమతించడం జరుగుతుందని 10 గంటల తర్వాత ఒక్క నిమిషం ఆలస్యమైన లోపలికి అనుమతి లేదని తెలియజేశారు. టీజీపీఎస్సీ ద్వారా నిర్వహించే పోటీ పరీక్షలకు ఏ విధమైన నియమ నిబంధనలు ఉంటాయో అవే నిబంధన ప్రకారం వీఆర్వో వీఆర్ఏలకు రాత పరీక్ష నిర్వహించడం జరుగుతుందన్నారు. పోలీస్ శాఖ ద్వారా తగిన బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో డిఎస్పి ఉమామహేశ్వర రావు, ఎ . ఒ భాను ప్రకాశ్, స్థానిక తహసిల్దార్ రమేష్ రెడ్డి, పరీక్ష కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ , మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ కాంప్లెక్స్లో తనిఖీలు...





కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో( రామరాజు)మే 23:- ప్రభుత్వ ఆదేశం ప్రకారం కాకినాడ ఆర్టీసీ బస్ స్టేషన్, కాంప్లెక్స్లో ప్రయాణికులకు సౌకర్యాలు మెరుగు పరచు నిమిత్తం శుక్రవారం కాకినాడ జిల్లా ప్రజా రవాణా అధికారి ఎం శ్రీనివాసరావు క్యాంటీన్, కార్గో సెక్షన్, స్టాల్స్, టాయిలెట్లను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా క్యాంటీన్లో అల్పాహారాన్ని భుజిస్తున్న వినియోగదారులను ఆయన ఆ నాణ్యతపై అడిగి తెలుసుకున్నారు. అలాగే కార్గో సెక్షన్లో వినియోగదారులను స్వయంగా అడిగి వారికున్న ఇబ్బందులను తెలుసుకున్నారు. స్టాల్స్ అన్నిటిలో ఎమ్మార్పీ రేట్లకే అమ్మబడును అన్న బోర్డు ఉంచి నిబంధనలు కచ్చితంగా పాటించాలని దుకాణయాజమానులకు సూచించారు . ప్రయాణికులకు అందించే సేవల మెరుగుదలపై బస్ స్టేషన్ మేనేజర్ ఎంయువి మనోహర్ తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట అసిస్టెంట్ మేనేజర్ టి బాలకృష్ణ, డిపిటిఓ ఆఫీస్ అసిస్టెంట్ మేనేజర్ ఎస్కేఎం బాషా, పిఆర్ఓసిహెచ్ వెంకట్ రాజు ఆఫీసు సిబ్బంది పాల్గొన్నారు.

# కంచి విశ్వవిద్యాలయంలో జూన్ 8 స్పాట్ కౌన్సిలింగ్...



కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు)మే 23:- కంచి కామకోటి పీఠం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ చంద్రశేఖరేంద్ర సరస్వతి విశ్వ మహా విద్యాలయం లో ప్రవేశానికి జూన్ 8న స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నట్లు కంచి పీఠ ప్రతినిధి వేద పురోహితులు ఆకెళ్ళ మురళీకృష్ణ శర్మ ఒక ప్రకటనలో తెలిపారు .ఈ విద్యా సంవత్సరంలో ప్రవేశానికి విద్యార్థుల నుండి అడ్మిషన్లు ఆహ్వానిస్తూ జూన్ 8న కాకినాడ విద్యుత్ నగర్ లోని చల్లా ఫంక్షన్ హాల్ లో స్పాట్ కౌన్సిలింగ్ విధానాన్ని యూనివర్సిటీ అధికారులు నిర్వహిస్తున్నారని ఆయన వివరించారు. బి ఈ ,సివిల్ ,సి ఎస్ సి ,ఈ సి ఈ ,ఈ ఈ ఈ మరియు మెకానికల్ ఇంజనీర్ లో స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహిస్తారని ఇతర విద్యా విషయాలు యూనివర్సిటీ అధికారుల నుండి అడిగి తెలుసుకోవచ్చని మురళీకృష్ణ వివరించారు. విద్యానంతరం జాతీయ సంస్థలలో ఎక్సలెంట్ ప్లేస్మెంట్ అవకాశం ఉందని, విద్యార్థులకు స్కాలర్షిప్ సదుపాయం కూడా కలదు అన్నారు జూన్ 8న జరిగే స్పాట్ కౌన్సిలింగ్ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా విద్యార్థుల పేరెంట్స్ ను ఆయన కోరారు

# సాయుధ పోరాటాలకు చోటు లేదు

**-బిజెపి మీడియా కన్వీనర్ ఘంటా**



మచిలీపట్నం,మే 23,నిజం న్యూస్, కృష్ణా జిల్లా బ్యూరో.సమాజంలో హింసాయుత పోరాటాలకు,సాయుధ పోరాటాలకు చోటు లేదనీ,వీటికి కొందరు పరోక్షంగా మద్దతు ప్రకటిస్తున్నారని భారతీయ జనతా పార్టీ కృష్ణా జిల్లా మీడియా కన్వీనర్ ఘంటా సతీష్ కుమార్ విమర్శించారు. మావోయిస్టులకు మద్దతుగా కమ్యూనిస్టు నాయకులు మాట్లాడుతున్నారని ఆరోపించారు.ఇటీవల భారత దేశంలో వివిధ రాష్ట్రాల్లో చోటు చేసుకున్న ఎన్ కౌంటర్ లలో భారీ సంఖ్యలో మావోయిస్టులు మరణించారని,ఐతే వీరి మరణాలపై కొందరు మావోయిస్టులు,వీరి సానుభూతి పరులు విచిత్రమైన ప్రకటనలు చేస్తున్నారని ధ్వజమెత్తారు.ఎన్ కౌంటర్ లను కొందరు కమ్యూనిస్టు నాయకులు ఖండించడం సిగ్గు చేటని ఆగ్రహం వ్యక్తం చేశారు. నక్సలైట్లను, మావాయిస్టు లను అరెస్టు చేయకుండా ,ఎందుకు ఎన్ కౌంటర్లు చేస్తున్నారని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను ప్రశ్నించటం ఏమిటని ప్రశ్నించారు.ఇటీ వల మావోయిస్టు అగ్రనేత కేశవరావు పోలీసుల కాల్పుల్లో మరణించారని,దీనికి కూడా వింత భాష్యం చెపుతున్నారని మండి పడ్డారు.పోలీసులకు ముందస్తు సమాచారం వున్నప్పుడు ఆయనను అరెస్టు చేయకుండా,ఎందుకు ఎన్ కౌంటర్ చేశారని కేంద్రాన్ని నిలదీయటం సిగ్గు చేటని ధ్వజ మెత్తారు.వీరి ఉద్దేశం చూస్తుంటే ప్రజా సంక్షేమం కంటే కూడా, నక్స లైట్లు, మావోయిస్టు ల సంక్షేమమే ఎక్కువగా కన పడుతోందనీ ఆగ్రహం వ్యక్తం చేసారు.మరి మావోయిస్టుల చేతుల్లో మరణించిన పోలీసులు,సామాన్య మైన ప్రజలు,ప్రజా ప్రతినిధుల ప్రాణాలు లెక్కలేదా అని నిలదీశారు.హక్కులు గురించి మాట్లాడే వారికి,భాధ్యతలు గురించి కూడా తెలుసుండాలని,సమాజంలో శాంతికి తప్పితే హింసాయుత పోరాటాలకు,సాయుధ పోరాటాలకు చోటు లేదని స్పష్టం చేశారు.ప్రజలు ఏమనుకుంటారో అన్న ఇంకితా జ్ఞానం లేకుండా కమ్యూనిష్టు నాయకులు మాట్లాడుతున్నారని విమర్శించారు.సమాజహితం,దేశ భద్రత గురించి కాస్త ఆలోచించటం నేర్చుకోవాలని హితవు పలికారు.

# పిల్ల కాల్వలుగా మారుతున్న రహదారులు





**- వర్షం పడితే రోడ్లు మునకే**
**- అవస్థలు పడుతున్న ప్రజలు**

మచిలీపట్నం, మే 23,నిజం న్యూస్, కృష్ణా జిల్లా బ్యూరో.కృష్ణా జిల్లా ప్రధాన కేంద్రం మచిలీపట్నంలో రహదారులు పిల్ల కాల్వలుగా మారుతున్నాయి.వర్షాలు పడితే చాలు ప్రధాన రహదారులు చిన్నపాటి మంచినీటి కాల్వల్లాగా మారిపోతున్నాయి.వినటానికి విచిత్రంగా వున్నా,దశాబ్దాలుగా జరుగుతున్న తంతు ఇదే.వర్షాలు పడితే చాలు పట్టణంలో రోడ్లు మునిగి పోతున్నాయి.ప్రస్తుతం గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు పట్టణంలో రోడ్లు వర్షపు నీటితో మునిగి పోతున్నాయి. వేసవి కాలంలో అనూహ్యంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి.మొన్నటి వరకు ఎండ తీవ్రతతో ఉక్కిరి బిక్కిరి అయిన ప్రజలు,ప్రస్తుతం కురుస్తున్న అకాల వర్షాలు కారణంగా కాస్త సేద తీరుతున్నారు.కానీ ఈ వర్షాల కారణంగా ప్రధాన రహదారి సాంప్రదాయ ప్రకారం వర్షపు నీటితో మునిగి పోతోంది.అలాగే అంతర్గత రహదారుల పరిస్థితి ప్రత్యేకంగా చెప్పక్కరలేదు.లోతట్టు ప్రాంతాలు షరా మామూలే,వర్షపు నీటితో కనపడుతున్నాయి.మరి కొత్త విషయం ఏముంది దీనిలో అని అనుకునేరు.కొత్త విషయమే ఉంది.ఇటీవల పట్టణంలో డ్రెయినేజీలపై ఉన్న బడ్డీ కోట్లను ,ఆక్రమణలను పెద్ద సంఖ్యలో తొలగించారు.వీటి తొలగింపు కారణంగా భారీ వర్షాలు కురిసినా కూడా వేగంగా వర్షపు నీరు డ్రైనేజీలు ద్వారా వెళ్ళిపోతాయని భావించారు.కానీ అలా జరగటం లేదు.గంటపాటు కురిసిన వర్షానికి,5,6 గంటలపాటు ప్రజలు నరకం చూడాల్సిందే.వాహన దారులు,పాదా చారుల అవస్థలు వర్ణాతీతం.బడ్డీ కోట్లు తొలగిస్తే ఉపయోగం లేదని,డ్రెయినేజీ వ్యవస్థ ను మెరుగు పరిచి,ఆధునికంగా నిర్మించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.మురుగు కాల్వలు లోని మురుగును పూర్తి స్థాయిలో తొలగించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.కేవలం ఆక్రమణల తొలగింపు పైనే కార్పొరేషన్ అధికారు శ్రద్ధ పెట్టారని,కానీ డ్రైనేజీలు ఇప్పటికీ అధ్వాన్నంగానే కనపడుతున్నాయని ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటి కైన కార్పోరేషన్ అధికారులు మాటలకే పరిమితం కాకుండా ,చేతల ద్వారా పట్టణంలోని మురుగునీటి వ్యవస్థను మెరుగు పరిచేవిధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# సొంత నిధులతో వంతెన నిర్మాణం జన్మదినం సందర్భంగా ప్రారంభం

బాపట్ల( నిజం చెపుతాం )బాపట్ల నియోజకవర్గం శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ గారు మరొక్క సారి వారి గొప్ప మనసు చాటుకున్నారు బాపట్ల మండలం పడమర బాపట్ల పంచాయతీ సుబ్బారెడ్డి పాలెం గ్రామంలో గతం లో జరిగిన ఎన్నికల ప్రచారంలో పర్యటించినప్పుడు గ్రామస్తులు నరేంద్ర వర్మ గారికి గ్రామంలో సమస్యలను తెలియచేస్తూ ప్రధాన సమస్యగా ఉన్న వెస్ట్ బాపట్ల ఛానల్ మీద బ్రిడ్జి నిర్మించాలని కోరగా ఆనాడు కూటమి ప్రభుత్వం అధికారం లోకి వస్తే తప్పకుండ వంతెన నిర్మాణం చెప్పడతాము అని మాట ఇచ్చారు ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి ఆదేశాల మేరకు పి4 కార్యక్రమంలో భాగంగా నేడు సొంత నిధులు తో సుబ్బారెడ్డి పాలెం గ్రామస్తులకు ఇచ్చిన మాట ప్రకారం వంతెన ఏర్పాటు చేసారు. ఈ వంతెన ఏర్పాటు తో పడమర బాపట్ల పంచాయతీల్లో డంపింగ్ యార్డ్ కి ఎటువంటి సౌకర్యం లేనందువలన ఈ బ్రిడ్జి నిర్మాణం ద్వారా డంపింగ్ యార్డ్ కి సుఖమయం అయినది మరియు గతం లో గ్రామస్తులు రాకపోకల కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనగా నేడు వారి ఇబ్బందులు అన్ని తిరిపోయాయి అదే విధంగా ఈ వంతెన ఏర్పాటు ఎంతో ఉపయోగకరమని గ్రామస్తులు గ్రామ పెద్దలు హర్షం వ్యక్తం చేశారు మరియు 35 సంవత్సరాల కల నెరవేర్చిన బాపట్ల నియోజకవర్గ



శాసనసభ్యులు శ్రీ వేగేశన నరేంద్ర వర్మ రాజు గారికి గ్రామస్తులు కృతజ్ఞతలుతెలియజేశారు.

# ఫారెస్ట్ అధికారులపై దాడి..పలువురిపై కేసు నమోదు

జన్నారం, మే 23, (నిజం చెపుతాం న్యూస్): జన్నారం డివిజనల్ కవ్వల టైగర్ రిజర్వ్లోని జన్నారం ఫారెస్ట్ బీట్లో గడ్డంగూడ వద్ద అక్రమంగా వేసిన గుడిసెలను తొలగించడానికి వెళ్లిన నలుగురు అటవీ అధికారులపై గుడిసెలు వేసుకున్న పలుకురు గిరిజనులు దాడికి పాల్పడ్డారు.ఆ రిజర్వ్ ఫారెస్ట్లో కొంతమంది గిరిజనులు 25 సంవత్సరాల క్రితం గుడిసెలు నిర్మించుకున్నారు, కానీ రెండు నెలల క్రితం అటవీ అధికారులు వాటిపై దాడి చేసి 22 గుడిసెలను తొలగించారు. అదే ప్రాంతంలో మళ్లీ గిరిజనులు గుడిసెలు వేసుకోగా, పది రోజుల క్రితం కవ్వాల టైగర్ రిజర్వ్ ఎఫ్డీపీటీ, మంచిర్యాల సీఎఫ్ శాంతారాం ఆ ప్రాంతాన్ని సందర్శించారు. అయితే మళ్ళీ అదే ప్రాంతంలో గిరిజనులు గుడిసెలు వేసుకున్నారు.దీంతో మంచిర్యాల డీఎఫ్ఓ, స్థానిక ఇన్చార్జ్ ఎఫ్డీఓ శివ్ ఆశిష్ సింగ్ ఆదేశాల మేరకు.. తాళ్లపేట రేంజ్ ఆఫీసర్, జన్నారం ఇన్చార్జ్ వి.సుష్మారావు, ఇందనపల్లి రేంజ్ ఆఫీసర్ కారం శ్రీనివాస్ నేతృత్వంలోని పలువురు అటవీ అధికారులు శుక్రవారం ఉదయం జన్నారం అటవీ అభయారణ్యంలోని గడ్డంగూడ ప్రాంతానికి వెళ్లారు. అప్పటికి, అక్కడ గుడిసెలు వేసుకున్న పలువరు గిరిజనులు%ా% ఫారెస్ట్



సెక్షన్, బీట్ ఆఫీసర్లు కృష్ణారావు, లాల్ భాయ్, తిరుమలేష్, బేస్ క్యాంప్ స్టాఫ్ వెంకట కృష్ణపై దాడి చేశారు. స్థానిక ఇన్-చార్జ్ రేంజ్ ఆఫీసర్ సుష్మా రావు జన్నారం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. దాడిలో నలుగురు వ్యక్తులు గాయపడ్డారని, చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారని ఆమె చెప్పారు. సాయంత్రం స్థానిక %ా×% గుండేటి రాజవర్ధన్ను సంప్రదించగా, కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు తెలిపారు.

# ఘనంగా కోమటిరెడ్డి వెంకటరెడ్డి జన్మదిన వేడుక

నకిరేకల్ మే 23 ( నిజం చెప్పుతాం )తిప్పర్తి మండల కేంద్రంలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు బద్దం సుధీర్ కాంగ్రెస్ నాయకులు జూకూరి రమేష్ పాదూరిశ్రీనివాస్ రెడ్డి సిద్ది కొండలు ఆరెగూడెం గ్రామ శాఖ అధ్యక్షులు కొమిరిశెట్టి జగన్ సిద్ధికొండల్ మామిడాల మాజీ సర్పంచ్ అంబేద్కర్ కందుల సైదులు కిరణ్ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు



# కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటవెంటనే మిల్లులకు తరలించాలి

**- విత్తనాలను అధిక ధరలకు విక్రయించరాదు**
**- ఇందిరమ్మ ఇళ్ల పరిశీలన ప్రక్రియను పారదర్శకంగా చేపట్టాలి**
**- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



పాలకుర్తి మే22 :ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని, విత్తనాలకు అధిక ధరలకు విక్రయించరాదని, ఇందిరమ్మ ఇళ్ల పరిశీలన ప్రక్రియలో పారదర్శకంగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పేర్కొన్నారు. శుక్రవారం, జిల్లాలోని పాలకుర్తి నియోజకవర్గంలోని ఈరవెన్ను, గూడూరు గ్రామాల పరిధిలో గల ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సందర్శించి, పరిశీలించారుఈ సందర్భంగా రైతులు కేంద్రంలో ఆరబోసిన ధాన్యం తేమ శాతాన్ని, కొనుగోళ్ల రిజిస్టర్ లను, వడ్లు తూర్పారపట్టే విధానాన్ని తనిఖీ చేశారు. రైతుల నుంచి ఇప్పటివరకు సేకరించిన ధాన్యం నిల్వలు, మిల్లులకు తరలించిన ధాన్యం వివరాలను అడిగి తెలుసుకున్నారు.నియోజకవర్గంలో ఇప్పటికే దాదాపుగా ధాన్యం కొనుగోళ్లు పూర్తయ్యాయని, మిగిలిన ఈ రెండు కేంద్రాల ద్వారా ధాన్యం సేకరణను త్వరితగతిన పూర్తిచేసి, మిల్లులకు తరలించాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా, లారీల కొరత రాకుండా అన్ని చర్యలు తీసుకోవాలని కేంద్ర నిర్వాహకులను ఆదేశించారు.అలాగే కేంద్రంలో ఉన్న రైతులతో మాట్లాడారు. కేంద్రానికి ధాన్యాన్ని తీసుకొచ్చి ఎన్ని రోజులు అయింది? తేమ శాతం ఎంత ఉంది? కొనుగోలు కేంద్రాల్లో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా? ధాన్యం అమ్మకాల వివరాలతో కూడిన రసీదులు అందిస్తున్నారా? వడ్ల తూకం సరిగా వేస్తున్నారా? అని ఆరా తీశారు. అనంతరం అదే మండల (పాలకుర్తి) కేంద్రంలో ఉన్న ఆగ్రోస్ రైతు సేవా కేంద్రం, అలాగే శ్రీ సుధ ఫెర్టిలైజర్స్ దుకాణాలను సందర్శించి, కలెక్టర్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.ఈ నేపథ్యంలో విత్తనాల క్రయవిక్రయాల రికార్డులు, కంపెనీల పత్రాలు, విత్తన ప్యాకెట్లపై లేబుల్స్, వ్యాపార లైసెన్స్, కొనుగోళ్ల రిజిస్టర్ లను, స్టాక్ నిల్వలతో కూడిన ధరల పట్టిక బోర్డును పరిశీలించారు.రైతులు అధీకృత విత్తన డీలర్ల వద్దనే విత్తనాలను కొనుగోలు చేయాలని, విత్తనాలను కొనుగోలు చేసిన తర్వాత విధిగా రైతు సంతకంతో కూడిన రసీదును ఇవ్వాలన్నారు. విత్తనాలను అధిక ధరలకు విక్రయించరాదని, అలా చేస్తే అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.అదే విధంగా దుకాణంలో విత్తనాలు కొనుగోలు చేసిన పలువురు రైతులకు తానే స్వయంగా ఫోన్ చేసి మాట్లాడారు.ఎక్కడ కొన్నారు? ఎంతకు కొన్నారు? విత్తనాలకు అదనంగా నగదు ఏమైనా చెల్లించారా? ఈ విత్తన రకమే అని ఎలా తెలిసింది? గత సీజన్ లో ఏం వేశారు? రాబడి ఎంత వచ్చింది? బీటీ 3 రకం విత్తనాల అమ్మకాలు ఎక్కడైనా జరుగుతున్నాయా? అలాంటి వాటిని కొనుగోలు చేశారా? వంటి వివరాలను అడిగారు.ఈ మేరకు రైతులు స్పందిస్తూ.. ఆగ్రోస్, శ్రీ సుధ దుకాణాల్లో కొనుగోలు చేశామని, నాలుగు, ఐదు రకాల విత్తనాలు తీసుకున్నామని, మొత్తం రూ. 900, రూ. 1150కు కొనుగోలు చేశామని, పక్క రైతులు వాడారని, దిగుబడి బాగా వచ్చిందని, అందుకే ఆ రకమే కొనుగోలు చేశామని, గత సీజన్ లో కూడా రాబడి అధికంగా వచ్చిందని, అదనంగా నగదు అసలు చెల్లించలేదని, బీటీ 3 రకం విత్తనాలు ఎక్కడా కూడా లేవని రైతులు కలెక్టర్ కు వివరించారు.

# సింగూరు ప్రాజెక్టును పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తామన్న సీఎం

**మొదటిపేజీ తరువాయి..**

తాను ముఖ్యమంత్రి అయినా ఏనాడూ అహంకారంతో వ్యవహరించలేదని, మీరు అండగా నిలిస్తే అద్భుతాలు చేసి తెలంగాణను ప్రపంచంలోనే గొప్ప రాష్ట్రంగా తీర్చిదిద్దుతామని ధీమా వ్యక్తం చేశారు.తమ ప్రభుత్వం రైతులను అప్పుల బాధ నుంచి విముక్తి చేసిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రైతు భరోసా పథకం కింద పెట్టుబడి సాయాన్ని రూ.12 వేలకు పెంచి అందిస్తున్నామని, భూమిలేని కౌలు రైతులకు కూడా సహాయం చేస్తున్నామని తెలిపారు. "గతంలో వరి వేసుకుంటే ఉరేనని ఆనాటి ముఖ్యమంత్రి అన్నారు. కానీ, నేడు మేం వరి పంటకు బోనస్ ఇస్తున్నాం" అని గుర్తుచేశారు. 18 నెలల్లో మహాలక్ష్మి పథకం కోసం రూ.5,500 కోట్లు కేటాయించామని, కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని పునరుద్ఘాటించారు. ఇటీవల జరిగిన మిస్ వరల్డ్ పోటీలకు వచ్చిన ప్రతినిధులు కూడా మన రాష్ట్ర మహిళలు తయారుచేసిన వస్తువులను చూసి అభినందించారని పేర్కొన్నారు. మహిళలే బస్సులు కొనుగోలు చేసి ఆర్టీసీకి కిరాయికి ఇచ్చేలా ఆర్థిక స్వావలంబన చర్యలు తీసుకుంటున్నామని, ఇందిరమ్మ ఆదర్శంగా, సోనియమ్మ స్ఫూర్తితో మహిళలను ఆర్థికంగా నిలదొక్కుకునేలా చేస్తామని భరోసా ఇచ్చారు.తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన యువతకు గత పదేళ్ల పాలనలో ఉద్యోగాలు లభించలేదని సీఎం రేవంత్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. "తెలంగాణ ఉద్యమంలో నేను ముందున్నానని చెప్పుకున్న వ్యక్తి ఇంట్లో మాత్రం అందరికీ ఉద్యోగాలు వచ్చాయి" అని పరోక్షంగా మాజీ సీఎం కేసీఆర్‌పై విమర్శలు గుప్పించారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని, ప్రజలందరూ అండగా ఉంటే ఈ ప్రాంతాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్రానికి రావాల్సిన నిధుల కోసం ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ఎన్నిసార్లయినా కలుస్తానని స్పష్టం చేశారు. "చెరువు మీద అలిగితే మనకే వాసన వస్తుంది. ఒకాయన అలాగే అలిగి ఫామ్ హౌస్‌లో పడుకున్నారు" అంటూ ఘాటుగా విమర్శించారు. తాను ప్రజల కోసం నిరంతరం కష్టపడతానని తెలిపారు.జహీరాబాద్ ప్రాంత అభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. భూములు కోల్పోతున్న నిర్వాసితులకు న్యాయం చేస్తామని, వారికి ఇళ్ల పట్టాలు అందించే బాధ్యతను స్థానిక నేత జగ్గారెడ్డికి అప్పగిస్తున్నట్లు ప్రకటించారు. "బాధితులకు మంచి భోజనం పెట్టించి జగ్గారెడ్డి పట్టాలు అందిస్తారు" అని తెలిపారు. జహీరాబాద్ అభివృద్ధి కోసం ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించి నిధులు మంజూరు చేస్తామన్నారు. ఎన్నికలు వచ్చినప్పుడే రాజకీయాలు చేయాలని, ఆ తర్వాత అభివృద్ధి మాత్రమే తమ అజెండా అని స్పష్టం చేశారు. సంజీవ రెడ్డి, సురేష్ షెట్కార్‌లను నారాయణఖేడ్‌కు రెండు కళ్లలాంటి వారని కొనియాడారు. పటాన్‌చెరును మినీ ఇండియాగా అభివర్ణించిన ఆయన, బీహెచ్ఈఎల్, బీడీఎల్, నిమ్జ్, ఇక్రిశాట్ వంటి సంస్థలన్నీ కాంగ్రెస్ హయాంలోనే ఈ ప్రాంతానికి వచ్చాయని గుర్తుచేశారు. సింగూరు ప్రాజెక్టు నుంచి మంజీరా జలాలు హైదరాబాద్ నగర దాహార్తిని తీరుస్తున్నాయని, సింగూరు ప్రాజెక్టును పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తామని వెల్లడించారు.

## విశాఖలో మళ్లీ కరోనా అలజడి.. యువతికి పాజిటివ్

విశాఖపట్నంలో కరోనా వైరస్ కేసు నమోదైంది. నగరంలోని మద్దిలపాలెం ప్రాంతానికి చెందిన 23 ఏళ్ల యువతికి కొవిడ్ పాజిటివ్‌గా నిర్ధారణ అయినట్లు అధికారులు తెలిపారు. ప్రస్తుతం ఆమె ఆరోగ్యం నిలకడగా ఉండటంతో ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ చేశారు. సదరు యువతి నాలుగు రోజుల క్రితం జ్వరంతో బాధపడుతూ నగరంలోని ఒక కార్పొరేట్ ఆసుపత్రిలో చేరింది. వైద్యులు అనుమానంతో కరోనా నిర్ధారణ పరీక్షలు నిర్వహించగా, ఆమెకు పాజిటివ్‌గా తేలింది. ఈ ఫలితాన్ని మరింత ధ్రువీకరించుకోవడం కోసం, నమూనాను విశాఖ కేజీహెచ్‌లోని వైరాలజీ ల్యాబ్‌కు పంపించారు. అక్కడి పరీక్షల్లోనూ కరోనా పాజిటివ్‌గానే నిర్ధారణ అయింది. ఈ విషయాన్ని రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ వీరపాండియన్ ధ్రువీకరించారు. యువతి ఆరోగ్యం నిలకడగా ఉండటంతో గురువారం సాయంత్రం ఆమెను ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ చేసినట్లు వెల్లడించారు. బాధితురాలు ఇటీవలి కాలంలో ఎక్కడికీ ప్రయాణం చేయలేదని ఆమె కుటుంబ సభ్యులు తెలిపినట్లు కమిషనర్ పేర్కొన్నారు. అయినప్పటికీ, ముందు జాగ్రత్త చర్యగా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు ఆయన తెలిపారు.

## వైజాగ్ స్టీల్ ప్లాంట్ లో అగ్నిప్రమాదం

సంభవించింది. ప్లాంట్ లోని స్టీల్ మెల్టింగ్ స్టేషన్-2 (ఎస్ఎంఎస్-2) విభాగంలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. దీంతో అక్కడ దట్టమైన పొగలు అలుముకున్నాయి.ప్లాంట్ వర్గాల సమాచారం ప్రకారం, ఎస్ఎంఎస్-2లోని ఒక పైప్‌లైన్ దెబ్బతినడంతో ఆయిల్ లీకై మంటలు వ్యాపించాయి. ప్రమాదాన్ని గమనించిన సిబ్బంది వెంటనే అప్రమత్తమై అగ్నిమాపక విభాగానికి సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న స్టీల్ ప్లాంట్ అగ్నిమాపక దళాలు, రెస్క్యూ టీమ్‌లు మంటలను అదుపులోకి తెచ్చేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నాయి.ఈ ఘటనలో ఎలాంటి ప్రాణ నష్టం జరగకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. అయితే, భారీగా ఆస్తి నష్టం జరిగినట్లు ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు. ప్రమాద తీవ్రత, నష్టంపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## కాంగ్రెస్ బిఆర్ఎస్ కుమ్మక్కు...

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తన తండ్రి, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు రాసిన లేఖ తెలంగాణ రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ లేఖపై బీజేపీ నేతలు ఘాటుగా స్పందించారు.కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ట్విట్టర్ వేదికగా స్పందిస్తూ, 'కాంగ్రెస్ వదిలిన బాణం' అనే శీర్షికతో కవిత లేఖ ఒక ఓటీటీ ఫ్యామిలీ డ్రామాలా ఉందని వ్యంగ్యంగా అన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు తెలంగాణను విఫలం చేశాయని, ఇప్పుడు రెండూ కలిసి బీజేపీని నిందిస్తున్నాయని మండిపడ్డారు. కుటుంబ పార్టీలు తమ వ్యక్తిగత సంక్షోభాలను ప్రజా భావోద్వేగాలుగా మార్చే ప్రయత్నం చేస్తాయని, చట్టం ముందు ఎవరైనా దోషులేనని స్పష్టం చేశారు.మరోవైపు, బీజేపీ ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ, కవిత లేఖ రాజకీయ పంచాయతీనా లేక ఆస్తుల పంచాయతీనా అని సందేహం వ్యక్తం చేశారు. కవిత మరో వైఎస్ షర్మిలలా తయారయ్యారని, ఆమె కాంగ్రెస్‌లో చేరే అవకాశాలున్నాయని జోస్యం చెప్పారు. ఈ పరిణామాల వెనుక సీఎం రేవంత్ రెడ్డి హస్తం ఉందన్న అనుమానాన్ని వ్యక్తం చేస్తూ, కేసీఆర్ కుటుంబంలో వారసత్వ పోరు స్పష్టంగా కనిపిస్తోందని అన్నారు. ఎవరు ఎన్ని చేసినా తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## వేగంగా కోలుకున్న మార్కెట్లు

దేశీయ స్టాక్ మార్కెట్లు ఈరోజు భారీ లాభాలను నమోదు చేశాయి. నిన్న ఎదురైన తీవ్ర నష్టాల నుంచి సూచీలు ఈరోజు అంతే వేగంగా కోలుకున్నాయి. అమెరికా బాండ్ల రాబడులు తగ్గడం మార్కెట్ సెంటిమెంట్‌కు ఊతమిచ్చింది. ముఖ్యంగా ఐటీ, ఎఫ్ఎంసీజీ, ఫైనాన్షియల్, బ్యాంకింగ్ రంగాల షేర్లలో కొనుగోళ్ల మద్దతు కనిపించింది. మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు కూడా మోస్తరు లాభాలను ఆర్జించాయి.ఈరోజు ఉదయం సెన్సెక్స్ 80,897.00 పాయింట్ల వద్ద స్వల్ప నష్టాలతో ప్రారంభమైంది. క్రితం ముగింపు 80,951.99 పాయింట్లతో పోలిస్తే కొంత తక్కువగా ట్రేడింగ్ మొదలైనప్పటికీ, కొద్దిసేపటికే లాభాల బాట పట్టింది. రోజంతా అదే జోరు కొనసాగించిన సూచీ, ఇంట్రాడేలో ఏకంగా 900 పాయింట్లకు పైగా లాభపడి 81,905.17 పాయింట్ల గరిష్ఠ స్థాయిని తాకింది. చివరికి, సెన్సెక్స్ 769.09 పాయింట్ల లాభంతో 81,721.08 వద్ద స్థిరపడింది. మరోవైపు, నిఫ్టీ కూడా 243.45 పాయింట్లు లాభపడి 24,853.15 వద్ద ముగిసింది. దీంతో నిఫ్టీ మళ్లీ 24,800 మార్కు పైకి చేరింది.డాలర్‌తో రూపాయి మారకం విలువ గణనీయంగా బలపడింది. 72 పైసలు పెరిగి 85.23 వద్ద ముగిసింది. సెన్సెక్స్ 30 సూచీలోని సన్‌ఫార్మా షేరు మినహా మిగిలిన అన్ని షేర్లూ లాభాల్లో పయనించాయి. ముఖ్యంగా ఎటర్నల్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఐటీసీ, నెస్లే ఇండియా, బజాజ్ ఫిన్‌సర్వ్ షేర్లు ఎక్కువగా లాభపడిన వాటిలో ఉన్నాయి.

## హైదరాబాద్‌కు డబుల్ ధమాకా

హైదరాబాద్ నగరానికి కేంద్ర ప్రభుత్వం రెండు కీలక ప్రాజెక్టులను కేటాయించింది. సుమారు రూ.200 కోట్ల వ్యయంతో 'గ్లోబల్ సెంటర్ ఆఫ్ మిల్లెట్స్' (అంతర్జాతీయ చిరుధాన్యాల కేంద్రం) తో పాటు, రైల్వే రంగానికి చెందిన ప్రతిష్ఠాత్మక 'కవచ్ ప్రాజెక్ట్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్' కూడా ఇక్కడ ఏర్పాటు కానున్నాయని కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి కిషన్‌రెడ్డి వెల్లడించారు.హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఈ విషయాలను తెలిపారు. అంతర్జాతీయ చిరుధాన్యాల కేంద్రాన్ని కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నెలకొల్పుతారని ఆయన వివరించారు. ఈ కేంద్రం ద్వారా చిరుధాన్యాలకు సంబంధించిన పరిశోధనలు ముమ్మరంగా సాగుతాయని, వాటి ఉత్పత్తిని పెంచడంలో హైదరాబాద్ కీలక పాత్ర పోషిస్తుందని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.దేశీయంగా అభివృద్ధి చేసిన రైల్వే రక్షణ వ్యవస్థ అయిన 'కవచ్' ప్రాజెక్టుకు సంబంధించిన సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను కూడా హైదరాబాద్‌లోనే ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. ఈ నిర్ణయాల ద్వారా హైదరాబాద్ నగరం వ్యవసాయ పరిశోధనలతో పాటు, రైల్వే భద్రతా సాంకేతిక పరిజ్ఞానంలోనూ ఒక ముఖ్య కేంద్రంగా అభివృద్ధి చెందుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ రెండు ప్రాజెక్టులు నగరానికి మరింత గుర్తింపును తీసుకురావడంతో పాటు, స్థానికంగా ఉపాధి అవకాశాలను కూడా పెంపొందిస్తాయని భావిస్తున్నారు.

## జూబ్లీహిల్స్‌లో రూ.200 కోట్ల భూమి కబ్జా: స్థలాన్ని రక్షించిన హైడ్రా

హైదరాబాద్ నగరంలోని అత్యంత ఖరీదైన ప్రాంతాల్లో ఒకటైన జూబ్లీహిల్స్‌లో కబ్జాకు గురైన విలువైన ప్రభుత్వ భూమిని హైడ్రా అధికారులు స్వాధీనం చేసుకున్నారు. సుమారు రూ.200 కోట్ల విలువ చేసే రెండెకరాల పార్కు స్థలాన్ని ఆక్రమణదారుల చెర నుంచి విడిపించారు. జూబ్లీహిల్స్ రోడ్ నంబర్ 41లోని పెద్దమ్మ గుడి సమీపంలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఇక్కడ నాలాతో పాటు పార్కుకు కేటాయించిన రహదారిని ఆక్రమించి అక్రమంగా నిర్మించిన కట్టడాలను హైడ్రా సిబ్బంది కూల్చివేశారు.వివరాల్లోకి వెళితే, ఒక వ్యక్తి ఇంటిని అద్దెకు తీసుకుని, ఆ ఇంటి యజమానికి తెలియకుండానే చుట్టుపక్కల ఉన్న ప్రభుత్వ స్థలాన్ని, ప్రజావసరాలకు ఉద్దేశించిన భూమిని కబ్జా చేశాడు. ఈ ఆక్రమిత స్థలంలో హోటల్, హాస్టల్ నిర్వహణకు అద్దెకిచ్చి నెలకు రూ.10 లక్షల వరకు అక్రమంగా సంపాదిస్తున్నాడు.ఈ అక్రమ వ్యవహారంపై ఇంటి యజమాని హైడ్రా అధికారులకు ఫిర్యాదు చేశారు. స్పందించిన అధికారులు గతంలోనే సదరు కిరాయిదారుడికి నోటీసులు జారీ చేశారు. అయితే, ఆక్రమణదారుడు ఈ నోటీసులపై సుప్రీంకోర్టును ఆశ్రయించాడు. విచారణ చేపట్టిన సర్వోన్నత న్యాయస్థానం, ఆక్రమిత నిర్మాణాలపై అతనికి ఎలాంటి హక్కులు లేవని తేల్చి చెప్పింది. ప్రభుత్వ నాలా, రహదారిని ఆక్రమించి భవనాలు ఎలా నిర్మిస్తారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. వెంటనే ఆ అక్రమ కట్టడాలను తొలగించాలని హైడ్రాను ఆదేశించింది.

## కమ్యూనిస్టు ఉద్యమ చైతన్య పతాకం పర్సా

పర్సా సత్యనారాయణ భారత కమ్యూనిస్టు ఉద్యమంలో ప్రముఖ నాయకుడిగా ప్రసిద్ధిగాంచారు. ఆంధ్రప్రదేశ్‌లోని కమ్యూనిస్టు ఉద్యమానికి చిరస్మరణీయంగా నిలిచిపోయిన నాయకుల్లో ఆయన ఒకరు. శ్రమజీవుల హక్కుల కోసం, సామాజిక సమానత్వం కోసం%ొ%దుర్మార్గపు పాలకులకు వ్యతిరేకంగా జీవితమంతా పోరాడారు. వెంకట సుబ్బమ్మ, వెంకమరాజు దంపతులకు గుంటూరు జిల్లా, కంభంపాడులో 1924 జూన్ 2న జన్మించారు. పదో ఏడు వచ్చే వరకు సొంత ఊర్లోనే ఉన్నారు. తర్వాత తెనాలి ప్రాంతంలోని నందివెలుగులో ఉన్న తన మేనమామ ఇంటికి వెళ్లారు. 1943లో ఖమ్మం జిల్లా కొత్తగూడెంలో స్థిరపడ్డారు.19 సంవత్సరాల వయస్సులోనే కమ్యూనిస్టు ఉద్యమంలో చేరారు.కమ్యూనిస్ట్ ఉద్యమంలో చేరిన తొలి నాళ్లలోనే నైజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజలను సమీకరించి సాయుధ పోరుకు సిద్ధం కావడమే కాకుండా పాల్వంచ ఏరియా దళ కమాండర్‌గా పని చేసి నిజాం అకృత్యాలపై పోరు సలిపిన నేతగా పేరొందారు. కార్మికుల జీవితాలలో వెలుగు నింప డానికి ఉద్యమాలను ఆయుధంగా చేసుకున్నారు. ఈ క్రమంలోనే సింగరేణి కార్మికులు ఎదుర్కొం టున్న సమస్యలపై సమరశంఖం పూరించిన వారిలో ఆద్యుడిగా నిలిచారు. ఇందుకుగాను పర్సా సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్‌ను స్థాపించారు. గని కార్మికుల జీవితాల్లో మార్పు కోసం అనేక పోరాటాలను నిర్వహించారు.

## రైతు గోడు పట్టని రజతోత్సవ వేడుకలు

ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం (గుంటూరు), ఏప్రిల్ 29-30 తేదీల్లో రజతోత్సవ (60 సంవత్సరాలు పూర్తయిన సందర్భం) సభలు జరుపుకొన్నది. ఈ సభల్లో అనేకమంది ప్రముఖులు రాజకీయ నాయకులు, శాస్త్రవేత్తలు, అధికారులు, అధ్యాపకులు, విద్యార్థులు, రైతులు పాల్గొన్నారు. మొదటిగా గత 60 ఏళ్లల్లో (1964-2024) వ్యవసాయ విశ్వవిద్యాలయం సాధించిన అంశాల్ని క్లుప్తంగా వివరించబడ్డాయయూనివర్సిటీ వైస్ ఛాన్సరల్ ప్రొ.శారదా జయలక్ష్మి దేవి, వారి సహాయకులు తమ సంస్థ లక్ష్యాన్ని, ప్రగతిని తెలిపే ఉపన్యాసాలు చేశారు. తమ ద్వారా తయారైన, తయారౌతున్న విద్యార్థుల, అధ్యాపకుల స్థాయి బహిర్గతమయ్యే కళారూపాన్ని ప్రదర్శించారు. తమ ద్వారా రూపొందిన పంట రకాలు, పశపక్ష్య జాతులు, సాంకేతిక వనరులు ఏవిధంగా రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడుతున్నాయో తెలియజేశారు. మొదటి సమావేశ సభలో భారత వ్యవసాయ రంగ పోకడల పరంగా జరిగిన పరిణామాలు, సమస్యల పరిష్కార పథకాలపై, కేంద్ర వ్యవసాయ శాఖ ఉద్యోగి ప్రొ. విజరు పాల్ శర్మ ఉపన్యసించారు. తమ ప్రభుత్వం గత పదేళ్లల్లో సాధించిన వ్యవసాయ అభివృద్ధి గురించి గణాంకాల ద్వారా వివరించారు. రైతు వ్యవసాయ అభివృద్ధి కేంద్రంగా తాము తెచ్చిన సంస్కరణల ఫలితాల్ని సగర్వంగా తెలిపారు. తరువాత ఆంధ్రప్రదేశ్ "ప్రకృతి వ్యవసాయ పథకాన్ని" ఏ విధంగా విస్తరింపజేస్తున్నారో విశ్రాంత ఐ.ఎ.ఎస్. అధికారి, ప్రభుత్వ సలహాదారు, రైతు సాధికారతా సంస్థ ఉపాధ్యక్షులు టి.విజయ కుమార్ విపులంగా గణాంకాలు, ఛాయాచిత్రాల ద్వారా వివరించారు. వీరి ప్రకారం, ప్రపంచంలో కేవలం 2 శాతం మాత్రమే ప్రకృతి వ్యవసాయం నడుస్తుంటే మన రాష్ట్రంలో 20 శాతం సాగుభూమి ప్రకృతి వ్యవసాయ ఒరవడిలో ఉంది. తాము గత 10-15 ఏళ్లుగా ఈ పథకాన్ని అమలుచేసి, వివిధ నూతన అంశాల్ని ఆవిష్కరించగలిగామన్నారు. భూమి అడుగు పొరల్లో మనుగడ సాగించే వివిధ సూక్ష్మజీవులు బూజు, బ్యాక్టీరియా, వైరస్ మొదలగునవి-మొక్కల జీవన చక్రంలో అమూల్యమైన పాత్ర పోషిస్తున్నా యని గుర్తించటం తన ప్రతిభ అని శెలవిచ్చారు. అలాగే ప్రకృతి వ్యవసాయం ద్వారా పెంచిన మొక్కలు గాలిలోని తేమను గ్రహించే శక్తిని పొందటం ద్వారా, సాగునీటి వనరును తక్కువ తీసుకుంటాయని తాను గుర్తించినట్లు వివరించారు. అడవిలో చెట్ల మాదిరి, పంట మొక్కలు కూడా ఏ రకమైన కృత్రిమ పోషణ, రక్షణలు లేకుండా పెరగ్గలవని నిరూపణ చేయగలిగినట్లు చెప్పారు. కేవలం ఆకు, బీజ కషాయాలు, పశు మల మూత్ర-ద్రావకాలు వాడి రసాయన పెట్టుబడి రహిత పంటల సాగు సాధ్యమని వివరించారు. దేశీయ ఆవు, స్థానిక పంట వంగడాల పాత్రను పరోక్షంగా తెలియజేశారు. ఈ తరహా పంటల సాగు వల్ల, వాతావరణ ఒత్తిళ్ల ద్వారా జరిగే నష్టాన్ని ఆపవచ్చని తాము నిరూపించామని ఛాయా చిత్రాల ద్వారా నొక్కిచెప్పారు. ఇప్పటి వరకు ప్రకృతి వ్యవసాయ పథకంలో విశ్వవిద్యాలయ పాత్ర లేదని పరోక్షంగా చెప్పి ఇప్పుడు ఆచార్య ఎన్.జి.రంగా విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలతో సమన్వయ పథకాల్ని చేయబోతున్నట్లు వివరించారు. ఈ ప్రత్యామ్నాయ వ్యవసాయ విధానాన్ని అనేక మంది ఇతర రాష్ట్రాల, దేశాల ప్రతినిధులు సందర్శించారట. ఈ క్రమంలో ఇద్దరు రైతులు మాట్లాడుతూ%ొ%వందల ఎకరాలలో ప్రకృతి వ్యవసాయం చేసి వరి వంటి ముఖ్య ఆహార పంటను సాగు చేసి ఆర్థికంగా లాభపడ్డామని చెప్పుకొచ్చారు.తమ పొలంలో పశువుల మలమూత్రాల వినియోగం ద్వారా అధిక దిగుబళ్లేకాక, పర్యావరణానికి, ప్రజారోగ్యానికి ప్రయోజనకరమైన పంటలు పండించామని వివరించారు. దీనికి స్పందించి తమ అనుభవాల్ని (కౌలు రైతు బాధల్ని) చెప్పే రైతుల్ని, సమయాభావం వల్ల విరమింపజేశారు.తరువాత సెషన్లో మాట్లాడిన డా. డబ్ల్యు.ఆర్.రెడ్డి (నేషనల్ ఇంటిగ్రేటెడ్ రూరల్ డెవలప్‌మెంట్-ఎన్.ఐ.ఆర్.డి నిర్దేశకుడు), డా.పోతుల శ్రీనివాస్ (కేంద్ర జల సాంకేతికాల అభివృద్ధి సంస్థ నిర్దేశకుడు), డా. అనితా రారు (ఐ.సి.ఎ.ఆర్ సహ నిర్దేశకుడు) తాము గత రెండు మూడు దశాబ్దాలుగా సాధించిన ప్రగతిని గణాంకాల ద్వారా వివరించారు. ఉత్సవ నిర్వాహకులు వీరందర్నీ ఘనంగా సన్మానించారు. వీరికంటే ముందు ఆవేశంగా ఉపన్యసించిన, మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి (ఉపాధ్యక్షుడు, రాష్ట్ర వ్యవసాయ మిషన్) మరోసారి రాష్ట్ర ప్రభుత్వం చేపట్టదలచిన ప్రకృతి వ్యవసాయం ద్వారా రైతుల్ని రక్షించబోతున్నట్లు నొక్కిచెప్పాడు. తరువాత ఒకరిద్దరు రాజకీయ నాయకులు కూడా ప్రభుత్వం రైతు ఉద్ధరణకై నడుం బిగించిందని పదేపదే చెప్పే సాహసం చేశారు.తరువాత సెషన్లో మాట్లాడిన డా. డబ్ల్యు.ఆర్.రెడ్డి (నేషనల్ ఇంటిగ్రేటెడ్ రూరల్ డెవలప్‌మెంట్-ఎన్.ఐ.ఆర్.డి నిర్దేశకుడు), డా.పోతుల శ్రీనివాస్ (కేంద్ర జల సాంకేతికాల అభివృద్ధి సంస్థ నిర్దేశకుడు), డా. అనితా రారు (ఐ.సి.ఎ.ఆర్ సహ నిర్దేశకుడు) తాము గత రెండు మూడు దశాబ్దాలుగా సాధించిన ప్రగతిని గణాంకాల ద్వారా వివరించారు. ఉత్సవ నిర్వాహకులు వీరందర్నీ ఘనంగా సన్మానించారు. వీరికంటే ముందు ఆవేశంగా ఉపన్యసించిన, మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి (ఉపాధ్యక్షుడు, రాష్ట్ర వ్యవసాయ మిషన్) మరోసారి రాష్ట్ర ప్రభుత్వం చేపట్టదలచిన ప్రకృతి వ్యవసాయం ద్వారా రైతుల్ని రక్షించబోతున్నట్లు నొక్కిచెప్పాడు. తరువాత ఒకరిద్దరు రాజకీయ నాయకులు కూడా ప్రభుత్వం రైతు ఉద్ధరణకై నడుం బిగించిందని పదేపదే చెప్పే సాహసం చేశారు.

# ఉలుకెందుకు? విచారణకు రండి

గతంలో ఇందిరాగాంధీ వంటి ప్రముఖులు సైతం విచారణ కమిషన్ల ముందు హాజరైన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. నోటీసులు ఇచ్చాక, చట్టబద్ధంగా ఏర్పాటైన జ్యుడీషియల్ కమిషన్‌నే కించపరిచేలా మాట్లాడటం సరికాదని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో చట్టపరమైన చర్యలు తీసుకునేందుకే ఈ కమిషన్‌ను వేశామని ఆయన పునరుద్ఘాటించారు.మేడిగడ్డ వద్ద బాంబులు వేశారని కొందరు ఆరోపిస్తున్నారని, ఆ సమయంలో వారే ప్రభుత్వంలో ఉన్నారని మంత్రి గుర్తుచేశారు. "ఒకవేళ నిజంగానే మేడిగడ్డ వద్ద బాంబులు వేసి ఉంటే, అప్పటి ఎఫ్ఐఆర్‌లో ఆ విషయం ఎందుకు నమోదు చేయలేదు?" అని ఆయన ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టును ఒక 'తెల్ల ఏనుగు'తో పోలుస్తూ కాగ్ తన నివేదికలో పేర్కొందని మంత్రి తెలిపారు.కేవలం కొందరు బీఆర్ఎస్ నేతలు తమ జేబులు నింపుకోవడానికే మేడిగడ్డ ప్రాజెక్టు నిర్మాణ స్థలాన్ని మార్చారని ఆయన ఆరోపించారు. డీపీఆర్‌లో సూచించిన ప్రదేశానికి బదులుగా మరోచోట ప్రాజెక్టును నిర్మించడం వల్లే వ్యయం విపరీతంగా పెరిగిపోయిందని, అయితే అదనపు ఆయకట్టు మాత్రం నామమాత్రంగానే పెరిగిందని వివరించారు. కేవలం కమీషన్ల కోసమే ప్రాజెక్టు ప్రాంతాన్ని మార్చారని ఆయన దుయ్యబట్టారు.కాళేశ్వరం ప్రాజెక్టు భవిష్యత్తులో పెద్ద ఆర్థిక భారంగా మారబోతోందని కేంద్ర ప్రభుత్వ సంస్థలు ముందుగానే హెచ్చరించాయని మంత్రి తెలిపారు. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (ఎన్డీఎస్ఏ) చట్టం కూడా బీఆర్ఎస్ ఎంపీల మద్దతుతోనే పార్లమెంటులో ఆమోదం పొందిందని గుర్తుచేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు డీపీఆర్, రీడిజైనింగ్, నిర్మాణంలో అనేక లోపాలున్నాయని ఎన్డీఎస్ఏ తన నివేదికలో స్పష్టంగా పేర్కొందని వెల్లడించారు. కూలిపోయిన ఈ ప్రాజెక్టును అద్భుతమని చెప్పడం సిగ్గుచేటని ఆయన విమర్శించారుప్రస్తుతం కాళేశ్వరం ప్రాజెక్టును తిరిగి వినియోగంలోకి తీసుకురావడంపై తమ ప్రభుత్వం లోతుగా అధ్యయనం చేస్తోందని ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ప్రాజెక్టు పునాదుల్లోనే అనేక లోపాలు ఉన్నాయని నిపుణులు అభిప్రాయపడుతున్నారని ఆయన చెప్పారు. జ్యుడీషియల్ కమిషన్ ముందు హాజరై, తమ వాదనలు ఏమిటో స్పష్టంగా వినిపించాలని ఆయన బీఆర్ఎస్ నేతలకు సూచించారు.